ప్రతి నిత్యం తాజా వార్తలతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేశిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక
సుఫల అక్షరం
తెలుగు దినపత్రిక సామాన్యుడి అస్త్రం
Your Ad Here.
ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్ ) కొరకు సంప్రదించండి
EDITOR & PUBLISHER: 9391690609, OFFICE: 7893003409.
aksharamtsnews@gmail.com .... www.aksharamtelugudaily.com

www.aksharamtelugudaily.com RNI NO: TELTEL/2018/75419

# సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

SUPHALA AKSHARAM

SATURDAY 24TH JANUARY 2026 EDITOR : SHAIK YACOOB PASHA PAGES : 12 VOLUME : 08 ISSUE : 293 COST : 3\- KHAMMAM, TELANGANA

శనివారం 24 జనవరి 2026 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా పేజీలు : 12 సంపుటి : 08 సంచిక : 293 వెల : రూ.3/- ఖమ్మం, తెలంగాణ

CIRCULATED BY : ADILALBAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## డీఎంకే టైమైపోయింది!



## ఉద్యమ కేసులతో ట్యాపింగ్ కేసుకు పోలికా

### కేటీఆర్ ఆత్మపరిశీలన చేసుకోవాలి: మహేశ్‌గౌడ్
### కవితను కాంగ్రెస్‌లో చేర్చుకోవద్దని చెప్పానని వెల్లడి

**హైదరాబాద్, జనవరి 23** : ఫోన్? ట్యాపింగ్? కేసు తీవ్రమైనదని, ఈ కేసును తెలంగాణ ఉద్యమ కేసులతో పోల్చడం సరికాదని టీపీసీసీ చీఫ్? మహేశ్?కుమార్?గౌడ్? అన్నారు. ట్యాపింగ్? కేసు ఎంత తీవ్రమైనదో టెలిగ్రాఫ్? చట్టం చదివితే తెలుస్తుందని.. ఈ కేసుకు సంబంధించి కేటీఆర్? ఆత్మపరిశీలన చేసుకోవాలని సూచించారు. కాంగ్రెస్? రాష్ట్ర వ్యవహారాల ఇన్?చార్జ్? మీనాక్షి నటరాజన్? మార్పు ఉండబోదన్నారు. పార్టీ కోసం నిబద్ధతతో పనిచేస్తున్న ఆమెను మారుస్తారని తాను అనుకోవట్లేదని చెప్పారు. కవిత కొత్త పార్టీ పెడితే స్వాగతిస్తామన్నారు. కవిత కాంగట?గ్రెసలో చేరనున్నారన్న ప్రచారంపై స్పందిస్తూ.. ఒకవేళ ఆమె వచ్చినా పార్టీలోకి తీసుకోవద్దంటూ అధిష్ఠానానికి తన అభిప్రాయంగా చెప్పినట్లు వెల్లడించారు.



## రాష్ట్రాన్ని 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చడమే లక్ష్యం: కోమటిరెడ్డి

**హైదరాబాద్, జనవరి 23:** తెలంగాణను 2047 నాటికి 3 ట్రిలియన్? డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చడమే తమ లక్ష్యమని, ఇందుకోసం సీఎం రేవంత్?రెడ్డి నాయకత్వంలో తమ ప్రభుత్వం 'తెలంగాణ రైజింగ్?-2047' అనే స్పష్టమైన విజన్?తో పనిచేస్తోందని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. ఐటీ, ఫార్మా రంగాలను ప్రోత్సహిస్తున్నామని, ఇటీవల జరిగిన భారత్? గ్లోబల్? సమ్మిట్?లో 5.75 లక్షల కోట్ల పెట్టుబడులను సాధించామన్నారు. శుక్రవారం హైటెక్స్?లో జరిగిన 'ఏస్?టెక్? హైదరాబాద్?-2026' కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఏస్? టెక్? కార్యక్రమం కేవలం ఎగ్జిబిషన్? మాత్రమే కాదని, కొత్త టెక్నాలజీలు, కొత్త అవకాశాలు, ఆలోచనలపై ఇక్కడ చర్చలు జరుగుతాయన్నారు.



## ఫిబ్రవరి 11న మునిసిపల్ పోలింగ్

### ఫిబ్రవరి 11న మునిసిపల్ పోలింగ్

రాజకీయ వర్గాల్లో జోరుగా ఊహాగానాలు

హైదరాబాద్?, జనవరి 23(ఆంధ్ర జ్యోతి): మునిసిపల్? ఎన్నికల షెడ్యూల్?పైఊహాగానాలు జోరందుకున్నాయి. ఈనెల 27న ఎన్నికల ప్రకటన ఉంటుందని, ఫిబ్రవరి 11న పోలింగ్? నిర్వహిస్తారని రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఆ దిశగా ఎన్నికల సంఘం అధికారులు సన్నాహాలు చేస్తున్నట్లు సమాచారం. మరోవైపు ప్రధాన రాజకీయ పార్టీలన్నీ అత్యధిక మునిసిపాలిటీలను గెలుచుకొనే వ్యూహాలకు పదును పెట్టాయి. రాష్ట్రంలో 116 మునిసిపాలిటీలకు, 7 కార్పొరేషన్లకు ఎన్నికలు జరగనున్నాయి. 2,996 వార్డుల పరిధిలో 52,43,023 మంది ఓటర్లున్నారు. వీరిలో 26,80,014 మంది మహిళలు, 25,62,369 మంది పురుషులు, 640 మంది ఇతర ఓటర్లు ఉన్నారు. పోలింగ్? కేంద్రాలవారీగా ఓటర్ల జాబితాను అధికారులు ఇప్పటికే ప్రచురించారు. ఎస్?ఈసీ రాణికుముదిని ఎన్నికల ఏర్పాట్లు, సన్నద్ధతపై జిల్లా కలెక్టర్లతో వరుసగా వీడియో కాన్ఫరెన్స్?లు నిర్వహిస్తున్నారు.




## లవర్‌తో కలిసి భర్తను హత్య చేసిన భార్య



ఆంధ్రప్రదేశ్ ప్రకాశం జిల్లా పెద్దారవీడు మండలంలో అత్యంత దారుణమైన హత్య ఘటన చోటుచేసుకుంది. డీఎస్పీ నాగరాజు వెల్లడించిన వివరాల ప్రకారం, దోర్నాల గ్రామానికి చెందిన లాలు శ్రీను (38) అనే వ్యక్తిని పథకం ప్రకారం హత్య చేశారు. శ్రీనుకు ఝాన్సీతో 17 ఏళ్ల క్రితం వివాహం కాగా, వీరికి కుటుంబ జీవితం కొనసాగుతోంది. శ్రీను లారీ డ్రైవర్?గా పని చేస్తూ, చెడు అలవాట్లకు బానిసయ్యాడు. గంజాయి అక్రమ రవాణా కేసులో అరెస్టై ఒంగోలు జైలులో కొంతకాలం శిక్ష అనుభవించాడు.

వివాహేతర సంబంధమే కారణమా?

ఈ సమయంలో శ్రీను భార్య ఝాన్సీకి తన తమ్ముడి స్నేహితుడు సూర్యనారాయణతో పరిచయం ఏర్పడి, అది క్రమంగా వివాహేతర సంబంధంగా మారిందని పోలీసులు అనుమానిస్తున్నారు. జైలు నుంచి బెయిల్?పై విడుదలైన శ్రీను ఈ విషయం తెలుసుకుని భార్యను, ఆమె సంబంధాన్ని ప్రశ్నిస్తూ బెదిరింపులకు పాల్పడ్డాడు. దీంతో భర్త అడ్డు తొలగించుకోవాలనే ఉద్దేశంతో ఝాన్సీ, సూర్యనారాయణ కలిసి హత్యకు పథకం రచించినట్లు విచారణలో వెలుగులోకి వచ్చింది.

పెద్దారవీడు మండలంలోని అంకాలమ్మ గుడి సమీపంలో శ్రీనును ఒంటరిగా పిలిపించి, ముందుగా అతని కళ్లలో కారం కొట్టి అంధుడిని చేశారు. అనంతరం కత్తితో పలు మార్లు పొడిచి అతి కిరాతకంగా హత్య చేశారు. స్థానికుల సమాచారం మేరకు సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పరిశీలించి కేసు నమోదు చేశారు.

ఈ ఘటన ప్రకాశం జిల్లాలో తీవ్ర కలకలం రేపింది. వివాహేతర సంబంధాలు ఎంత ప్రమాదకర పరిణామాలకు దారితీస్తాయో ఈ హత్య ఘటన మరోసారి స్పష్టంచేసిందని పోలీసులు వ్యాఖ్యానిస్తున్నారు. ప్రస్తుతం నిందితులను అదుపులోకి తీసుకుని విచారణ కొనసాగిస్తున్నారు.

## మేడారం జాతరకు నిధులు మంజూరు చేసిన కేంద్రం



ఆసియాలోనే అతిపెద్ద గిరిజన పండుగగా గుర్తింపు పొందిన మేడారం మహా జాతర అంగరంగ వైభవంగా జరుగుతోంది.లక్షలాదిగా భక్తులు గిరిజన దేవతలను దర్శించుకోవడానికి తరలివస్తున్నారు. ఈ నేపథ్యంలో మేడారం మహా జాతర కోసం కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. కేంద్ర పర్యాటక మంత్రిత్వ శాఖ, గిరిజన వ్యవహారాల శాఖలు సంయుక్తంగా రూ. 3.70 కోట్లు నిధులు విడుదల చేశాయి.

## తెలంగాణలో రేపటి నుంచి సన్నాహక సమావేశాలు



# ఉద్యమ కేసులతో ట్యాపింగ్ కేసుకు పోలికా

శుక్రవారం సీఎల్పీ కార్యాలయంలో మీడియాతో మహేశ్? గౌడ్? చిట్?చాట్? చేశారు. నిబంధనల ప్రకారం విచారణ జరుగుతుంటే వ్యక్తిత్వ హననం చేస్తున్నారంటూ కేటీఆర్? మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందని ఎద్దేవా చేశారు. సిట్? విచారణలో ఆయన ప్రమేయం ఉన్నట్లు తేలితే జైలు తప్పదని వ్యాఖ్యానించారు. తోడబుట్టిన చెల్లెలే తన భర్త ఫోన్?నూ ట్యాప్? చేశారని చెబుతుంటే.. కేటీఆర్?, హరీశ్?రావు దగ్గర్నుంచి సమాధానం లేదన్నారు. సిట్? విచారణకు కవితను, ఆమె భర్తనూ పిలవాలన్నారు.

దొంగల మాదిరి కేసీఆర్? కుటుంబ దోపిడీ..

పదేళ్ల పాలనలో ఆలీబాబా 420 దొంగల మాదిరిగా కేసీఆర్? కుటుంబం దోపిడీకి పాల్పడిందని మహేశ్? గౌడ్? అన్నారు. దేశ భద్రతకు విఘాతం కలిగించే శక్తులకు సంబంధించిన ఫోన్లను మాత్రమే ట్యాప్? చేసేందుకు వీలుంటుందని చెప్పారు. నక్సలైట్లతో సంప్రదింపులు జరుపుతున్నానని ఆరోపిస్తూ తన ఫోన్?నూ ట్యాప్? చేశారని వెల్లడించారు. కేసీఆర్? కుటుంబంలో తగదాలకు మూలం వాటాల పంపకాల్లో తేడాలేనన్నారు. కాంగ్రెస్? ప్రభుత్వం వచ్చాక సింగరేణిలో పారదర్శకత పెరిగిందని తెలిపారు. సిట్? విచారణ లోతుగా జరుగుతున్నందునే జాప్యం జరుగుతోందన్నారు. విచారణ టీవీ సీరియల్?లాగా కొనసాగుతోందంటూ కేంద్ర మంత్రి బండి సంజయ్? వ్యాఖ్యలపై ఈ మేరకు స్పందించారు. కాళేశ్వరం అవినీతికి సంబంధించి కేసీఆర్? కుటుంబంపై కేంద్రం ఎందుకు చర్యలు తీసుకోవట్లేదని మహేశ్? గౌడ్? ప్రశ్నించారు. బీజేపీ, బీఆర్?ఎస్? పార్టీల మధ్య లోపాయికారి ఒప్పందం జరిగిందని ఆరోపించారు. ఈ నెల 28 నుంచి తాను, మీనాక్షి నటరాజన్? రాష్ట్రంలో యాత్రలు చేపట్టనున్నట్లు తెలిపారు. మునిసిపల్? ఎన్నికల్లో బీఆర్?ఎస్? అభ్యర్థుల్ని గెలిపించాలని పటాన్?చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్?రెడ్డి అన్నట్లు వస్తున్న వార్తలపై వివరాలివ్వాలని స్థానిక నాయకత్వానికి సూచించినట్లు చెప్పారు. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్?రెడ్డి పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు ఏమీ పాల్పడలేదని స్పష్టం చేశారు.

# డీఎంకే టైమైపోయింది!

చెన్నై-ఆంధ్రజ్యోతి/తిరువనంతపురం, జనవరి 23: దక్షిణాదిన ఇంతవరకు బీజేపీని ఆదరించని తమిళనాడు, కేరళల్లో ప్రధాని మోదీ శుక్రవారం అసెంబ్లీ ఎన్నికల ప్రచారాన్ని లాంఛనంగా ప్రారంభించారు. పాలక పార్టీలు/కూటములపై విరుచుకుపడ్డారు. ప్రధానంగా తమిళనాడులో డీఎంకే టైమైపోయిందన్నారు. అవినీతి డీఎంకే ప్రభుత్వానికి వీడ్కోలు పలకాలని రాష్ట్ర ప్రజలు నిర్ణయించేశారని తెలిపారు. ఇక తమిళనాడు ఎన్?డీఏతోనే ఉంటుందని ధీమా వ్యక్తం చేశారు. చెన్నై సమీపంలోని మదురాంతకంలో జరిగిన భారీ బహిరంగ సభలో మోదీ ప్రసంగించారు. 'డీఎంకే ప్రభుత్వ నిష్క్రమణకు కౌంట్?డౌన్? మొదలైంది. ఇది అవినీతి, మాఫియా, నేరాల (కరప్షన్?-మాఫియా-క్రైం(సీఎంసీ) సర్కారు. అది ఒక కుటుంబాన్ని మాత్రమే సేవిస్తోంది. ఈ పార్టీలో ఎదగాలంటే.. వారసత్వం, అవినీతి, మహిళలపై అసభ్య వ్యాఖ్యలు, భారత సంస్కృతిని తూలనాడడం.. ఇవే మార్గాలు' అని ధ్వజమెత్తారు. సనాతన ధర్మంపై వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన డిప్యూటీ సీఎం ఉదయనిధి స్టాలిన్? పేరు ప్రస్తావించకుండా ఈ వ్యాఖ్యలు చేశారు. తమిళనాడు అభివృద్ధికి కేంద్రంలోని ఎన్?డీఏ ప్రభుత్వం ఎంతో చేసిందని ప్రధాని అన్నారు. 2014కి ముందు కేంద్ర ప్రభుత్వంలో కాంగ్రెస్?, డీఎంకే భాగస్వాములుగా ఉన్నప్పుడు విడుదలైన నిధుల కంటే 3 రెట్ల నిధులను తన ప్రభుత్వం తమిళనాడుకు ఇచ్చిందని తెలిపారు. రాష్ట్రంలో ఎంత అవినీతి జరుగుతోందో, ఆ డబ్బు ఎవరి జేబుల్లోకి చేరుతోందో చిన్నపిల్లలకు కూడా తెలుసన్నారు. స్టాలిన్? జమానాలో డ్రగ్స్?, మద్యం మాఫియా మాత్రమే పురోగతి సాధించాయని చెప్పారు. రాష్ట్ర ప్రజలు డబుల్? ఇంజన్? ప్రభుత్వాన్ని కోరుకుంటున్నారని తెలిపారు. ఈ సందర్భంగా మిత్రపక్షం అన్నాడీఎంకే అధినాయకురాలు, దివంగత మాజీ సీఎం జయలలితను ప్రశంసించారు. ఆమె హయాంలో శాంతిభద్రతలు భేషుగ్గా ఉండేవని.. మహిళలకు సంపూర్ణ రక్షణ ఉండేదని తెలిపారు. మదురైలో తిరుప్పన్?కుండ్రం కొండపై దీపోత్సవానికి సంబంధించిన వివాదాన్ని కూడా ప్రధాని ప్రస్తావించారు. భక్తులకు బీజేపీ మద్దతుగా నిలువగా.. డీఎంకే మాత్రం ఓటుబ్యాంకు రాజకీయాలకు ప్రాధాన్యమిచ్చిందని విమర్శించారు. ఈ సభలో అన్నాడీఎంకే అధినేత పళనిసామి, ఏఎంఎంకే చీఫ్? టీటీవీ దినకరన్?, పీఎంకే అధినేత అన్బుమణి రామ్?దాస్? తదితర మిత్రపక్షాల నేతలు పాల్గొన్నారు.

'ముస్లింలీగ్? మావోయిస్టు కాంగ్రెస్?'!

మొదట కేరళ వెళ్లిన మోదీ.. తిరువనంతపురం పుత్తారికందం మైదానంలో జరిగిన సభలో ప్రసంగించారు. సీపీఎం నేతృత్వంలోని ఎల్?డీఎఫ్?, కాంగ్రెస్? సారథ్యంలోని యూడీఎఫ్? కూటములపై విరుచుకుపడ్డారు. కాంగట?(?సకు అభివృద్ధి ఎజెండాయే లేదన్నారు. ఆ పార్టీ మావోయిస్టులను మించిన కమ్యూనిస్టుగా.. ముస్లింలీగ్? కంటే ఎక్కువ మతతత్వవాదిగా వ్యవహరిస్తోందని ధ్వజమెత్తారు. 'ముస్లింలీగ్? మావోయిస్టు కాంగ్రెస్? (ఎంఎంసీ)'గా తయారైందన్నారు. 'వచ్చే అసెంబ్లీ ఎన్నికలు కేరళ భవిష్యత్?ను నిర్ణయించనున్నాయి. ఎల్డీఎఫ్?, యూడీఎఫ్? రెండు కూటములూ అవినీతి, దుష్పరిపాలనలో కూరుకుపోయాయి. బుజ్జగింపు రాజకీయాలతో రాష్ట్రాన్ని నాశనం చేశాయి' అని ధ్వజమెత్తారు. ఎన్?డీఏ రూపంలో ప్రజలకు మూడో ప్రత్యామ్నాయం ఉందన్నారు. తిరువనంతపురంలో 25 వేల మందితో జరిగిన ఈ సభలో.. ఓ చిన్నబాలుడు మోదీ చిత్రాన్ని పట్టుకుని నిలబడ్డాడు. దీనిపై ఆయన స్పందిస్తూ.. పలు సందర్భాల్లో ప్రజలు తనపై వివిధ రూపాల్లో తమ ప్రేమను ప్రదర్శిస్తుంటారని.. కానీ విపక్షాలు దానిని డ్రామాగా, ముందస్తు పథకంగా ఆరోపిస్తుంటాయని ఆక్షేపించారు.

చర్లపల్లి సహా 3 అమృత్? భారత్? రైళ్లకు పచ్చజెండా

తిరువనంతపురంలో ప్రజలనుద్దేశించి ప్రసంగించే ముందు ప్రధాని 3 అమృత్? భారత్? రైళ్లను పచ్చజెండా ఊపి ప్రారంభించారు. వీటిలో తిరువనంతపురం-చర్లపల్లి, తిరువనంతపురం-తాంబరం, నాగర్?కోయిల్?-మంగళూరు రైళ్లతో పాటు త్రిసూర్?-గురువాయూర్? ప్యాసింజర్? కూడా ఉన్నాయి. అలాగే పీఎం స్వానిధి క్రెడిట్? కార్డును కూడా ప్రారంభించి.. లక్ష మంది లబ్ధిదారులకు పీఎం స్వానిధి రుణాలను పంపిణీ చేశారు. ఈ క్రెడిట్? కార్డు ఐదేళ్ల కాలానికి ఉంటుంది. రూ.30 వేల వరకు రుణపరిమితి ఉంటుంది. ఓపెనింగ్? లిమిట్? రూ.10 వేలే. కార్డు వాడకాన్ని బట్టి క్రమేపీ పెంచుతూ పోతారు. దీనిని యూపీఐ ఐడీకి కూడా లింకు చేసుకోవచ్చు. ఈ కార్యక్రమంలో కేరళ గవర్నర్? రాజేంద్ర విశ్వనాథ్? అర్లేకర్?, సీఎం పినరయి విజయన్?, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాజీవ్? చంద్రశేఖర్?, డిప్యూటీ మేయర్? ఆషానాథ్? తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు తాంపనూర్? ఓవర్? బ్రిడ్జి నుంచి పుత్తారికందం మైదానం వరకు ఆయన రోడ్?షో నిర్వహించారు. దారిపొడవునా బీజేపీ కార్యకర్తలు, అభిమానులు 'వికసిత కేరళం' ప్లకార్డులను ప్రదర్శించారు.

# తెలంగాణలో రేపటి నుంచి సన్నాహక సమావేశాలు

తెలంగాణ రాష్ట్రంలో బడ్జెట్?కు ముందుగా కీలకమైన సన్నాహక సమావేశాలు రేపటి నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ సమావేశాలు ఫిబ్రవరి 5 వరకు కొనసాగనున్నాయి. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, ప్రభుత్వ పథకాల వ్యయం, అమలు పరిస్థితులపై సమగ్రంగా చర్చించనున్నారు. ప్రతి శాఖ అవసరాలు, ప్రాధాన్య అంశాలపై ప్రభుత్వం స్పష్టత తెచ్చుకోనుంది. ఈ సమావేశాలు బడ్జెట్?కు పునాది వేయనున్నాయి.

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క నేతృత్వంలో చర్చలు
దీష్ట్రఖ్ఱ ఎఱఅతీఝఝతీఝ: డిప్యూటీ సీఎం, ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క మంత్రులు మరియు ఉన్నతాధికారులతో వరుస సమావేశాలు నిర్వహించనున్నారు. ఇప్పటికే అమలులో ఉన్న పథకాలపై అయ్యే ఖర్చు, వాటి ఫలితాలపై సమీక్ష చేయనున్నారు. అలాగే కొత్త పథకాలు ప్రవేశపెట్టే అవకాశాలపై కూడా చర్చించనున్నారు. ప్రజలకు నేరుగా ఉపయోగపడే కార్యక్రమాలకు ప్రాధాన్యం ఇవ్వనున్నారు.

ఆర్థికశాఖ పద్దుల సిద్ధత
సన్నాహక సమావేశాల అనంతరం ఆర్థికశాఖ బడ్జెట్ పద్దులను సిద్ధం చేయనుంది. అన్ని శాఖల నుంచి వచ్చిన సూచనలు, అంచనాల ఆధారంగా ఖర్చు ప్రణాళిక రూపొందించనున్నారు. రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం, మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి సారించనున్నారు. ఈ సమావేశాల నిర్ణయాలే రాబోయే బడ్జెట్?కు దిశానిర్దేశం చేయనున్నాయి.

# మేడారం జాతరకు నిధులు మంజూరు చేసిన కేంద్రం

పర్యాటకులకు మెరుగైన మౌలిక వసతులు
కాగా, కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి కిషన్ రెడ్డి.. ఈ నిధులు మంజూరు అయ్యేలా చొరవ తీసుకున్నారు.కాగా, మేడారం మహా జాతరకు భారీ సంఖ్యలో భక్తులు వస్తున్నందున.. మెరుగైన సదుపాయాలు కల్పించడానికి నిధులను విడుదల చేసినట్లు కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. ఇదే కాకుండా గతంలో కూడా కేంద్ర పర్యాటక శాఖ నిధులు మంజూరు చేసింది.

ం+: ఽష్ట్రవ ఎవత్వతీ ష్టుం ఖఅష్ఞీఅశీఅవస టబఅసం టశీత్ ష్ట్రవ వీవఝతీఝఎ ఝఅతీ
ం+: ఽష్ట్రవ ఎవత్వతీ ష్టుం ఖఅష్ఞీఅశీఅవస టబఅసం టశీత్ ష్ట్రవ వీవఝతీఝఎ ఝఅతీ
మేడారంతో పాటు దాని చుట్టుపక్కల ఉన్న ములుగు, లక్నవరం, తాడ్వాయి, దామరవాయి, మల్లూరు, బొగత జలపాతం వంటి ప్రాంతాల్లో పర్యాటకాన్ని ప్రోత్సహించానికి రూ. 80 కోట్లు ఇచ్చింది. గిరిజన సర్క్యూట్ పేరిట పర్యాటకులకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడానికి, పలు అభివృద్ధి పనులు చేపట్టడానికి ఈ నిధులు విడుదల చేసింది. అంతకుముందు యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప దేవాలయ అభివృద్ధి కోసం రూ. 140 కోట్లు కేటాయించిన విషయం తెలిసిందే.

# ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరువ చేయడంలో మీసేవ కేంద్రాలు కీలక పాత్ర పోషించాలి





**జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**

**భద్రాద్రి కొత్తగూడెం జనవరి 23**

ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ సకాలంలో చేరువ కావడంలో మీసేవ కేంద్రాలు కీలక పాత్ర పోషించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. శుక్రవారం ఐడిఓసి కార్యాలయంలోని కలెక్టర్ ఛాంబర్?లో నిర్వహించిన కార్యక్రమంలో మెగా ఆధార్ క్యాంపుల ద్వారా ప్రజలకు విశేష సేవలు అందించిన మీసేవ కేంద్ర నిర్వాహకులకు కలెక్టర్ ప్రశంసా పత్రాలు అందజేశారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ సంక్షేమ పథకాలు సమర్థవంతంగా అమలవ్వాలంటే ప్రజలకు అవసరమైన ఆదాయ, కుల, జనన--మరణ ధృవీకరణ పత్రాలు, నివాస ధృవీకరణ పత్రాలు తదితర ముఖ్యమైన సర్టిఫికెట్ల జారీ ప్రక్రియ వేగవంతంగా జరగాలని అన్నారు. అలాగే విద్యార్థులకు స్కాలర్షిప్?ల మంజూరు, వివిధ ప్రభుత్వ పథకాల కోసం దరఖాస్తుల స్వీకరణ, ఆధార్ సంబంధిత సేవలు వంటి అంశాల్లో మీసేవ కేంద్రాలు ప్రజలకు మొదటి సంప్రదింపు కేంద్రాలుగా పనిచేస్తున్నాయని తెలిపారు.

ప్రజలు వివిధ అవసరాల కోసం మీసేవ కేంద్రాలకు వస్తున్న నేపథ్యంలో, కేంద్ర నిర్వాహకులు పూర్తి అవగాహనతో సేవలు అందించడంతో పాటు, అవసరమైన పత్రాలు, విధానాలు, గడువులు తదితర అంశాలపై ప్రజలకు స్పష్టమైన సమాచారం అందించాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వ సేవల్లో పారదర్శకత, వేగవంతమైన సేవల అందజేత లక్ష్యంగా మీసేవ వ్యవస్థ పనిచేయాలని, ప్రజల సమస్యలను సానుకూలంగా పరిష్కరించే దిశగా నిర్వాహకులు కృషి చేయాలని అన్నారు. మెగా ఆధార్ క్యాంపుల నిర్వహణ ద్వారా వేలాది మందికి ఆధార్ నమోదు, సవరణ సేవలు అందించడం అభినందనీయమని పేర్కొంటూ, ఇదే విధంగా భవిష్యత్తులో కూడా ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ మీసేవ కేంద్ర నిర్వాహకులను కోరారు. ప్రభుత్వ--ప్రజల మధ్య వారధిగా మీసేవ కేంద్రాలు పనిచేస్తూ, సంక్షేమ పథకాల విజయవంతమైన అమలుకు తోడ్పడాలని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ మేనేజర్ సైదేశ్వరరావు, టిజిటిఎస్ కృష్ణమూర్తి, మీసేవ కేంద్ర నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# రంజాన్ మాసంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేయాలి

**జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**

**భద్రాద్రి కొత్తగూడెం జనవరి 23**



ఫిబ్రవరి 18వ తేదీ నుండి ప్రారంభమయ్యే పవిత్ర రంజాన్ మాసాన్ని దృష్టిలో ఉంచుకొని, జిల్లాలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేసి అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధికారులను ఆదేశించారు.శుక్రవారం ఐడీఓసీ కార్యాలయ సమావేశ మందిరంలో మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధ్యక్షతన రంజాన్ మాసంలో చేపట్టవలసిన ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశంలో వివిధ శాఖల అధికారులు, ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని అన్ని మసీదుల పరిసరాల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలను క్రమం తప్పకుండా నిర్వహించాలని, మసీదు ఆవరణల్లో ఉన్న పిచ్చి మొక్కలు, చెత్తను తొలగించి పరిశుభ్రతను కాపాడాలని పంచాయతీ రాజ్, మున్సిపల్ అధికారులను ఆదేశించారు. అలాగే త్రాగునీటి సరఫరా నాణ్యతను మెరుగుపర్చేందుకు బావులు, నీటి ట్యాంకులను శుభ్రపరచి బ్లీచింగ్ పౌడర్ వినియోగించాలని సూచించారు. రంజాన్ మాసంలో ప్రార్థన సమయాలను దృష్టిలో ఉంచుకొని రెండు పూటలా త్రాగునీటి సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవాలని మిషన్ భగీరథ అధికారులను ఆదేశించారు. ప్రార్థన సమయాల్లో విద్యుత్ అంతరాయం కలగకుండా నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా ముందస్తు చర్యలు చేపట్టాలని, ప్రతి మసీదు పరిధిలోని లైన్?మన్ ఫోన్ నంబర్లను మసీదు పెద్దలకు అందుబాటులో ఉంచాలని విద్యుత్ శాఖ అధికారులకు సూచించారు.

ప్రార్థనా మందిరాల వద్ద అత్యవసర పరిస్థితుల కోసం అంబులెన్సులు అందుబాటులో ఉండే విధంగా పర్యవేక్షణ చేపట్టాలని వైద్య ఆరోగ్య శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అలాగే ప్రార్థనా మందిరాల వద్ద శాంతిభద్రతలు కాపాడేందుకు అవసరమైన బందోబస్తు ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని పోలీస్ శాఖ అధికారులకు సూచించారు. రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని పాలు తదితర నిత్యావసర వస్తువులు సరిపడా అందుబాటులో ఉండేలా డైరీ అభివృద్ధి శాఖ అధికారులతో సమన్వయం చేసి తగిన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అలాగే జిల్లాలో ఉన్న అన్ని మసీదులు, వాటి మత పెద్దల పూర్తి వివరాలను సంబంధిత శాఖలు సమర్పించాలని కోరారు. రంజాన్ మాసం సందర్భంగా ప్రజలు అవసరమైన వస్తువులు కొనుగోలు చేయడంలో ఇబ్బందులు కలగకుండా దుకాణాలు ఎక్కువ సమయం తెరిచి ఉండేలా తగిన చర్యలు తీసుకోవాలని కార్మిక శాఖ అధికారులకు సూచించారు.ప్రశాంతమైన వాతావరణంలో, సామరస్యంతో ప్రజలందరూ ఆనందంగా రంజాన్ పండుగను జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆకాంక్షించారు. ఈ సమావేశంలో మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి సంజీవరావు, కార్మిక శాఖ అధికారి షర్ఫుద్దీన్, పోలీస్ శాఖ అధికారులు, మిషన్ భగీరథ అధికారులు,జిల్లా అదనపు వైద్య అధికారి, కొత్తగూడెం పాల్వంచ ఇల్లందు మణుగూరు మున్సిపల్ కమిషనర్లు, మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల విధులు నిబంధనల ప్రకారం పకడ్బందీగా నిర్వహించాలి

**ఎన్నికల శిక్షణా నోడల్ అధికారి శ్రీరామ్**

**మున్సిపల్ఎన్నికల నిర్వహణ నోడల్ అధికారులు, రిటర్నింగ్ అధికారులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించిన శిక్షణా నోడల్ అధికారి**

**ఖమ్మం జనవరి 23**

ఎన్నికల నిబంధనలపై అధికారులు సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని మునిసిపల్ ఎన్నికల శిక్షణా నోడల్ అధికారి కొండపల్లి శ్రీరామ్ అన్నారు. మున్సిపల్ ఎన్నికల నోడల్ అధికారులు, రిటర్నింగ్ అధికారులకు స్థానిక జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఎన్నికల నిర్వహణపై అవగహన కల్పిస్తూ ఎన్నికల విధుల పట్ల శిక్షణా నోడల్ అధికారి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా శిక్షణా నోడల్ అధికారి కొండపల్లి శ్రీరామ్ మాట్లాడుతూ ప్రతి అధికారి కొత్తగా ఎన్నికలను నిర్వహిస్తున్నట్లు భావించి జాగ్రత్తగా నిబంధనల ప్రకారం విధులు నిర్వహించాలని, ఎక్కడా నిర్లక్ష్యం ప్రదర్శించడానికి వీలు లేదని అన్నారు. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలు ఈవిఎం యంత్రాలతో జరిగితే, మునిసిపల్ ఎన్నికలు బ్యాలెట్ ద్వారా జరుగనున్నాయి అని, ప్రతి చిన్న అంశాన్ని, అనుమానాలను శిక్షణలో పూర్తి స్థాయిలో విచారించి తెలుసుకోవాలని సూచించారు. ట్రైనింగ్ హాల్ నుంచి సంపూర్ణ అవగాహన తో బయటకు పోవాలని అన్నారు. మునిసిపల్ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలంటే మనకు నిబంధనలపై సంపూర్ణ పట్టు ఉండాలన్నారు. నోడల్ అధికారులు వారికి కేటాయించిన విధులు సమర్థవంతంగా చేపట్టాలన్నారు. ఆర్వో లు ఎన్నికల సమయంలో మేజిస్ట్రియల్ అధికారాలు కలిగి ఉంటారన్నారు. నామినేషన్ల స్వీకరణ, స్క్రూటిని, గుర్తుల కేటాయింపు, బ్యాలెట్ పేపర్ ముద్రణ తదితర ఎన్నికల సంబంధ విధులన్నీ అత్యంత జాగ్రత్తతో చేపట్టాలన్నారు. రిజర్వ్ ఉన్న అధికారులు కూడా రిపోర్ట్ చేయాలని అన్నారు. ఆర్వో హ్యాండ్ బుక్ ను పూర్తిగా అవగాహన చేసుకోవాలని, అందులోని నియమ నిబంధనలను తూ. చ. తప్పకుండా పాటించాలని అన్నారు. ఎన్నికల ప్రక్రియలో చిన్న తప్పుకు ఆస్కారం ఇవ్వొద్దని, ఒక్క చిన్న తప్పు జరిగిన ఎన్నిక అంత ఫెయిల్ అయ్యే ఆస్కారం వుంటుందని, ఎన్నికలు జీరో తప్పులతో, నూటికి నూరు శాతం సమర్థవంతంగా నిర్వర్తించాలన్నారు.ఈ కార్యక్రమంలో జెడ్పి సిఇఓ దీక్షా రైనా, జిల్లా స్థాయి శిక్షకులు శైలేందర్, నోడల్ అధికారులు, ఆర్ఓ లు, సహాయ ఆర్ఓ లు తదితరులు పాల్గొన్నారు.



# కొండగట్టు అంజన్న ఆలయంలో అర్చకుల నిరసన.

**ఆలయ ఈవో తీరుపై అసంతృప్తి .**

**ఈవో, రాజకీయ నాయకుల మధ్యలో నలిగిపోతున్న అర్చకులు.**

**జగిత్యాల / జనవరి 23/ అక్షరం న్యూస్:**



జిల్లాలోని కొండగట్టు అంజన్న ఆలయంలో ఆలయ అర్చకులు శుక్రవారం నిరసన చేపట్టారు. ఆలయ ఈవో శ్రీకాంత్ రావు వ్యవహార శైలిని నిరసిస్తూ ఆలయ ముఖద్వారం ముందు ఆలయ అర్చకులు నిరసన కు దిగారు. శుక్రవారం ఓ రాజకీయ పార్టీకి చెందిన పలువురు నాయకులు అంజన్న దర్శనానికి మూకుమ్మడిగా ఆలయంలోకి చొచ్చుకొని రావడంతో అది గమనించిన ఆలయ ఈవో ఆలయ అర్చకులను మందలించినట్లు సమాచారం. దీంతో ఆలయ అర్చకులకు ఈవో కు మధ్య వాగ్వాదం నెలకొంది. నిరసనకు దిగిన ఆలయ అర్చకులు ఆరోపణ ఇలా ఉన్నాయి. ఆలయ అర్చకులను జిల్లా స్థాయి అధికారులను ఈవో దుర్భాషలు ఆడుతున్నట్లు ఆరోపించారు. ఆయన వ్యవహార శైలి వల్ల ఆలయ అధికారులకు, ఆలయ అర్చకులకు మధ్య సమన్వయ లోపం ఏర్పడినట్లు తెలిపారు. తాను అధికారంలోకి వచ్చిన నుండి తన అధికారాన్ని దుర్వినియోగం చేస్తున్న ఆలయ ఈవో పై సమగ్ర విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలని అర్చకులు కోరారు. ఆలయ అర్చకుల నిరసనలతో ఆలయ ప్రాంగణంలో ఉద్రిక్తత నెలకొంది. దీంతో పోలీసులు స్పందించి కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు.

**ఆలయ ఈవో రాజకీయ నాయకుల మధ్య నలిగిపోతున్న ఆలయ అర్చకులు**

ఆలయ ఈవో రాజకీయ నాయకుల మధ్య ఆలయ అర్చకులు నలిగిపోతున్నారు. మేం లోకల్ అంటూ కొందరు.మేం ఆ పార్టీకి చెందిన వాళ్ళం ఈ పార్టీకి చెందిన వాళ్ళం అంటూ మరికొందరు. అధికారుల అంటూ ఇంకొందరు. ఇలా వారి వారి హోదాను చెబుతూ స్వామి వారి దర్శనానికి ఆలయ అర్చకుల పై తీవ్ర ఒత్తిడి తీసుకురావడంతో వేరే దారి లేక స్వామివారి దర్శనం చేపించక తప్పడం లేదు. ఇది గమనించిన ఆలయ ఈవో సెక్యూరిటీ పై ఆలయ అర్చకులపై మండిపడడం షర మామూలు అయిపోయింది. అయితే లో లోపల జరుగుతున్న సమస్య ఆలయ అర్చకుల నిరసనతో బహిర్గతం కావడంతో ఆలయ ఈవో రాజకీయ నాయకుల మధ్యలో అర్చకులు నలిగిపోతున్నట్లు తెలుస్తోంది. ఇది ఇలా ఉండగా పైరవీలకు తావు లేకుండా ఆలయ అభివృద్ధిపై దృష్టి పెట్టిన ఈవో నూతన సంస్కరణలు చేస్తూ ముందుకు వెళుతున్నట్లు సమాచారం.

# ఎన్నికల విధులు నిబంధనల ప్రకారం పకడ్బందీగా నిర్వహించాలి

**ఎన్నికల శిక్షణా నోడల్ అధికారి శ్రీరామ్**

**మునిసిపల్ ఎన్నికల నిర్వహణ నోడల్ అధికారులు, రిటర్నింగ్ అధికారులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించిన శిక్షణా నోడల్ అధికారి**



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జనవరి 23( అక్షరం న్యూస్)

ఎన్నికల నిబంధనలపై అధికారులు సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని మునిసిపల్ ఎన్నికల శిక్షణా నోడల్ అధికారి కొండపల్లి శ్రీరామ్ అన్నారు.

మునిసిపల్ ఎన్నికల నోడల్ అధికారులు, రిటర్నింగ్ అధికారులకు స్థానిక జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఎన్నికల నిర్వహణపై అవగహన కల్పిస్తూ ఎన్నికల విధుల పట్ల శిక్షణా నోడల్ అధికారి దిశానిర్దేశం చేశారు.

ఈ సందర్భంగా లిశిక్షణా నోడల్ అధికారి కొండపల్లి శ్రీరామ్ మాట్లాడుతూలి ప్రతి అధికారి కొత్తగా ఎన్నికలను నిర్వహిస్తున్నట్లు భావించి జాగ్రత్తగా నిబంధనల ప్రకారం విధులు నిర్వహించాలని, ఎక్కడా నిర్లక్ష్యం ప్రదర్శించడానికి వీలు లేదని అన్నారు. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలు ఈవిఎం యంత్రాలతో జరిగితే, మునిసిపల్ ఎన్నికలు బ్యాలెట్ ద్వారా జరుగనున్నాయి



అని, ప్రతి చిన్న అంశాన్ని, అనుమానాలను శిక్షణలో పూర్తి స్థాయిలో విచారించి తెలుసుకోవాలని సూచించారు.

ట్రైనింగ్ హాల్ నుంచి సంపూర్ణ అవగాహన తో బయటకు పోవాలని అన్నారు. మునిసిపల్ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలంటే మనకు నిబంధనలపై సంపూర్ణ పట్టు ఉండాలన్నారు.

నోడల్ అధికారులు వారికి కేటాయించిన విధులు సమర్థవంతంగా చేపట్టాలన్నారు. ఆర్వో లు ఎన్నికల సమయంలో మేజిస్టీరియల్ అధికారాలు కలిగి ఉంటారన్నారు. నామినేషన్ల స్వీకరణ, స్క్రూటిని, గుర్తుల కేటాయింపు, బ్యాలెట్ పేపర్ ముద్రణ తదితర ఎన్నికల సంబంధ విధులన్నీ అత్యంత జాగ్రత్తతో చేపట్టాలన్నారు. రిజర్వ్ ఉన్న అధికారులు కూడా రిపోర్ట్ చేయాలని అన్నారు. ఆర్వో హ్యాండ్ బుక్ ను పూర్తిగా అవగాహన చేసుకోవాలని, అందులోని నియమ నిబంధనలను తూ. చ. తప్పకుండా పాటించాలని అన్నారు. ఎన్నికల ప్రక్రియలో చిన్న తప్పుకు ఆస్కారం ఇవ్వొద్దని, ఒక్క చిన్న తప్పు జరిగిన ఎన్నిక అంత ఫెయిల్ అయ్యే ఆస్కారం వుంటుందని, ఎన్నికలు జీరో తప్పులతో, నూటికి నూరు శాతం సమర్థవంతంగా నిర్వర్తించాలన్నారు.

ఈ కార్యక్రమంలో జెడ్పి సిఇఓ దీక్షా రైనా, జిల్లా స్థాయి శిక్షకులు శైలేందర్, నోడల్ అధికారులు, ఆర్ఓ లు, సహాయ ఆర్ఓ లు తదితరులు పాల్గొన్నారు.

# పౌరులుగా మన బాధ్యతలను తప్పకుండా నిర్వర్తించాలి

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**నా భారత దేశం - నా ఓటు అనే థీమ్ తో ఓటర్ దినోత్సవం..**

**జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ప్రతి ఎన్నికల్లో నిర్భయంగా ఓటు వేస్తామని ఓటర్ల ప్రతిజ్ఞ..**



**ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ జనవరి 23 (అక్షరం న్యూస్)**

పౌరులుగా మన బాధ్యతలను తప్పకుండా నిర్వర్తించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన జాతీయ ఓటర్ల దినోత్సవం కార్యక్రమంలో పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూలి ప్రతి సంవత్సరం జనవరి 25న జాతీయ ఓటరు దినోత్సవ వేడుకలు నిర్వహిస్తామని, ప్రస్తుత సంవత్సర ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు జనవరి 23న అధికారులతో ఓటర్ ప్రతిజ్ఞ చేయిస్తున్నట్లు తెలిపారు. మన దేశంలో కులం, మతం, ప్రాంతం, వర్గం, భాష, పేదరికం, ధనికులు అనే అంతరం లేకుండా అందరికీ సమానంగా ఓటు హక్కును కల్పించడం జరిగిందని అన్నారు.ఎన్నికల ప్రక్రియలో ప్రతి ఒక్కరిని ముఖ్యంగా యువతను భాగస్వామ్యం చేసే దిశగా ప్రతి ఒక్కరు నిస్వార్థంగా స్వేచ్ఛతో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని అవగాహన కల్పించేందుకు ఈ జాతీయ ఓటరు దినోత్సవాన్ని వినియోగిస్తామని అన్నారు. ప్రస్తుత సంవత్సరం నా భారతదేశం నా ఓటు అనే థీమ్ తో జాతీయ ఓటర్ దినోత్సవం నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.ప్రజాస్వామ్యంలో బాధ్యత గల పౌరులుగా దేశ అభ్యున్నతిలో మన భాగస్వామ్యం ఉండాలని అన్నారు. ఎన్నికల సమయంలో మన






సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరిని ఓటరు జాబితాలో నమోదు అయ్యేలా చూడాలని అన్నారు. ఓటర్ జాబితాలో మన కుటుంబ సభ్యుల పేర్లు ఉన్నాయో లేదో చెక్ చేసుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని కలెక్టర్ తెలిపారు. గతంలో జనవరి 1 కట్ ఆఫ్ తేదీ క్రింద ఓటరు జాబితా సవరణ జరిగేదని, నేడు ఎన్నికల కమీషన్ ప్రతి మూడు నెలలకు ఒకసారి ఓటరు జాబితా సవరణ అయ్యే విధంగా మార్పు తీసుకుని వచ్చిందని చెప్పారు.అనంతరం జిల్లా కలెక్టర్ ఉద్యోగులతో కలిసి ఓటర్ ల ప్రతిజ్ఞ చేయించారు. ఈ సమావేశంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# బెల్లంపల్లి రూపురేఖలు మారుస్తా.. విద్యాభివృద్ధికి ప్రత్యేక కృషి

**-రూ. 200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ పనుల ప్రారంభం**

**-అంతర్జాతీయ ప్రమాణాలతో విద్యా సౌకర్యాలు: ఎమ్మెల్యే గడ్డం వినోద్**

**-ఏడాదిన్నరలో భవన నిర్మాణం పూర్తి**

**- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**మంచిర్యాల జిల్లా /బెల్లంపల్లి /జనవరి 23 /అక్షరం న్యూస్ -**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో బెల్లంపల్లి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి, పట్టణ రూపురేఖలు మారుస్తానని బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ అన్నారు. శుక్రవారం పట్టణంలో రూ. 200 కోట్ల వ్యయంతో నిర్మించనున్న 'యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్' భవన నిర్మాణ పనులకు జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, సబ్ కలెక్టర్ మనోజ్ లతో కలిసి ఆయన భూమిపూజ చేశారు.

?ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే గడ్డం వినోద్ మాట్లాడుతూ, "ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కల ప్రత్యేక చొరవతో బెల్లంపల్లికి ఈ మెగా స్కూల్ మంజూరైంది. సుమారు 2,560 మంది విద్యార్థులకు అంతర్జాతీయ ప్రమాణాలతో ఇక్కడ విద్య అందుతుంది. ఏడాదిన్నర కాలంలోనే భవన నిర్మాణాన్ని పూర్తి చేసి, ముఖ్యమంత్రి చేతుల మీదుగా దీన్ని ప్రారంభిస్తాం" అని ధీమా వ్యక్తం చేశారు.

?జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ.. ఆహ్లాదకరమైన వాతావరణంలో నిర్మితమవుతున్న ఈ పాఠశాల ఈ ప్రాంత విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తుందన్నారు. గత కొన్ని నెలల్లోనే జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య 3 శాతం పెరగడం హర్షణీయమన్నారు. ముఖ్యమంత్రి చేపడుతున్న విద్యా సంస్కరణల వల్ల ప్రజలకు ప్రభుత్వ విద్యపై నమ్మకం పెరిగిందని, ప్రైవేట్ పాఠశాలల నుంచి విద్యార్థులు ప్రభుత్వ బడులకు వస్తున్నారని కలెక్టర్ పేర్కొన్నారు.

?మంచిర్యాల డీసీపీ ఎగ్గడి భాస్కర్ మాట్లాడుతూ.. బొగ్గు గని కార్మికులు, రైతులు ఎక్కువగా ఉండే బెల్లంపల్లికి ఇటువంటి అత్యాధునిక పాఠశాల రావడం గొప్ప విషయమని, దీనివల్ల పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు క్రమశిక్షణ అలవడుతుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ మనోజ్, విశ్వసముద్ర కంపెనీ జీఎం మహీధర్, టీజీడబ్ల్యూడీసీ ఈఈ రవీందర్, ఏసీపీ రవికుమార్, డీఈఓ యాదయ్య, కాంగ్రెస్ నాయకులు ముచ్చర్ల మల్లయ్య, సూరిబాబు, నిజాముద్దీన్, నాతరి స్వామి, చిలుముల శంకర్, రమేష్ బాబు, నర్సింగరావు మరియు ఇతర అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల వేళ బీజేపీ కసరత్తు: ఆశావాహుల నుంచి దరఖాస్తుల స్వీకరణ

**మంచిర్యాల జిల్లా /బెల్లంపల్లి /జనవరి 23 /అక్షరం న్యూస్ -**

త్వరలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో బెల్లంపల్లి పట్టణ బీజేపీ కార్యాలయంలో అభ్యర్థుల దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం ఉత్సాహంగా సాగింది. పట్టణ అధ్యక్షురాలు ధార కళ్యాణి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీజేపీ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు నగునూరి వెంకటేష్ గౌడ్ హాజరయ్యారు. ఎన్నికల్లో పోటీ చేయాలనుకుంటున్న ఆశావాహుల నుంచి ఆయన బయోడేటాలను, దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ.. మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ విజయం కోసం కార్యకర్తలు ఐక్యంగా పనిచేయాలని, అభ్యర్థుల ఎంపికలో గెలుపు గుర్రాలకే ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు. అభ్యర్థులకు ఎన్నికల వ్యూహాలపై తగు సలహాలు, సూచనలు అందజేశారు.

?ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కోడి రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఏనుగందుల కృష్ణమూర్తి, మున్సిపల్ ఎన్నికల కన్వీనర్ బుర్రెడ్ల కేశవ రెడ్డి, కో-కన్వీనర్లు పులగం తిరుపతి, రాచర్ల సంతోష్ పాల్గొన్నారు. వీరితో పాటు జిల్లా కౌన్సిల్ సభ్యులు శనిగారాపు శ్రావణ్, పట్టణ ఉపాధ్యక్షులు గాండ్ల మహేష్, ప్రధాన కార్యదర్శి కునురాజుల అరవింద్, నాయకులు ఏరోజు శ్రీనివాస్, కాళ్ళపల్లి నవీన్, ఎరుకల నర్సింగ్, గోమాస కమల, ధార రాజేష్, రామోజీ శ్రీనివాస్, ఓం సాయి మహేష్, ఉప్పు లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.




# మోటార్ వైరు దొంగల అరెస్టు.

**- రైతులకు లక్షల నష్టం -- పట్టుబడ్డ దొంగల వద్ద భారీగా కాపర్ వైర్లు స్వాధీనం.**

జగిత్యాల, జనవరి 23 /అక్షరం న్యూస్:

జగిత్యాల పట్టణ శివారు ప్రాంతమైన హస్నాబాద్--చలిగల్ గ్రామాల సరిహద్దులో మోటార్ వైర్లు, వరి ధాన్యం చోరీ చేస్తున్న దొంగలను రైతులు పట్టుకున్నారు. డీమార్ట్ ఎదురుగా ఉన్న పెట్రోల్ బంక్ సమీపంలో రైతులు ఏర్పాటు చేసిన ఓ షెడ్డులో ఎనిమిది క్వింటాళ్ల వరి ధాన్యాన్ని నిల్వ ఉంచగా, అందులో నుంచి దాదాపు ఆరు క్వింటాళ్ల వరి ధాన్యాన్ని దొంగలు ఎత్తుకెళ్లినట్లు రైతులు తెలిపారు.శుక్రవారం ఉదయం రైతులు కాపు కాసి దొంగలను పట్టుకోవడంతో విషయం వెలుగులోకి వచ్చింది. దొంగల వద్ద సుమారు 50 వ్యవసాయ బావుల మోటార్లకు సంబంధించిన కాపర్ వైర్లు లభ్యమైనట్లు రైతులు వెల్లడించారు. గత కొన్ని రోజులుగా చలిగల్, హస్నాబాద్, ఉప్పర్?పేట్ శివారు ప్రాంతాల్లో రైతులకు చెందిన 50 నుంచి 100 వరకు వ్యవసాయ మోటార్లు చోరీకి గురైనట్లు సమాచారం.ఒక్కో వ్యవసాయ బావి మోటార్?తో పాటు కాపర్ వైరు విలువ సుమారు రూ.30 వేల వరకు ఉంటుందని, ఈ చోరీల కారణంగా రైతులు లక్షల రూపాయల నష్టాన్ని చవిచూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం రూ.3 వేల కోసం దొంగలు తమను లక్షల నష్టాలపాలు చేస్తున్నారని రైతులు వాపోయారు.

ఈ ఘటనకు సంబంధించి పట్టణ పోలీస్ స్టేషన్?లో ఫిర్యాదు చేసినట్లు రైతులు తెలిపారు.



# విద్య, వైద్య రంగాల అభివృద్ధికి ప్రభుత్వ ప్రాధాన్యత...





**రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర రావు**
**ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి..**
**నగరంలో ప్రజల జీవన ప్రమాణాలు పెరిగేలా పటిష్ట చర్యలు..**
**నిర్వాసితులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కేటాయింపు .**
**త్వరలో మరో 2500 ఇందిరమ్మ ఇండ్లు నగరంలో మంజూరు..**
**ఖమ్మం 4వ డివిజన్ నందు నిర్మించిన బాలాజీ నగర్ అర్బన్ పి.హెచ్.సి. భవనాన్ని ప్రారంభించిన మంత్రి తుమ్మల.**

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జనవరి 23 (అక్షరం న్యూస్)

విద్య, వైద్య రంగాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత కల్పించిందని రాష్ట్ర వ్యవసాయ, చేనేత, జౌళి, సహకార, మార్కెటింగ్ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు.

మంత్రివర్యులు, శుక్రవారం ఖమ్మం 4వ డివిజన్ బాలాజీ నగర్ లో 2 కోట్ల 43 లక్షలతో నిర్మించిన పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర నూతన భవనాన్ని, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టితో కలిసి ప్రారంభించారు.

ఈ సందర్భంగా లిమంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూలి రోగాలతో అనేక ఇబ్బందులతో ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే పేద, మధ్య తరగతి వర్గాల ప్రజలతో సిబ్బంది ప్రేమ ఆప్యాయతలతో ప్రవర్తించాలని, మన ప్రవర్తనతో రోగి సగం బాధ నయం అవుతుందని అన్నారు.

ఆసుపత్రి పరిసరాలలో పచ్చని మొక్కలు పెంచాలని, ఆసుపత్రి ప్రాంగణాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. వైద్య శాఖకు ప్రభుత్వం కేటాయించిన నిధులతో పాటు అవసరమైన మేర కలెక్టర్, కమీషనర్ నుంచి నిధులు తీసుకొని ఆసుపత్రి చుట్టు పక్కల పరిశుభ్రత, పారిశుధ్యం పాటించాలని అన్నారు. ఆసుపత్రి అవసరాలకు అవసరమైతే ప్రజా ప్రతినిధులు, మంత్రుల నుంచి ప్రత్యేక అభివృద్ధి నిధులు కేటాయిస్తామని మంత్రి తెలిపారు.


జిల్లాలో అందుబాటులో ఉన్న సిబ్బంది ప్రస్తుతం అర్బన్ హెల్త్ సెంటర్ నందు వైద్య సేవలు కోసం కేటాయించాలని, అవసరమైన నూతన పోస్టులు మంజూరు నిమిత్తం ప్రతిపాదనలు పంపితే సంబంధిత వాటిపై చర్చించి మంజూరు చేయిస్తానని అన్నారు.

మంచి విద్య, వైద్య అవకాశాలతో ఖమ్మం ప్రశాంత నగరంగా అభివృద్ధి చెందాలని , విద్య, వైద్య రంగాలను రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం పెద్ద ఎత్తున ప్రోత్సహిస్తుందని అన్నారు. 2 వేల 200 ఇందిరమ్మ ఇళ్లను ఖమ్మం నగరంలో అర్హులైన పేదలకు ఇచ్చామని త్వరలో మరో 2 వేల 500 ఇండ్లు మంజూరుకి చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.

ప్రభుత్వానికి వీలైనంత వరకు పేద ప్రజల సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలకు కృషి చేస్తుందని అన్నారు. 13 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తూ ప్రభుత్వం నిరుపేదలకు రేషన్ ద్వారా సన్న బియ్యం సరఫరా చేస్తుందని, పేదలకు ఉచితంగా 200 యూనిట్ల విద్యుత్ అందిస్తున్నామని అన్నారు.

గతంలో తాన మంత్రిగా ఉన్నప్పుడు 6000 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేశానని, వాటిలో పెండింగ్ నిర్మాణాలను కూడా పూర్తి చేసి, రోడ్డు విస్తరణ, ఇతర అభివృద్ధి కార్యక్రమాలలో నిర్వాసితుల పేదలకు కేటాయించేలా చర్యలు చేపట్టామని అన్నారు.
ఖమ్మంలోనే మార్కెట్ వద్ద రోడ్డుపై నివసిస్తున్న 28 పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించి రోడ్డు విస్తరణ చేశామని మంత్రి తెలిపారు. రోడ్డు విస్తరణలో ఎక్కడైనా భవనాలు కోల్పోతే వారికి పది రెట్లు పరిహారం అందిస్తామని అన్నారు. ప్రభుత్వ ఖాళీ స్థలాలలో గుడిసెలు వేద్దామని అధికారంలో ఉన్న నాయకులు ప్రయత్నించిన అధికారులు ఒప్పుకోవద్దని మంత్రి స్పష్టం చేసారు.

లిజిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూలి 2 కోట్ల 43 లక్షలతో నూతనంగా నిర్మించిన అర్బన్ హెల్త్ సెంటర్ ను నేడు మంత్రి చేతుల మీదుగా ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందని అన్నారు. డివిజన్ ప్రజలకే కాకుండా చుట్టు పక్కల ప్రజలకు నాణ్యమైన ప్రాథమిక వైద్య సేవలు ఉచితంగా అందిస్తామని అన్నారు.




ప్రజలు ప్రతి చిన్న అవసరానికి ఖమ్మం ప్రభుత్వ జనరల్ ఆస్పత్రికి వెళ్లాల్సిన అవసరం లేదని, చిన్న, చిన్న జ్వరం కేసులు, రక్త పరీక్షలు వంటి సేవలు హెల్త్ సెంటర్ వద్ద తీసుకోవాలని కలెక్టర్ ప్రజలకు సూచించారు. స్థానిక జనాభా పరిధిలో గర్భిణులకు సంబంధించి 100 శాతం ఏ.ఎన్.సి. చెకప్ ఇక్కడి నుంచి జరగాలని కలెక్టర్ ఆశా కార్యకర్తలను ఆదేశించారు.

ఏ.ఎన్.సి. చెక్ అప్ లతో పాటు ప్రసవాలు, కొత్తగా పుట్టిన శిశు వులకు టీకాలు కూడా 100 శాతం ప్రభుత్వ ఆసుపత్రుల పరిధిలో జరిగేలా కృషి చేయాలని అన్నారు. వైద్య సిబ్బంది సకాలంలో విధులకు హాజరు కావాలని అన్నారు. మంత్రి సూచనలతో ప్రజల జీవన ప్రమాణాలు పెరిగేలా నగరాన్ని అభివృద్ధి చేస్తున్నామని అన్నారు. నగరంలో అవసరమైన మేర నూతన అర్బన్ హెల్త్ సెంటర్ ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపాలని కలెక్టర్ వైద్య ఆరోగ్య శాఖ అధికారులను ఆదేశించారు.
ఈ కార్యక్రమంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహారా, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. రామారావు, స్థానిక కార్పొరేటర్ డి. జ్యోతి రెడ్డి, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, మునిసిపల్ ఇఇ కృష్ణలాల్, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## ఐద్వా జాతీయ మహాసభలను విజయవంతం చేయండి



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జనవరి 23/ వైరా (అక్షరం న్యూస్)

ఐద్వా జాతీయ మహాసభలను విజయవంతం చేయాలని, 25 వ తేదీన హైదరాబాద్ లో జరిగే బహిరంగ సభకు ప్రతి గ్రామం నుంచి మహిళలు భారీగా తరలి రావాలని ఐద్వా వైరా డివిజన్ కార్యదర్శి గుడిమెట్ల రజిత, మండల అధ్యక్షురాలు బాణాల వెంకట్రావమ్మ కోరారు. అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) 14వ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని ఐద్వా వైరా మండల కమిటీ ఆధ్వర్యంలో వైరా మండలం లింగన్నపాలెం, విప్పలమడక గ్రామాల్లో విస్తృతంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా విప్పలమడకలో ఐద్వా సీనియర్ నాయకురాలు ముత్తమాల సంపూర్ణ, లింగన్నపాలెంలో బాణాల వెంకట్రావమ్మ ఐద్వా జెండాను ఎగురవేశారు. అనంతరం జాతీయ మహాసభల పోస్టర్ ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సభలో గుడిమెట్ల రజిత, బాణాల వెంకట్రావమ్మ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లో మొదటిసారి జరుగుతున్న ఐద్వా జాతీయ మహాసభలు జరుగుతున్నాయని తెలిపారు. జనవరి 25న ఎన్టీఆర్ స్టేడియంలో జరిగే బహిరంగ సభకు ప్రతి గ్రామం నుంచి మహిళలు పెద్దఎత్తున తరలి రావాలని కోరారు. మహిళల హక్కులు, విద్య, భద్రత, మహిళలకు 50 శాతం రిజర్వేషన్లు తదితర మహిళల అనేక సమస్యలపై ఐద్వా సమరశీల పోరాటాలు చెస్తుందని అన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళలకు భద్రత కరువైందని, మహిళలపై వేధింపులు, హత్యలు, లైంగిక దాడులు పెరిగాయని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళల సమస్యలపై మహాసభల్లో విస్తృతంగా చర్చించి భవిష్యత్ పోరాటాలకు రూపకల్పన చేయడం జరుగుతుందని తెలిపారు. బహిరంగ సభకు అన్ని గ్రామాలనుంచి మహిళలు భారీగా తరలి వచ్చి మహాసభలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బాణాల వరమ్మ, చ్రాంగల తిరుపతమ్మ, చ్రాంగల జయమ్మ, ఉంగరం వెంకట్రావమ్మ, కొరకొప్పు నాగెంద్ర, ముత్తమాల సంపూర్ణ, గరిడేపల్లి కావేరి గరిడేపల్లి నాగమణి, సత్తెనపల్లి మాధవి, ముత్తమాల సరళ కుమారి, ముత్తమాల మేరమ్మ, ముత్తమాల రాణి, ముత్తమాల సరిత కుమారి, ముత్తమాల భూషమ్మ, కొంచెం రాణి, బూర్గు మరియరాణి, మార్కాపురం కళావతి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి: జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల జిల్లా /నస్పూర్ /జనవరి 23 /అక్షరం న్యూస్**
ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం నస్పూర్ లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవనంలో విద్యాశాఖ, సంక్షేమ శాఖ అధికారులతో కలిసి 'ప్రధానమంత్రి పోషణ్' మధ్యాహ్న భోజన పథకం నిర్వహణపై ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలోని 747 పాఠశాలల్లో ఉన్న 37,749 మంది విద్యార్థులకు మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలని, రోజు విడిచి రోజు కోడిగుడ్డు తప్పనిసరిగా ఇవ్వాలని సూచించారు. ప్రస్తుతం 72 శాతం మంది విద్యార్థులు ఈ పథకాన్ని వినియోగించుకుంటున్నారని, దీనిని 100 శాతానికి పెంచేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలో కేవలం 11 శాతం పాఠశాలల్లోనే కిచెన్ గార్డెన్స్ ఉన్నాయని, ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల భాగస్వామ్యంతో ప్రతి పాఠశాలలో 'స్కూల్ న్యూట్రిషన్ గార్డెన్' ఏర్పాటు చేయాలని తెలిపారు. మధ్యాహ్న భోజనానికి సంబంధించి 1 నుండి 8వ తరగతి విద్యార్థుల బిల్లులు డిసెంబర్ 2025 వరకు చెల్లించామని, మిగతా పెండింగ్ బిల్లులను త్వరలోనే పూర్తి చేస్తామన్నారు. పాఠశాలలకు సరఫరా చేసే బియ్యం, నిత్యవసర వస్తువులు నాణ్యంగా ఉండాలని, విద్యార్థులకు వేడివేడిగా ఆహారాన్ని వడ్డించాలని అధికారులకు స్పష్టం చేశారు. అదేవిధంగా, వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు తరచుగా వైద్య పరీక్షలు నిర్వహించి 'హెల్త్ కార్డులు' పక్కాగా నమోదు చేయాలన్నారు. వంటశాలల నిర్మాణాలను త్వరగా పూర్తి చేయాలని, కేజీబీవీలు, ఆశ్రమ పాఠశాలలపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. విధులకు గైర్హాజరయ్యే ఉపాధ్యాయులకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారిని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి యాదయ్య, డి.ఆర్.డి.ఓ కిషన్, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు

## రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు: జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల జిల్లా /నస్పూర్ /జనవరి 23 /అక్షరం న్యూస్ –**
జిల్లాలో రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పటిష్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఆదేశించారు. శుక్రవారం నస్పూర్ లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవనంలో డి.సి.పి. ఎ. భాస్కర్, బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్ లతో కలిసి నిర్వహించిన జిల్లా రోడ్డు భద్రత కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. రోడ్లపై అనధికార వాహన నిలుపుదల, నిబంధనల ఉల్లంఘనపై కఠినంగా వ్యవహరించాలని, ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించేలా ట్రాఫిక్ పోలీసులు చర్యలు తీసుకోవాలని సూచించారు. జాతీయ రహదారులపై లైటింగ్, రంబుల్ స్ట్రిప్స్, ప్రమాద హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాలని, రోడ్లపై ఉన్న చెత్తాచెదారం మరియు ఆటంకాలను మున్సిపల్ అధికారులు వెంటనే తొలగించాలని ఆదేశించారు. వేగ పరిమితి దాటిన, ఓవర్ లోడింగ్ చేస్తున్న వాహనాలపై నిఘా ఉంచాలని, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులలో పట్టుబడిన వారి లైసెన్సులను రద్దు చేయాలని స్పష్టం చేశారు. అలాగే, రహదారులపై సంచరించే పశువులను గోశాలలకు తరలించాలని, కూరగాయల వ్యాపారులు రోడ్లపై కాకుండా ప్రత్యేక మార్కెట్ స్థలాల్లోనే విక్రయాలు జరిపేలా మున్సిపల్ కమిషనర్లు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా డి.సి.పి. భాస్కర్ మాట్లాడుతూ.. నూతన సంవత్సరంలో రోడ్డు ప్రమాదాలను 20 శాతం తగ్గించడమే లక్ష్యంగా పెట్టుకున్నామని, జిల్లాలో 30 ప్రమాదకర ప్రాంతాలను (హాట్ స్పాట్స్) గుర్తించి అక్కడ ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామని వివరించారు. ఈ సమావేశంలో వివిధ శాఖల అధికారులు, మున్సిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

## జనవరి 28 నుండి 'సంపూర్ణత అభియాన్ 2.0': నీతి అయోగ్ సిఈఓ సుబ్రమణ్యం



**కుమురంభీం ఆసిఫాబాద్ /ఆసిఫాబాద్ /జనవరి 23 /అక్షరం న్యూస్ –**

దేశవ్యాప్తంగా ఎంపిక చేసిన జిల్లాల్లో అభివృద్ధి లక్ష్యాలను సాధించేందుకు 'సంపూర్ణత అభియాన్ 2.0' కార్యాచరణను సిద్ధం చేయాలని నీతి అయోగ్ సిఈఓ సుబ్రమణ్యం అధికారులను ఆదేశించారు. శుక్రవారం న్యూఢిల్లీ నుండి ఆయన నీతి అయోగ్ అధికారులతో కలిసి దేశంలోని 112 ఆకాంక్షిత జిల్లాలు, 513 బ్లాక్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సంపూర్ణత అభియాన్ 2.0 పథకాన్ని జనవరి 28 నుండి ఫిబ్రవరి 2వ తేదీ మధ్యలో ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. ఏప్రిల్ 14వ తేదీ వరకు 90 రోజుల పాటు ఈ ప్రత్యేక కార్యక్రమాలు కొనసాగుతాయని తెలిపారు. ముఖ్యంగా విద్య, వైద్యం, గర్భిణులు మరియు పిల్లలకు పోషకాహారం అందించడం, చిన్నపిల్లల ఆరోగ్య సంరక్షణపై దృష్టి సారించాలని సూచించారు. పాఠశాలల్లో బాలికలకు ప్రత్యేక మూత్రశాలల నిర్మాణం, వ్యవసాయ భూసార పరీక్షలు, పశువులకు టీకాలు వంటి కీలక అంశాలను ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ బృహత్తర కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ వర్కర్లు, స్వయం సహాయక సంఘాల మహిళలను భాగస్వామ్యం చేయాలని కోరారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ నుండి వీడియో కాన్ఫరెన్స్?లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ కె. హరిత మాట్లాడుతూ.. జిల్లాలోని ఆకాంక్షిత తిర్యాణి బ్లాక్?తో పాటు జిల్లా వ్యాప్తంగా ఈ పథకాన్ని పకడ్బందీగా అమలు చేస్తామని తెలిపారు. జనవరి 28 నుండి ఫిబ్రవరి 14 వరకు ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టి లక్ష్యాలను చేరుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ దీపక్ తివారి, డి.ఆర్.డి.ఓ దత్తారావు, జిల్లా సంక్షేమ అధికారి భాస్కర్, వైద్య ఆరోగ్యశాఖ అధికారి సీతారాం, వ్యవసాయ అధికారి వెంకటి మరియు నీతి అయోగ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధిలో సర్పంచులదే కీలక పాత్ర: జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు

మంచిర్యాల జిల్లా /హాజీపూర్ /జనవరి 23 /అక్షరం న్యూస్ –
గ్రామస్థాయిలో ప్రజల సంక్షేమం కోసం నూతనంగా ఎన్నికైన సర్పంచులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు అన్నారు. శుక్రవారం హాజీపూర్ మండలం ముల్కల్ల లో గల ఐజా ఇంజనీరింగ్ కళాశాలలో నూతన సర్పంచులకు నిర్వహిస్తున్న తొలి దశ శిక్షణ ముగింపు కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు తొలి దశలో చెన్నూర్, జైపూర్, హాజీపూర్, లక్షెట్టిపేట, భీమారం, మందమర్రి మండలాలకు చెందిన 101 మంది సర్పంచులకు ఐదు రోజుల పాటు శిక్షణ తరగతులు నిర్వహించామని తెలిపారు. తెలంగాణ గ్రామీణాభివృద్ధి శిక్షణా సంస్థ రూపొందించిన కరదీపికలోని అంశాలపై సుశిక్షితులైన మాస్టర్ ట్రైనర్లతో మరియు సంబంధిత శాఖల అధికారులతో ప్రత్యేక అవగాహన కల్పించామని పేర్కొన్నారు. సర్పంచులు ఈ శిక్షణలో నేర్చుకున్న అంశాలను ప్రజా శ్రేయస్సు దృష్ట్యా గ్రామాల్లో సమర్థవంతంగా అమలు చేయాలని కోరారు. అనంతరం శిక్షణలో పాల్గొన్న సర్పంచులకు ధృవీకరణ పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ పంచాయతీ అధికారి కొమ్మర సతీష్ కుమార్, ఎంపీడీఓలు మోహన్, సాయి వెంకట్ రెడ్డి, మండల పంచాయతీ అధికారులు, మాస్టర్ ట్రైనర్లు మరియు జిల్లా పంచాయతీ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



# గణతంత్ర దినోత్సవ వేడుకలకు అన్ని ఏర్పాట్లు చేయాలి

- **ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**

రాజన్న సిరిసిల్ల జనవరి -- 23(అక్షరం న్యూస్):

ఈ నెల 26వ తేదీన భారత గణతంత్ర దినోత్సవ వేడుకలకు అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. గణతంత్ర దినోత్సవ వేడుకల నిర్వహణ పై జిల్లా అధికారులతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. భారత గణతంత్ర దినోత్సవ వేడుకలను జిల్లా పోలీస్ కార్యాలయం ఆవరణలోని పరేడ్ గ్రౌండ్ లో ఘనంగా నిర్వహించేందుకు గ్రౌండ్, డయాస్ ను రెవెన్యూ అధికారులు పూల అలంకరణతో సిద్ధం చేయాలని సూచించారు. వేడుకల సందర్భంగా ప్రజా ప్రతినిధులకు, జిల్లా అధికారులకు సీటింగ్ ఏర్పాట్లు చేయాలని, వారికి ఆహ్వానం పంపించాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. వివిధ ప్రభుత్వ శాఖల ద్వారా అమలు జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలతో కూడిన స్టాళ్లు, శకటాల ప్రదర్శనలను ఏర్పాటు చేయాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. దీనికి సంబంధించి అధికారులను నియమించాలని సూచించారు. గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా జిల్లా ప్రజలను ఉద్దేశించి ప్రసంగించేందుకు వీలుగా, వివిధ అభివృద్ధి సంక్షేమ పథకాలతో కూడిన ప్రగతి సందేశాన్ని తయారు చేయాలని జిల్లా ప్రణాళిక అధికారికి సూచించారు. విద్యుత్ సరఫరాలో ఇబ్బందులు లేకుండా ఆ శాఖ అధికారులు,



వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో మెడికల్ సిబ్బంది ఉండాలని పేర్కొన్నారు. గ్రౌండ్ లో పారిశుధ్య పనులను సిరిసిల్ల మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. వేడుకల సందర్భంగా గ్రౌండ్ కు వచ్చు ప్రజలకు, విద్యార్థిణి, విద్యార్థులకు త్రాగు నీటిని సమకూర్చాలని, జాతీయ భావం పెంపొందేలా సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని డీఈఓను ఆదేశించారు.

జిల్లాలో వివిధ ప్రభుత్వ శాఖలలో ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులకు ప్రశంసా పత్రాలను అందించేందుకు ప్రతిపాదనలు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

### ఏర్పాట్ల పరిశీలన

భారత గణతంత్ర దినోత్సవ పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో చేస్తున్న ఏర్పాట్లను ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బీ గితేతో కలిసి పరిశీలించారు. గ్రౌండ్ లో చేయాల్సిన ఏర్పాట్లపై అధికారులకు పలు సూచనలు చేశారు. వాహనాల పార్కింగ్ తదితర ఏర్పాట్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, అదనపు ఎస్పీ చంద్రయ్య, సిరిసిల్ల వెంకటేశ్వర్లు, ఏఓ రాంరెడ్డి, తహసిల్దార్ మహేష్ కుమార్ తదితరులు ఉన్నారు.

# రఘునాథపల్లి నుండి మేడారంకు ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేయాలి




జనగామజిల్లా/ రఘునాథపల్లి/(అక్షరం న్యూస్)జనవరి 23:

మేడారం సమ్మక్క-సారలమ్మ జాతరకు వెళ్లే భక్తుల సౌకర్యార్థం గతంలో మాదిరిగా రఘునాథపల్లి బస్ స్టేషన్ నుంచి ప్రత్యేక ఆర్టీసీ బస్సు సర్వీసులు ఏర్పాటు చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు. ఈ మేరకు జనగామ ఆర్టీసీ డిపో మేనేజర్ ఎస్. స్వాతికి రఘునాథపల్లి సర్పంచ్ బొల్లం ఉమారాణి శుక్రవారం వినతిపత్రం అం దజేయగా ఆమె సానుకూలంగా స్పందించారు.

# ఢిల్లీ డిఫెన్స్ అకాడమీ హ్యూమానిటీ...

- **తెలంగాణ ఉద్యమకారుడి కుమారుడికి ఫీజులో రాయితీ...**



జ్యోతి నగర్ ఎన్టిపిసి జనవరి 23 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

క్రమశిక్షణ.. విజయంకు చిరునామాగా పేరున్న ఢిల్లీ ఢిఫెన్స్ అకాడమీలో హ్యూమానిటీ కూడా ఉందని నిరూపించుకుంది. తెలంగాణ ఉద్యమకారుడు దేవి లక్ష్మీనర్సయ్య కుమారుడికి ఫీజులో రాయితీ ప్రకటించి పెద్ద మనసు చాటుకుంది. ఇప్పటివరకు సమాజంకు ఎంతోమంది సైనికులను అందించిన డిఫెన్స్ అకాడమీ విద్యార్థులను బాధ్యత గల పౌరులుగా తయారు చేయడంలో రికార్డు ఉంది. ఐతే సామాజిక కార్యకర్త దేవి లక్ష్మీనర్సయ్య సమాజ సేవలను అకాడమీ చైర్మన్ సతీశ్ రెడ్డి గుర్తించి మానవత్వం చాటారు. లక్ష్మీనర్సయ్య కుమారుడు దేవి రితిక్ కు ఇంటర్ సెకండియర్, హాస్టల్ వసతిలో ఫీజు రాయితీ కల్పించి గొప్ప వ్యక్తిత్వంను చాటుకున్నారు. కాగా, దేవి లక్ష్మీనర్సయ్య కూడా పోలీస్ ఉద్యోగంను తెలంగాణ కోసం తృణప్రాయంగా త్యజించి ఆపై పూర్తి సమయం సామాజిక సేవకు కేటాయించి సమాజ ఉన్నతిలో కీలక పాత్ర పోషిస్తున్నాడు. ఎంతోమంది నిరుపేద విద్యార్థుల చదువుకు ఆర్థిక సహకారం అందిస్తున్నాడు. తనకు వచ్చే పెన్షన్లో 30 శాతం పేద విద్యార్థులకే ఖర్చు చేస్తున్నాడు. పాలకులు మాత్రం ఆయన త్యాగంను గుర్తించలేదు. తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించి ఉద్యోగంను వదులుకున్న లక్ష్మీనర్సయ్యను గత కేసీఆర్ ప్రభుత్వం పదేళ్లలో ఏనాడూ పట్టించుకోలేదు. సొంతిల్లు లేని లక్ష్మీనర్సయ్యలోని ఔన్నత్యం, వ్యక్తిత్వంను గుర్తించిన డిఫెన్స్ అకాడమి చైర్మన్ సతీష్ రెడ్డి...దేవి రితిక్ చదువుకు ఫీజు రాయితీ ప్రకటించడం పట్ల సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది.

# కనీస పెన్షన్ పెంపు కోసం ఈపీఎఫ్ఓ కార్యాలయం ముందు ధర్నా







- **భర్కత్పురలో పెన్షనర్ల ఆందోళన**

జ్యోతి నగర్ ఎన్టిపిసి జనవరి 23 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

కేంద్ర ప్రభుత్వం 2025--26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలను ఈ నెల 28 నుంచి నిర్వహించనున్నట్లు ప్రకటించిన నేపథ్యంలో, లిలికనీస పెన్షన్ రూ.7,500 ం ధరల సూచిక భత్యం (డీఏ)లిలితో పాటు పెన్షనర్?కు మరియు జీవిత భాగస్వామికి ఉచిత వైద్య సదుపాయం కల్పించాలని డిమాండ్ చేస్తూ పెన్షనర్లు ఆందోళనలకు దిగారు. ఈ డిమాండ్ కోసం ఈపీఎస్--95 జాతీయ ఆందోళన కమిటీ (నాక్) 2017 సంవత్సరం నుంచే నిరంతర పోరాటం చేస్తోంది. ఈ క్రమంలో నాక్ నాయకత్వం రెండు సార్లు ప్రధాన మంత్రిని కలవడంతో పాటు, కేంద్ర ఆర్థిక మంత్రిని మరియు అప్పటి కేంద్ర కార్మిక మంత్రులు బండారు దత్తాత్రేయ, సంతోష్ కుమార్ గంగ్వార్, ప్రస్తుత కేంద్ర కార్మిక మంత్రి మాన్సుఖ్ మాండవీయతో పలుమార్లు చర్చలు జరిపింది. ఈ సందర్భంగా కనీస పెన్షన్ పెంచి పెన్షనర్లకు న్యాయం చేస్తామని కేంద్ర ప్రభుత్వం హామీ ఇచ్చినట్లు నాయకులు తెలిపారు. డిసెంబర్లో జరిగిన శీతాకాల పార్లమెంట్ సమావేశాల సమయంలో ఢిల్లీలో డిసెంబర్ 2, 3 తేదీల్లో మహా ధర్నా నిర్వహించేందుకు నాక్ పిలుపునిచ్చింది. అయితే అప్పట్లో కేంద్ర కార్మిక మంత్రి నాక్ నాయకత్వాన్ని పిలిచి, ప్రభుత్వం కనీస పెన్షన్ పెంపుపై కసరత్తు చేస్తున్నామని, త్వరలో సమావేశం ఏర్పాటు చేసి చర్చించి తప్పకుండా పెంచుతామని హామీ ఇవ్వడంతో ధర్నాను విరమించుకున్నట్లు పేర్కొన్నారు. అయినప్పటికీ ఇప్పటివరకు కనీస పెన్షన్ పెంపుపై ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని, హామీ ప్రకారం నాక్ నాయకత్వంతో సమావేశం కూడా నిర్వహించలేదని పెన్షనర్లు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో రాబోయే బడ్జెట్ సమావేశాల్లో కనీస పెన్షన్ పెంపుకు అవసరమైన నిధులు కేటాయించాలని డిమాండ్ చేస్తూ, నాక్ పిలుపు మేరకు దేశవ్యాప్తంగా ఈపీఎఫ్ఓ కార్యాలయాల ఎదుట ధర్నాలు చేపట్టాలని నిర్ణయించారు. అందులో భాగంగా ఈ నెల 23-01-2026 న భర్కత్?పుర ఈపీఎఫ్?ఓ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ ధర్నాలో ఎఫ్సీఐ రామగుండం ఎరువుల కర్మాగారం తరపునవై.వి. రావు, రామస్వామి, హిందీ పండిట్ కవి భద్రయ్య, ఎన్.కే. మూర్తి, రంగయ్య మరియు జీ.ఎన్. రావు పాల్గొన్నారు. ఎన్టిపిసి రామగుండం నుంచి మంగళంపల్లి రామనారాయణ కనకరాజు మల్లారెడ్డి ఆరేపల్లి లక్ష్మీనారాయణ ధర్నాకు మద్దతు తెలిపిన వారందరికీ ఉద్యమాభివందనాలు తెలిపారు. అలాగే, తేదీ 27-01-2026 న ఉదయం 10.00 గంటలకు కూకట్?పల్లి ఈపీఎఫ్ఓ కార్యాలయం ఎదుట నిర్వహించనున్న ధర్నా కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాల్గొని విజయవంతం చేయాలని నాయకత్వం పిలుపునిచ్చింది.

# సీఎం పీఎఫ్ కార్యాలయం ముందు పెన్షనర్ల ధర్నా

- **కనీస పెన్షన్ 7,500కు పెంచాలని డిమాండ్**



జ్యోతి నగర్ ఎన్టిపిసి జనవరి 23 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

ఉద్యోగుల పెన్షన్ పథకం--1995 (ఈపీఎస్--95) కింద అమలవుతున్న కనీస పెన్షన్ను ప్రస్తుతం నెలకు రూ.1,000 నుంచి రూ.7,500కు పెంచడంతో పాటు పూర్తి వైద్య కవరేజీ కల్పించాలనే డిమాండ్తో పెన్షనర్లు శుక్రవారం కరీంనగర్లోని కేంద్ర పీఎఫ్ కార్యాలయం (ఆర్పీఎఫ్సీ కార్యాలయం) ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా ఈపీఎస్--95 జాతీయ ఆందోళన కమిటీ ఆధ్వర్యంలో జరిగింది. ఎన్టీపీసీ సంస్థలో అందరూ కలిసి పనిచేసినప్పటికీ, ప్రస్తుతం కొందరికి అధిక పెన్షన్ లభిస్తుండగా, మరికొందరు మాత్రం రూ.1,000 నుంచి రూ.4,000 వరకు మాత్రమే పెన్షన్ పొందుతున్నారని పెన్షనర్లు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ అసమానతను తొలగించి, అందరికీ గౌరవప్రదమైన జీవనం కల్పించాలనే ఉద్దేశంతో కనీస పెన్షన్ పెంపు అత్యవసరమని వారు పేర్కొన్నారు. ధర్నా అనంతరం, పెన్షనర్ల ప్రతినిధులు ప్రాంతీయ పీఎఫ్ కమిషనర్ (ఆర్పీఎఫ్సీ) కి మెమొరాండం సమర్పించారు. తమ డిమాండ్లను రాబోయే కేంద్ర బడ్జెట్లో పొందుపరచేలా కేంద్ర ప్రభుత్వానికి నివేదించాలని కోరారు. ఈ సమస్యను దేశవ్యాప్తంగా ఉన్న సుమారు 80 లక్షల పీఎఫ్ పెన్షనర్లకు వర్తించేలా బడ్జెట్లో పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కనీస పెన్షన్ పెంపు ఉద్యమానికి సంఘీభావంగా, ప్రస్తుతం అధిక పెన్షన్ పొందుతున్న పెన్షనర్లు కూడా ఈ మహా ధర్నాలో పాల్గొని మద్దతు తెలిపారు. ఇదే రోజున హైదరాబాద్?లోని భర్కత్పుర కేంద్ర పీఎఫ్ కార్యాలయం ఎదుట నిర్వహించిన మహా ధర్నాలో కూడా పెద్ద సంఖ్యలో పెన్షనర్లు పాల్గొన్నారు. ఈ ధర్నాలో పాల్గొని మెమొరాండం సమర్పించినవారు:ఆకుల రాంకిషన్ (అధ్యక్షులు, రేవా),తిరుమల సురేందర్,చెప్యాల శ్రీపతి రావు,హర్కర గోపాల్ రెడ్డి,కొమ్ము గోపాల్,జే. కొమురయ్య,ఆత్మారాం.కంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించి, రాబోయే బడ్జెట్?లో కనీస పెన్షన్ పెంపుపై స్పష్టమైన నిర్ణయం తీసుకోవాలని పెన్షనర్లు డిమాండ్ చేశారు.



# గుడిపల్లి బోడగుట్టపై చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాలు







జ్యోతి నగర్ ఎన్టిపిసి జనవరి 23 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

రామగుండం నియోజకవర్గం శాసనసభ్యులు ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ వారి సతీమణి శ్రీమతి మనాలి ఠాకూర్ శుక్రవారంపాలకుర్తి మండల పరిధిలోని గుడిపల్లి బోడగుట్టపై భూ-గర్భదేవి సమేత చెన్నకేశవస్వామి బ్రహోత్సవాల ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్నారు. గురువారం రోజున వైభవంగా ప్రారంభమైన ఈ బ్రహోత్సవాల్లో భాగంగా, భూ-గర్భదేవి సమేత చెన్నకేశవస్వామి అభయాంజనేయస్వామికి నవకలశ స్నపనం, ప్రత్యేక అభిషేకాలు, తీర్థ--ప్రసాద వినియోగం కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దంపతులు కాసర శ్రీనిధి -- కరణాకర్ రెడ్డి గారు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తబృందం, పూజారులు, గుడిపల్లి, జయారాం గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రంలో వసంత పంచమి సందర్బంగా అక్షరాభ్యాసం

- **అంగన్వాడీ టీచర్ సుజాత.**



జ్యోతి నగర్ ఎన్టిపిసి జనవరి 23 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్ ఐ సి డి ఎస్, రామగుండం ప్రాజెక్ట్ సి డి పి ఓ ఆదేశాల మేరకు ఎన్ టి పి సి, జ్యోతి నగర్ డి టైప్ క్వార్టర్ అంగన్వాడీ కేంద్రం లో శుక్రవారం వసంత పంచమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా సరస్వతి దేవికి ప్రత్యేక పూజలు చేసి పిల్లలకు అంగన్వాడీ టీచర్ సుజాత అక్షరభ్యాసం చేపించారు. అనంతరం అంగన్వాడీ టీచర్లు సుజాత మాట్లాడుతూ.....సర్వ విద్యలకు ఆదారం సరస్వతిదేవి మాత అందుకే ఆతల్లి ముందు పుస్తకాలు, పెన్నులు, బలపాలు ఉంచి చిన్నారులను ఉన్నత విద్యలు అభ్యసించేల చేయాలి అని కోరినట్లు తెలిపారు. రెండున్నర నుండి ఐదు సంవత్సరాలలోపు వయస్సు గల పిల్లలను అంగన్వాడీ కేంద్రంలో చేర్పించాలి అని సూచించారు. పిల్లలకు ఆటపాటలతో పాటు సృజనాత్మక పెంపొందించే విధంగా విద్యాబోధన ఉంటుందన్నారు. ప్రైవేటు పాఠశాలలకు దీటుగా అంగన్వాడీలో పూర్వ ప్రాథమిక విద్య అందుబాటులో ఉందని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ సుజాత , ఏ ఎన్ ఎమ్ అరుణ శ్రీ, ఆయ పుష్ప, రజిత తల్లితండ్రులు పాల్గొన్నారు.

# సమ్మక్క సారలమ్మ జాతరకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు.....

- గౌరవ ఎమ్మెల్యే ఎం ఎస్ రాజ్ ఠాకూర్, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- జనవరి 28 నుంచి 31 వరకు జాతర నిర్వహణ
- గోదావరిఖని జాతర స్థలాన్ని ఎమ్మెల్యే ఎం ఎస్ రాజ్ ఠాకూర్ తో కలిసి పరిశీలించిన జిల్లా కలెక్టర్

జ్యోతి నగర్ ఎన్టిపిసి జనవరి 23 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

లిసమ్మక్క సారలమ్మ జాతరకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు





చేయాలని గౌరవ ఎమ్మెల్యే ఎం ఎస్ రాజ్ ఠాకూర్ జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, అదనపు కలెక్టర్ జే. అరుణ శ్రీ తో కలిసి గోదావరిఖని సమక్క సారలమ్మ జాతర ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి జనవరి 28 నుంచి 31 వరకు నిర్వహించే సమక్క సారలమ్మ జాతరలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కట్టుదిట్టంగా ఏర్పాట్లను చేసినట్లు కలెక్టర్ తెలిపారు. సమ్మక్క సారలమ్మ జాతరకు అధిక సంఖ్యలో భక్తులు రానున్నారని, 8 నుంచి 10 లక్షల వరకు భక్తులు వస్తారని అంచనా వేస్తున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. సింగరేణి సంస్థ దాదాపు 7 నుంచి 8 కోట్ల రూపాయలు ఖర్చు చేస్తూ గోదావరిఖని సమ్మక్క సారలమ్మ జాతరకు అవసరమైన ఏర్పాట్లు చేసిందని అన్నారు. మున్సిపల్ కార్పొరేషన్ ద్వారా మరో 2 కోట్ల రూపాయలను జాతర కోసం ఖర్చు చేశామని అన్నారు. భక్తుల వాహనాలకు సంబంధించిన పార్కింగ్ నుంచి మళ్లీ తిరిగి వెళ్లే వరకు అవసరమైన ఏర్పాట్లు ప్రణాళిక బద్ధంగా చేశామని అన్నారు.జాతర నిర్వహణకు సంబంధించి సింగరేణి, ఎన్టిపిసి , మున్సిపాలిటీ అధికారులు సమన్వయంతో పని చేస్తూ జాతరను విజయవంతంగా నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. జాతర సందర్భంగా పారిశుధ్య నిర్వహణకు ప్రాధాన్యత కల్పించే అదనపు కార్మికులను ఏర్పాటు చేశామని అన్నారు.గోదావరి నదిలో పుణ్యస్నానాలు చేసే వారికి అవసరమైన షవర్స్, మహిళలు బట్టలు మార్చుకునేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. జాతర జరుగు నాలుగు రోజులు వైద్య సిబ్బంది అవసరమైన మందులు తోపాటు మెడికల్ క్యాంపు ఏర్పాటు చేస్తారని, గజ ఈత గాళ్లను అందుబాటులో పెట్టుకున్నామని అన్నారు.రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ,లి పారిశ్రామిక ప్రాంతంలో ప్రతి ఇంటి నుంచి పెద్ద ఎత్తున సమ్మక్క సారలమ్మ జాతర జరుపుకుంటామని అన్నారు. ప్రజలకు మంచి ఆధ్యాత్మిక కేంద్రంగా సమ్మక్క సారలమ్మ జాతర అందుబాటులో ఉండాలనే లక్ష్యంతో ప్రస్తుతం బ్రహ్మాండమైన ఏర్పాట్లు చేశామని అన్నారు.జాతర నిర్వహణకు సంబంధించి కమాన్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసుకున్నామని , సీసీ కెమెరాలతో కూడిన నిఘా వ్యవస్థ ఏర్పాటు చేసినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. గోలివాడ ప్రాంతంలో కూడా 3 కోట్ల రూపాయలు ఖర్చు చేసి జాతరకు ఏర్పాట్లు చేశామని ఎమ్మెల్యే తెలిపారు. 5 నుంచి 6 లక్షల మంది పైగా భక్తులు గోదావరిఖని సమ్మక్క సారలమ్మ జాతరకు విచ్చేసి అమ్మవార్లను దర్శించుకుంటారని , 2వ మేడారం గా గోదావరిఖని పేరుగాంచిందని ఎమ్మెల్యే తెలిపారు. సమ్మక్క సారలమ్మ జాతరలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని, ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి గోదావరి నదిలో పుణ్యస్నానం చేసి అమ్మవారి కృపకు పాత్రులు కావాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.పాలకుర్తి మండలం ఫర్టిలైజర్ సిటీ లోని జడ్పీ స్కూల్ ను కలెక్టర్ పరిశీలించి అక్కడ చేపట్టిన అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు.అంతకు ముందు పాలకుర్తి మండలం ఈసల తక్కలపల్లి లోని సమ్మక్క సారలమ్మ జాతర ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలించి పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో సింగరేణి ఆర్జి 1 జీఎం లలిత్ కుమార్, దేవదాయ శాఖ కమిషనర్ , గోదావరిఖని జాతర కమిటీ అధ్యక్షులు కృష్ణారెడ్డి, మండల విద్యాశాఖ అధికారి విమల సంబంధిత అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.





## నేతాజీ సుభాష్ చంద్రబోస్ సేవలు మరువలేనివి ...

- 23 నేతాజీ జయంతి వేడుకలు...

జ్యోతి నగర్ ఎన్టిపిసి జనవరి 23 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్



భారత స్వాతంత్ర్య సమర యోధుడు, సాయుధ పోరాట యోధుడు,జాతీయ సైన్యం ముఖ్యులు, ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ (ఆల్ ఇండియా యూత్ లీగ్) రాజకీయ పార్టీ వ్యస్థాపకులు, నిస్వార్థ దేశ సేవకుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ 129 వ జయంతి వేడుకలను పురస్కరించుకొని స్థానిక ప్రేమ చారిటబుల్ ట్రస్ట్, పర్ఫెక్ట్ ఎడ్యుకేషనల్ సొసైటీ స్వచ్ఛంద సేవ సంస్థల ఆధ్వర్యంలో శుక్రవారం జయంతి వేడుక ఘనంగా జరిగింది.ముందుగా ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు దాసరి. స్వప్నమహేష్ లు నేతాజీ సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.నేతాజీ దేశానికి చేసిన నిస్వార్థ సేవలను వారు స్మరించుకున్నారు. విద్యార్థులు విద్యార్థి దశ నుండే మహనీయులు నేతాజీ ని ఆదర్శంగా తీసుకొని సేవలను అందించాలని కోరారు. మన దేశంలో రోజు రోజు కు పెరుగుతున్న లంచగొండి తనం, అవినీతి నిర్మూలన వంటి సమాజ రుగ్మా తలను పూర్తిగా తగ్గించే భాద్యత ప్రతి ఒక్కరూ తీసుకోవాలని అన్నారు. అవినీతి నిర్మూలన తగ్గించడానికి యువకులు నడుము కట్టాలని వేడుకున్నారు.స్వాతంత్ర్య సంగ్రమం ఎంతోమంది మహనీయుల కృషి వల్ల ఏర్పడిందని మహనీయులు దేశ అభివృద్ధి కోసం కన్న కళలును భవి భారత పౌరులే సాహకారం చేయాలని గుర్తు చేసారు. భ్రష్టు పట్టిన రాజకీయాలను కూడా బాగు చేసే భాద్యత యువతదే అని అన్నారు. మహనీయుల ఆశయాలు నెరవేరాలంటే ఒక్కటే ఒక్కటి చేయండి. దయచేసి ఓటుకు నోటు తీసుకోకండి అని వేడుకున్నారు.

## రాజకీయ అధికారంతోనే నేతకాని సామాజికవర్గ అభివృద్ధి సాధ్యం

- జిల్లా అధ్యక్షులు గొల్లే రాజ్‌కుమార్




పెద్దపల్లి టౌన్ జనవరి 23 అక్షరం న్యూస్

నేతకాని సమాజం రాజకీయంగా ఎదిగి, నిర్ణయాత్మక శక్తిగా మారినప్పుడే ఆ సామాజికవర్గ ఉనికి చాటుకోగలమని నేతకాని కుల సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గొల్లే రాజ్?కుమార్ స్పష్టం చేశారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్?లో నిర్వహించిన సమావేశంలో జిల్లా అధ్యక్షుడు రాజ్?కుమార్ మాట్లాడుతూ రాబోయే మున్సిపల్, ఎంపీటీసీ మరియు జెడ్?పీటీసీ ఎన్నికలను నేతకాని కులస్థులు ఒక అవకాశంగా మలుచుకోవాలని పిలుపునిచ్చారు. ఏ పార్టీ నుంచైనా బి-ఫామ్ పొంది వార్డుల్లో పోటీకి సిద్ధమయ్యే అభ్యర్థులకు జిల్లా కమిటీతో పాటు కుల సంఘం పెద్దలందరూ వెన్నుదన్నుగా నిలుస్తారని భరోసా ఇచ్చారు. రాజకీయ అధికారం అనేది ప్రజలకు సేవ చేయడానికి ఒక గొడుగులా ఉపయోగపడుతుంది అన్న అంబేద్కర్ మాటలను స్ఫూర్తిగా తీసుకుని, కుల బాంధవులు ఐక్యమత్యంతో రాజకీయ క్షేత్రంలోకి అడుగుపెట్టాలని కోరారు. ఐక్యమత్యమే మహాబలమని, అందరం కలిసికట్టుగా పోరాడితేనే అద్భుతమైన ఫలితాలు సాధించగలమని పేర్కొన్న ఆయన, నేతకాని జాతంతా అభ్యర్థుల వెంటే ఉండి ప్రోత్సహిస్తుందని తెలిపాలు. ఈ కార్యక్రమంలో నేతకాని కుల సంఘం నాయకులు బౌతు గంగాజలం, మాదాసు సుదాకర్, గోల్లే మల్లయ్య, గొల్లే సారయ్య తదితరులు పాల్గోన్నారు

## ఎన్టీపీసీ రామగుండంలో సరస్వతి పూజ ఘనంగా నిర్వహణ





జ్యోతి నగర్ ఎన్టిపిసి జనవరి 23 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

విద్యాభ్యాసానికి శ్రీకారం చుట్టిన చిన్నారులువిద్యా దేవత సరస్వతీ దేవిని ఆరాధించే వసంత పంచమి పర్వదినాన్ని పురస్కరించుకొని, ఎన్టీపీసీ రామగుండం ఆధ్వర్యంలో పీటీఎస్?లోని చాచా నెహ్రూ పార్క్ సరస్వతి పూజను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. పూజ అనంతరం ఖిచ్డీ భోగ్ బండారాను ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో ఎన్టీపీసీ టౌన్?షిప్?కు చెందిన సుమారు 800 మంది నివాసితులు పాల్గొని, సరస్వతీ దేవి ఆశీస్సులు పొందారు. ముఖ్యంగా టౌన్‌షిప్‌లోని చిన్నారులు తొలిసారిగా సరస్వతి పూజలో పాల్గొని, తమ విద్యాభ్యాస ప్రయాణానికి శుభారంభం చేశారు. చిన్నారులు అక్షరాభ్యాసంతో విద్యలో ఉత్తమ స్థాయికి చేరుకోవాలనే ఆకాంక్షను ఈ కార్యక్రమం ప్రతిబింబించింది. ఈ కార్యక్రమానికి రామగుండం ఎన్టీపీసి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సీ.కే. సమంత హాజరై, ఇతర సీనియర్ అధికారులు కలిసి పూజలో పాల్గొన్నారు.ఈ సరస్వతి పూజను ఆపరేషన్స్ విభాగానికి చెందిన అసిస్టెంట్ జనరల్ మేనేజర్ మనోజ్ కుమార్ ఝా మార్గదర్శకత్వంలో ఏర్పాటైన పూజా కమిటీ సమర్థవంతంగా నిర్వహించింది. పూజా కార్యక్రమాలను పండితులు మధు ఠాకూర్ గారు శాస్త్రోక్తంగా నిర్వహించారు.ఈ కార్యక్రమం విద్యా ప్రాధాన్యతను చాటుతూ, టౌన్?షిప్ వాసుల్లో భక్తి, ఐక్యతను పెంపొందించిన ఘట్టంగా నిలిచింది.



## గ్రామ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

- మాదారం సర్పంచ్ ఆరూరి సరిత




జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్), జనవరి 23:

గ్రామంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి అంకిత భావంతో కృషి చేస్తానని మాదారం సర్పంచ్ అరూరి సరిత అన్నారు. నూతన సర్పంచ్గా భాద్యతలు చేపట్టిన తర్వాత మొదటిసారిగా శుక్రవారం జరిగిన గ్రామ సభకు ఆమె అధ్యక్షత వహించి మాట్లాడారు. గ్రామంలో నెలకొన్న సమస్యల పరిష్కారంతో పాటు పలు కాల నీలలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులు. గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు. కూలిపోయిన ఇండ్ల స్థలాలలో పెరిగిన పిచ్చి మొక్కలు తొలగించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడానికి తీసుకోవాల్సిన చర్యలపై గ్రామ సభలో ప్రత్యేకంగా చర్చించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ బాల్నే శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి కుమార్, కారోబార్ ఉమ్మగోని రాజేష్, వార్డు సభ్యులు అరూరి ఐలమ్మ. బాల్నే లావణ్య, గ్రామస్థులు ముప్పిడి నర్సయ్య, ఉమ్మగోని శ్రీనివాస్, రాజేందర్, రేసు కుమార్, సోమయ్య, విజయ, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## కేరళ రాష్ట్రంలో ప్రధాని ప్రారంభించిన క్రెడిట్ కార్డుల పంపిణీ వీక్షించిన వీధి వ్యాపారులు





జ్యోతి నగర్ ఎన్టిపిసి జనవరి 23 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

లక్ష మంది వీధి వ్యాపారులకు పి ఎం స్వనిధి పథకం ద్వారా రుణాలు , క్రెడిట్ కార్డుల పంపిణీని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ కేరళ రాష్ట్రంలో శుక్రవారం ప్రారంభించిన సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమ ప్రత్యక్ష ప్రసారాన్ని స్థానిక వీధి వ్యాపారులు , మెప్మా ఆర్ పి లు వీక్షించారు. ప్రధాన మంత్రి సందేశం విన్నారు. ఈ సందర్భంగా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ( ఎం ఎల్ పురం ) , స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా , గోదావరి ఖని శాఖలో ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో మెప్మా టి ఎం సి మౌనిక , కమ్యూనిటి ఆర్గనైజర్లు ఊర్మిళ , శ్వేత , ప్రియ దర్శిని , శమంత తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ప్రాణం విలువైనదే అందరూ బాధ్యతగా వ్యవహరించాలి





- **ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తేనే ప్రాణాలకు భద్రత సీపీ అంబర్ కిషోర్ ఝూలి**
- **రోడ్డు భద్రతే లక్ష్యంగా ఎన్టీపీసీ టౌన్‌షిప్‌లో "అరైవ్--అలైవ్" రోడ్ సేఫ్టీ అవగాహన కార్యక్రమం**

జ్యోతి నగర్ ఎన్టిపిసి జనవరి 23 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని ప రామగుండం ఎన్టీపీసీ జ్యోతి నగర్ టౌన్షిప్ లోనీ కాకతీయ ఫంక్షన్ హాల్ లో శుక్రవారం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు, పెద్దపల్లి డీసీపీ రాంరెడ్డి ఉత్తర్వులతో, గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్ పర్యవేక్షణలో రామగుండం సర్కిల్ పోలీసుల ఆధ్వర్యంలో "అరైవ్--అలైవ్" రోడ్ సేఫ్టీ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ అవగాహన కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో ఎన్టీపీసీ ఉద్యోగులు, యువకులు,ఆటో డ్రైవర్లు, విద్యార్థులు పాల్గొన్నారు. ట్రాఫిక్ నిబంధనలపై షార్ట్ ఫిలిమ్స్, పాటల ద్వారా అవగాహన కల్పించడంతో పాటు, గతంలో జరిగిన రోడ్డు ప్రమాదాలు మరియు వాటి దుష్పరిణామాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా,ఎన్టీపీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోలీస్ అధికారులు,ఎన్టీపీసీ అధికారులు కలిసి ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తామని ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం "అరైవ్--అలైవ్" వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీపీ అంబర్ కిషోర్ ఝా మాట్లాడుతూ పోలీసులు ఎంత అవగాహన కార్యక్రమాలు నిర్వహించినా,ప్రజలు రోడ్లపై ప్రయాణించే సమయంలో రోడ్డు భద్రత,ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటిస్తేనే ప్రమాదాలు తగ్గుతాయని

తె లి పా ర ు . వ ు న ం
నిబంధనలు పాటించినప్పటికీ, ఎదుటివారి నిర్లక్ష్యం వల్ల కూడా ప్రమాదాలు జరిగే అవకాశముందని, అందువల్ల ప్రతి ఒక్కరూ బాధ్యతతో వాహనాలు నడపాలని సూచించారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ద్వారా ప్రమాదాలను గణనీయంగా నియంత్రించవచ్చని పేర్కొన్నారు. ఎన్టీపీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ చందన్ కుమార్ సమంత మాట్లాడుతూ తమ సంస్థలో పనిచేసే ప్రతి ఉద్యోగి తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు,రోడ్ సేఫ్టీ పాటించేలా చర్యలు తీసుకుంటామని, వాటిని ఉల్లంఘించిన వారి వివరాలను పోలీసులకు తెలియజేస్తామని తెలిపారు. ఇది బాధ్యతగల పౌరుడిగా తీసుకున్న అభినందనీయమైన నిర్ణయమని అన్నారు. సమాజంలోని ప్రతి ఒక్కరూ "నేను తప్పు చేయను, ఎదుటివారిని తప్పు చేయనివ్వను" అనే భావనతో ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. ప్రతి కుటుంబంలో ఒక్కరి ప్రాణం ఎంత విలువైనదో గుర్తించాలని తెలిపారు. ప్రతి వ్యక్తి దేశం,రాష్ట్ర అభివృద్ధికి ఏదో ఒక రూపంలో సహకరిస్తాడని పేర్కొన్నారు. గౌరవ ముఖ్యమంత్రి, రాష్ట్ర డీజీపీలు రోడ్డు ప్రమాదాల నివారణ, ప్రాణాల రక్షణ లక్ష్యంగా ప్రారంభించిన "అరైవ్--అలైవ్" కార్యక్రమం తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి గ్రామం,పట్టణం, కాలనీ వరకు ప్రజల్లో అవగాహన కల్పించేలా కొనసాగుతుందని తెలిపారు. వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా వ్యవహరిస్తే రోడ్డు ప్రమాదాలు నివారించవచ్చని స్పష్టం చేశారు. రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలు, శాశ్వత వికలాంగులైన వారి కుటుంబాలు ఎదుర్కొంటున్న ఆర్థిక ఇబ్బందులు,మానసిక వేదన,కుటుంబాలపై పడుతున్న ప్రభావం గురించి ప్రజలకు వివరించి తన ఆవేదనను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గోదావరిఖని ఏసీపీ ఎం.రమేష్, ట్రాఫిక్ ఏసీపీ సి హెచ్ శ్రీనివాస్, రామగుండం సర్కిల్ సీఐ ప్రవీణ్ కుమార్,రామగుండం ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ రాజేశ్వరరావు, పెద్దపల్లి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్, ఎన్టీపీసీ ఎస్?ఐ ఉదయ్ కిరణ్, రామగుండం ఎస్ఐ సంధ్యారాణి, అంతర్గాం ఎస్?ఐ వెంకట్ స్వామి తదితరులు పాల్గొన్నారు.



# జనవరి 30 నాటికి ఇందిరమ్మ ఇండ్లను 100% గ్రౌండ్ చేయాలి

- **జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**
- **ఇందిరమ్మ ఇండ్ల పురోగతి పై అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్**



పెద్దపల్లి, ప్రతినిధి జనవరి-23 అక్షరం న్యూస్.

జిల్లాలో మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల 100% గ్రౌండ్ చేయాలని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి అన్నారు. శుక్రవారం లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఇందిరమ్మ ఇండ్ల పురోగతి పై సంబంధిత ఇంజనీరింగ్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి మార్క్ ఔట్ చేయని ఇందిరమ్మ ఇండ్ల పట్టణ ప్రాంతాలలో 1406, రూరల్ ప్రాంతాల్లో 967 పెండింగ్ ఉన్నాయని, మొత్తం జిల్లాలో 2373 ఇండ్లు పెండింగ్ లో ఉన్నాయని,జనవరి 30 నాటికి ఈ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ముగ్గు పోసి పనులు ప్రారంభించాలని కలెక్టర్ తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు మార్క్ ఔట్ చేయని పక్షంలో వాటిని రద్దు చేసేందుకు ప్రతిపాదనలు పంపాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు ప్రారంభించి త్వరగా బేస్మెంట్ వరకు పనులు జరిగేలా పర్యవేక్షించాలని కలెక్టర్ సూచించారు. నరేగా క్రింద 90 రోజుల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తున్న నేపథ్యంలో ప్రతి ఇందిరమ్మ ఇండ్ల పనులు నరేగా క్రింద నమోదు అయ్యేలా సంబంధిత ఎంపీడీవో, ఇతర మండల అధికారులతో సమన్వయంతో పని చేయాలని కలెక్టర్ సూచించారు. ఇందిరమ్మ ఇండ్లకు స్వచ్ఛ భారత్ మిషన్ కింద వ్యక్తిగత మరుగుదొడ్లు మంజూరు చేయాలని అన్నారు. పట్టణ ప్రాంతాల్లో పెండింగ్ ఉన్న ఇందిరమ్మ ఇండ్ల ముగ్గులు పోసుకుంటే ఫిబ్రవరి నెలలో కనీసం 400 ఇండ్లు బేస్మెంట్ స్థాయికి చేరుతాయని, జనవరి 30 వరకు తప్పకుండా ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్ జరిగేలా చూడాలని అన్నారు. రాబోయే ఏప్రిల్ నుంచి మరో విడత ఇందిరమ్మ ఇండ్ల మంజూరు చేసేందుకు ప్రభుత్వం నిర్ణయించిన నేపథ్యంలో మండలంలో వివిధ స్టేజీ లలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లు మార్చి నాటికీ పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఇండ్ల నిర్మాణానికి నిధులు లేని పక్షంలో మహిళా సంఘాల ద్వారా స్వయం సహాయక రుణాలు అందజేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతి ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ వివరాలను ఆన్ లైన్ లో నమోదు చేయాలని అన్నారు. లబ్ధిదారులకు బిల్లుల చెల్లింపులు ఆలస్యం జరగకుండా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో పీడీ హౌసింగ్ రాజేశ్వర్ రావు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## భీమ్ వారియర్స్ ఆధ్వర్యంలోక్యాలెండర్ ను ఆవిష్కరించిన వైరా ఎమ్మెల్యే మాలోతూ రాందాస్ నాయక్

- **భీమ్ వారియర్స్ ఆధ్వర్యంలోబాబాసాహెబ్ అంబేద్కర్ స్ఫూర్తితో చేసిన కార్యక్రమాలకు అభినందన...**





ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జనవరి 23/ వైరా (అక్షరం న్యూస్)

వైరా ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలోభీమ్ వారియర్స్ క్యాలెండర్స్ ను స్థానిక ఎమ్మెల్యే మాలొత్ రామదాసు నాయక్ ఆవిష్కరించారు. భీమ్ వారియర్స్ ఆధ్వర్యంలో చేస్తున్నటువంటి విద్యాపరమైన సామాజికపరమైన కార్యక్రమాలను తెలుసుకొని అభినందించారు. మన్ముందు కాలంలోని మరిన్ని కార్యక్రమాలు ప్రజాస్వామ్యబద్ధంగా బాబాసాహెబ్ అంబేద్కర్ స్ఫూర్తితో మరి కార్యక్రమాలు చేసి? విద్యార్థులు, పేద వర్గాలు, గురుకుల విద్యార్థుల తల్లిదండ్రులకు చైతన్యం చేసే కార్యక్రమాలు చేయాలని సూచన చేశారు. ఈ కార్యక్రమంలో వైరా వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గంగారావు , కాంగ్రెస్ పార్టీ నాయకులు కట్ల సంతోష్ , వైరా నియోజకవర్గ యువజన సంఘం మాజీ అధ్యక్షులు అశోక్ , టౌన్ అధ్యక్షులు ఎదునూరి సీతారాములు , భీమ్ వారియర్స్ నాయకులు నారపొగు ఉదయ్, దామెర్ల పృథ్వీ ,వెంకటేష్ ,కాంగ్రెస్ పార్టీ టౌన్ నాయకులు దాన రాజశేఖర్ , వైరా ప్రభుత్వ జూనియర్ కాలజీ ప్రిన్సిపాల్ నవీన జ్యోతి , లెక్చరర్స్, భీమ్ వారియర్స్ సభ్యులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య సిబ్బందికి పిపిఇ కిట్లు పంపిణీ చేసిన అదనపు కలెక్టర్




జ్యోతి నగర్ ఎన్టిపిసి జనవరి 23 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

పారిశుద్ధ్య సిబ్బందికి పి పి ఇ కిట్లు పంపిణీ చేసే కార్యక్రమాన్ని రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో శుక్రవారం అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) , కమిషనర్ జె. అరుణ శ్రీ ప్రారంభించారు. నగర పాలక సంస్థ పారిశుద్ధ్య విభాగంలో పని చేస్తున్న 45 మంది రెగ్యులర్ , 448 మంది ఔట్ సోర్స్ ఉద్యోగులకు ఒక్కొక్కరికి రెండు జతల చెప్పులు , ఒక లీటర్ కొబ్బరి నూనె , 12 బట్టల సబ్బులు , ఒక కిలో బెల్లం తదితర వస్తువులు అందజేయనున్నారు. ఈ సంధర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి , ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి. వి. రామన్ , డి . ఇ శాంతి స్వరూప్ . ఎ . ఇ . జమీల్ , సానిటరీ ఇన్స్పెక్టర్లు నాగ భూషణం , సంపత్, సూపరింటెండెంట్ పబ్బాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.




## డాన్ బోస్కో పాఠశాలలో వసంత పంచమి ...

- **సరస్వతి దేవి పూజ వేడుకలు..**





ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జనవరి 23/ తల్లాడ (అక్షరం న్యూస్)


శుక్రవారం తల్లాడ మండలంలోని పినపాక డాన్ బోస్కో పాఠశాలలో వసంత పంచమి సందర్భముగా సరస్వతి దేవి పూజ వేడుకలు ఘనంగా నిర్వహించబడినాయి. ఇట్టి పూజలకు ముఖ్య అతిథులుగా ఫాదర్ నిరీక్షణ్ పాల్గొన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు, కరెస్పాండెంట్ ఫాదర్. వై. ప్రదీప్ రెడ్డి తమ తొలి పలుకులతో ఈ సందర్భాన్ని పురస్కరించుకొని తనదైన శైలిలో సరస్వతి ఆశీస్సులతో తన సందేశాన్ని అందించారు. సరస్వతి దేవిని చదువుల తల్లిగా, మల్లెపూవు వలే, పున్నమి చంద్రుని వలే, మంచు వలే, ముత్యారహారం వలే, స్వచ్ఛమైన తెల్లని ధవళ వస్త్రములను ధరించి శ్వేత పద్మమునందు ఆశీనురాలైనట్లుగా, బ్రహ్మ విష్ణు,మహేశ్వరులు తదితర దేవతలచే నిత్యం స్తుతింపబడే శక్తిగా, సకల విద్యలకు దేవతగా వర్ణించారు. గౌరవప్రదమైన భక్తి ప్రపత్తులతో సరస్వతి దేవి చిత్రపట్టమునకు అతిథులు ఫాదర్. నిరీక్షణ పూలమాల వేసి నివాళులర్పించారు. తదుపరి పాఠశాల ఉపాధ్యాయురాలు లక్ష్మీ , ప్రధానోపాధ్యాయులు మరియు తదితరులు సంప్రదాయ పద్ధతిలో కొబ్బరికాయతో ఆశీస్సులు పొందారు. సాంప్రదాయ పద్ధతిలో కొబ్బరికాయలను సమర్పించారు. ముఖ్య అతిథులు సరస్వతి దేవి శ్లోకం విద్యార్థులతో పాడించి తన అమూల్యమైన సందేశమును విద్యార్థులకు ఇచ్చారు. తదనంతరం విద్యార్థులందరు సరస్వతి దేవికి తమ యొక్క విన్నపములను సమర్పించుకున్న పిదప జాతీయగీతంతో ఈ పూజను ముగించారు. ఈ శుభ సందర్భమున విద్యార్థులందరికీ మిఠాయిలు పంచడం జరిగిందని తెలిపారు.





# సమాజ సేవ చేసేందుకు.. దూకుడు...

- మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఉత్సాహం...
- కాంగ్రెస్ పెద్దల ఆశీర్వాదంతోనే..
- మిన్నంటిన ఆత్మవిశ్వాసంతో ముందుకు..



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జనవరి 23 వైరా ( అక్షరం న్యూస్)

కాంగ్రెస్ పార్టీ రానున్న మున్సిపల్ ఎన్నికల్లో.. నూతన ఒరవడికి శ్రీకారం చుట్టనుందనే

విషయం సూస్పష్టమవుతుంది.. సామాజిక స్పృహ, చైతన్యం కలిగిన వ్యక్తులకు ఈసారి అవకాశం ఇచ్చే పరిస్థితులు కనిపిస్తున్నాయి.. రాజకీయాలపై, సామాజిక పరిస్థితులపై ఆసక్తి అనుభవం కలిగిన వ్యక్తుల వైపు కాంగ్రెస్ పెద్దలు మొగ్గు చూపుతున్నట్లు తెలుస్తోంది.. రాజకీయ కుటుంబ నేపథ్యం లేనప్పటికీ.. ప్రస్తుత రాజ్యసభ సభ్యురాలు మరియు మాజీ కేంద్రమంత్రి రేణుక చౌదరి వైరా నియోజవర్గ ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి

కట్ల రంగారావు ఆశీర్వాదంతో నాలుగో వార్డ్ లో సామాజిక సేవ చేయాలని రాజకీయాల్లోకి అడుగుపెట్టిన పానేం లలితడ భాస్కర్ రావు ... కష్ట కాలంలో పార్టీ కోసం పనిచేసిన పానేం లలితడ భాస్కర్ రావు గారిని చూసి నాలుగో వార్డ్ ప్రజలతో పాటు పలువురు ఫిదా అవుతున్నారు...

ఇటువంటి నాయకులకు ఒక్కసారి అవకాశం ఇవ్వాలనే యోచనలో కాంగ్రెస్ పార్టీ ఉన్నట్లు కూడా తెలుస్తోంది.. ఎంతోమందిని ఆదరించి ఓట్లు వేసి గెలిపించి నాయకులుగా సమాజం లో గొప్ప నేతలుగా తయారు చేశామని. ... ఈ ఒక్కసారి ఎస్సీ మహిళా రిజర్వేషన్ ఆశావాహుడైన పానేం లలితడ భాస్కర్ కు నాలుగో వార్డ్ టికెట్ కేటాయిస్తే. తమ మద్దతును కచ్చితంగా ఆయనకే ఇచ్చేందుకు సర్వత్రా సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది... ఆ జాబితాకు చెందిన వ్యక్తే...పానేం లలితడ భాస్కర్ రావు గత 30 సంవత్సరాల నుంచి రాజకీయ ఆరంగ్రేటం చేసి న నాటినుంచి ప్రజాసేవ చేయాలనే ఏకైక అరుణ సంకల్పంతో ముందుకు సాగుతున్నారు పానేం లలితడ భాస్కర్ రావు .. వార్డుల్లో నీ ప్రజలను కలుస్తూ వారి కష్టసుఖాలు తెలుసుకుంటూ.. తాను రాజకీయాల్లోకి వస్తున్నట్లు తను ఆశీర్వచాలంటూ.. పలువురిని కోరుకుంటున్నారు ఆయన... ఎంతోమందికి ఓట్లు వేసి.. గెలిపించి.. తమ ఓట్లతో గొప్ప నాయకులుగా విలువందేందుకు కృషి చేశామని.. ఒక్కసారి పానేం లలితడ భాస్కర్ రావు కు అవకాశం ఇవ్వాలంటూ... ప్రజల్లో చర్చ జరుగుతోంది... ఎస్సీ సామాజిక వర్గంలో మహిళకు కేటాయించిన.. తన భార్యను పోటీలో ఉంచేందుకు తను సిద్ధంగా ఉన్నట్లు .. ఆయన సన్నిహిత వర్గాల ద్వారా సమాచారం... సామాజిక స్పృహ కలిగిన.. నాయకుని గెలిపించాలని... ఆసక్తి చూపే.. ఆశావాహులకే.. కాంగ్రెస్ పెద్దలు మద్దతు ప్రకటించాలని విషయంపై వారు కూడా ఓ నిర్ణయానికి వచ్చినట్లు సమాచారం.. కాంగ్రెస్ పెద్దలు ఆశీర్వదిస్తే...

ప్రజల అభిమానం ఆశీర్వాదంతో ప్రజా సేవ చేసుకునే భాగ్యం తనకు ఇవ్వాలని.. పానేంలలితా భాస్కరరావు కోరుతున్నారు.

## బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న మతోన్మాద ఫాసిస్టు పద్మవ్యూహాన్ని బద్దలు కొట్టండి..

- ప్రగతిశీల సమాజ నిర్మాణానికి పోరాడండి...
- సిపిఐ (ఎం.ఎల్) మాస్ లైన్ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు, ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య..
- ఖమ్మం జిల్లా కేంద్రంలో ఘనంగా ప్రారంభమైన పి.డి.ఎస్.యు. తెలంగాణ రాష్ట్ర 23వ మహాసభ..
- జెడ్పీ సెంటర్ నుండి భక్త రామాదాస్ కళాక్షేత్రం వరకు భారీ విద్యార్థి ర్యాలీ, బహిరంగ సభ..







ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జనవరి 23 (అక్షరం న్యూస్)

దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం, ఆర్.ఎస్.ఎస్. సంఘ్ పరివార్ శక్తులు కలిసి దేశానికి బిగిస్తున్న కుల మతోన్మాద ఫాసిస్ట్ పద్మవ్యూహాన్ని బద్దలు కొట్టి దేశాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత నేటి విద్యార్థి, యువతపైనే ఉన్నదని సిపిఐ (ఎం.ఎల్) మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు అన్నారు. శుక్రవారం ఖమ్మం జిల్లా కేంద్రంలో ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి.డి.ఎస్.యు) తెలంగాణ రాష్ట్ర 23వ మహాసభలు ఘనంగా ప్రారంభమైనవి.ఈ సందర్భంగా జెడ్పీ సెంటర్ నుండి మయూరి సెంటర్ మీదుగా వేలాది మంది విద్యార్థులు బిగి పిడికిలి జెండాలు చేతబట్టి, జీనా హైతో మర్ నా సిఖో-కదం ఫర్ లడ్ నా సికో అని గర్జిస్తూ ఖమ్మం పురవీధుల్లో భారీ విద్యార్థి ర్యాలీ నిర్వహించారు. అనంతరం భక్త రామదాసు కళక్షేత్రంలో పి.డి.ఎస్.యు. తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కాంపాటీ పృథ్వి అధ్యక్షతన "విద్యార్థి బహిరంగ సభ" జరిగింది.ఈ బహిరంగ సభలో సిపిఐ (ఎం.ఎల్) మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు, ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య, మాస్ లైన్ ఖమ్మం జిల్లా కార్యదర్శి గోకినేపల్లి వెంకటేశ్వర్లు, పి.డి.ఎస్.యు. మాజీ రాష్ట్ర అధ్యక్షులు ఆవుల అశోక్ కుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనిల్ సాయిబోలా లు ముఖ్య వక్తలుగా హాజరై మాట్లాడారు.ఈ



సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం రాజ్యాంగబద్ధ సంస్థలను తన గుప్పిట్లోకి తీసుకొని ప్రజాస్వామిక వాదులను,ప్రశ్నించే గొంతులను, దేశ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. 79 సంవత్సరాల స్వాతంత్ర పాలనలో ప్రభుత్వాలు పార్లమెంట్, అసెంబ్లీలో చేసిన చట్టాలు, తీసుకువచ్చిన సంస్కరణలు పేద, మధ్యతరగతి వర్గాలకు నేటికీ ఉచితంగా నాణ్యమైన సమాన విద్య, వైద్యం అందించడంలో పూర్తిగా విఫలమైనాయని తెలిపారు.దేశంలో ప్రశ్నించే గొంతులను అర్బన్ నక్సల్స్ అనే ముద్ర వేసి, జైలు పాలు చేస్తూ, చిత్రహింసలు పెడుతూ, చివరికి ఆపరేషన్ కగార్ పేరిట అమాయక ,ఆదివాసి గిరిజనులను బూటకపు ఎన్కౌంటర్ల పేరిట హత్యలు చేస్తున్నారని తీవ్రంగా మండిపడ్డారు. దేశంలో మతం ముసుగులో స్త్రీలపై దాడులు, అత్యాచారాలు చేసిన వారిని, బ్యాంకులను కొల్లగొట్టి ప్రజల డబ్బుతో విదేశాలకు పారిపోయిన బడా బాబులకు బిజెపి ప్రభుత్వం రక్షణ కల్పించడం సిగ్గుచేటని తీవ్రంగా దుయ్యబట్టారు.దేశంలో బిజెపి ప్రభుత్వం నూతన జాతీయ విద్యా విధానం-2020 ని వివిధ రాష్ట్ర ప్రభుత్వాల అనుమతులు లేకుండానే తీసుకువచ్చి భారతీయ విద్యా రంగాన్ని పూర్తిగా కాషాయకరిస్తూ భావి భారత పౌరులను కుల,




మతోన్మాదులుగా మార్చే కుట్రలకు పాల్పడుతోందన్నారు. ప్రపంచ దేశాలు అభివృద్ధిలో శాస్త్ర సాంకేతిక రంగాల్లో దూసుకుపోతుంటే భారత విద్యార్థి ,యువత శక్తి యుక్తులను నిర్వీర్యం చేస్తూ, దేశంలో బ్రాహ్మణీయ మనువాద తిరోగమన విధానాలను పున ప్రతిష్టించే చర్యలకు ఒడిగడుతున్నారని అన్నారు. నేటి విద్యార్థి ,యువత సమాజంలో పాలకులు తీసుకు వస్తున్న దేశ వ్యతిరేక చర్యలను అడ్డుకోవాలన్నారు. విద్యార్థి అమరవీరుల పోరాట స్ఫూర్తితో ప్రగతిశీల సమాజాన్ని స్థాపించుకోవాలని , ఉద్యోగ, ఉపాధి అవకాశాలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై సంఘటితంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు. తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు బి. నరసింహారావు, ఎర్ర అఖిల్ కుమార్, నరేందర్, గణేష్, సహాయ కార్యదర్శి సాయి,సురేష్, వి.వెంకటేష్, రాకేష్, కోశాధికారి మహేందర్, జే.ఎన్.యు.ఢీల్లీ పి.డి.ఎస్.యు. విద్యార్థినేత తిరుపతి,ఖమ్మం జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్, రాష్ట్ర నాయకులు అంగడి కుమార్, మునిగేల శివ ప్రశాంత్, బి.అజయ్, వి.కావ్య,పి.అనూష, దీక్షిత, సీతారాం, నాగరాజు, సాయి, మధుసూదన్, తదితరులు పాల్గొన్నారు.

## విశ్రాంత పోలీసు అధికారులకు ఉచిత గుండె వైద్య శిబిరం....





ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జనవరి 23 (అక్షరం న్యూస్)

గుండె సంబంధిత జబ్బులను నిర్లక్ష్యం చేయరాదని, సత్వర చికిత్స చేయించుకుంటే మరణాలను జయించవచ్చని, ఇటీవల విశ్రాంత ఎస్సై జయకర్ బాబు గుండెపోటుతో మరణించిన సంఘటన ఇందుకు ఉదాహరణ అని గుండె వైద్య నిపుణులు డా. పేర్ల హర్ష తేజ అన్నారు. విశ్రాంత పోలీసు అధికారుల సంఘం ఆధ్వర్యంలో స్తంభాద్రి ఆసుపత్రిలో శుక్రవారం గుండె సంబంధిత ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. సంఘం

జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఆర్.రాధాకృష్ణమూర్తి రుద్ర వెంకటనారాయణలు మాట్లాడుతూ గుండె సంబంధిత ఉచిత ఆరోగ్య శిబిరం నిర్వహించడంవల్ల ఇప్పటివరకు ముగ్గురు విశ్రాంత పోలీసు అధికారులకు బైపాస్ సర్జరీ చేయించడం జరిగిందని వారు ఆకస్మిక మృత్యువు నుంచి బయటపడినారని అందుకు సహకరించిన డాక్టర్ పేర్ల హర్ష తేజకు కృతజ్ఞతలు తెలిపి ఆయనకు పుష్పగుచ్ఛం అందించి అభినందనలు తెలిపినారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత అదనపు ఎస్పి ఎస్ వి ప్రతాపరెడ్డి, టి.చక్రధర్ రావు, అప్పారావు బాబురావు, దామోదర్ రావు, సైదయ్య, సోలమన్ రాజు పాల్గొన్నారు.



## బండి వెంకటేశ్వర్లుకు మాజీ ఎంపీ నామ పరామర్శ..



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జనవరి 23 (అక్షరం న్యూస్)

చింతకాని మండలం తిరుమలాపురం గ్రామ వాసి, మాజీ సర్పంచ్ బండి రామారావు తండ్రి బండి వెంకటేశ్వర్లు అనారోగ్య కారణంగా ఖమ్మం నగరంలోని ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ విషయం తెలిసిన బీఆర?స్ మాజీ లోక్?సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు ఆసుపత్రికి వెళ్లి వెంకటేశ్వర్లును పరామర్శించి, వారి ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకొని వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. నామ వెంట బీఆర?స్ మంకెన రమేష్, మోరంపూడి ప్రసాదరావు, గొడ్డేటి మాధవరావు, వాకదాని కోటేశ్వరరావు, రేగళ్ల కృష్ణ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## జ్యోతి ప్రజ్వలన చేసి రామదాసు జయంతోత్సవాలను ప్రారంభిస్తున్న సర్పంచ్ శీల వెంకటలక్ష్మి, ఏఎంసీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు

- నగర సంకీర్తన చేస్తున్న భక్తులు స్థానిక ప్రజలు ..
- భక్త రామదాసు కాంస్య విగ్రహానికి అభిషేకం చేస్తున్న భక్తులు ప్రజలు ..
- రామదాసు కీర్తనలు ఆలపిస్తున్న సంగీత కళాకారులు ..
- భక్త రామదాసు జయంతోత్సవాలు ప్రారంభం జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించిన స్థానిక సర్పంచ్ ఏఎంసి చైర్మన్ ..
- అలరించిన రామదాసు కీర్తనలు ..
- నవరత్న కీర్తనల గోష్టి గానము ..



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జనవరి 23 (అక్షరం న్యూస్)

శ్రీరాముని అపర భక్తగ్రేసరడు భక్త రామదాసు జయంతోత్సవాలు శుక్రవారం తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ, జిల్లా కలెక్టర్ పాలన యంత్రాంగం, భద్రాచల శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం, స్థానిక శ్రీ భక్త రామదాస విద్వత్ కళాపీఠం సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక ధ్యాన మందిరంలో ఘనంగా ప్రారంభమయ్యాయి. తొలుత భక్త రామదాసు జయంతోత్సవాలను నేలకొండపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ శీలం వెంకటలక్ష్మి, నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు, ఈ సందర్భంగా వరంగల్ జిల్లా విద్యారణ్య ప్రభుత్వ సంగీత నృత్య కళాశాల విద్యార్థిని విద్యార్థులు, శ్రీమాన్ ఉమ్మడి లక్ష్మణాచార్యులు వారి బృందం, స్థానిక సంగీత అభిమానులు, భక్తులు, గ్రామస్తులు, హైదరాబాద్ శ్రీ రాధిక మ్యూజికల్ అండ్ డాన్స్ అకాడమీ వారిచే నిర్వహించిన నగర సంకీర్తన స్థానిక భక్తులను ప్రజలను ఆకర్షించాయి. అనంతరం శ్రీ భక్త రామదాసు కాంస్య విగ్రహానికి అభిషేకం చేశారు. ధ్యాన మందిరంలో శ్రీ సీతారామ చంద్రస్వాముల వారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా సంగీత కళాకారుల చేత నవరత్న కీర్తనల గోష్టి గానం చేశారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం శ్రీ సీతరామచంద్రస్వామి దేవస్థానం సూపరింటెండెంట్ వి అరుణ్ కుమార్, ఏఈఓ భవాని రామకృష్ణ, క్లర్కు వి సుబ్బారావు, వేద పండితులు డి నరసింహాచార్యులు, ఎస్పీ మదన్మోహన చార్యులు, స్థానిక అర్చకులు సావిత్రి రమేష్, భక్త రామదాసు సర్వీస్ సొసైటీ సభ్యులు, భక్త రామదాసు విద్వత్ కళా పీఠం చైర్మన్ సాధు రాధాకృష్ణమూర్తి, గ్రామ పెద్దలు, భక్తులు, సంగీత కళాభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించిన గోపాలరావు రాధా విజయ్ ..



ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ జనవరి 23 (అక్షరం న్యూస్)

గణేశ్వరం అంగన్వాడి సెంటర్ లో అక్షరాభ్యాస కార్యక్రమం శుక్రవారం గణేశ్వరం అంగన్వాడి కేంద్రాల పిల్లలకి అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అంగనవాడి సెంటర్ 1 బి కౌసల్య రెండో సెంటర్ నుండి రాధా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే విజయ్. ఉపాధ్యాయులు ఎల్ గోపాల్ రావు ఎన్ వెంకటేశ్వరావు అంగన్వాడీ ఆయాలు ప్రియాంక పాల్గొని ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ మీ కేంద్రాల నుండి మా పాఠశాలకు ప్రధానమంత్రి పిల్లలు వచ్చే సంవత్సరం కూడా కొంత మంది పిల్లలు రావలసిందిగా కోరారు.దానికి అంగన్వాడి సిబ్బంది కృషి ఉందని ఈ సందర్భంగా తెలియజేశారు. పై విధంగా అక్షర కార్యక్రమం నిర్వహించారు.

## నేతాజీ జయంతి వేడుక..



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జనవరి 23 (అక్షరం న్యూస్)

ఆజాద్ హింద్ ఫౌజ్ దళపతి నేతాజీ జయంతి వేడుక ఖమ్మం నగరంలోని త్రివేణి పాఠశాలలో నిర్వహించారు. ఈ వేడుకలో నేతాజీ చిత్రపటానికి పూలమాలవేసి ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ నివాళులర్పించారు.నేతాజీ సుభాష్ చంద్రబోస్ తన జీవితాన్ని దేశ స్వాతంత్రం కోసం తృణప్రాయంగా అర్పించాలని స్వతంత్ర భారత సైన్యాన్ని నిర్మించి తద్వారా దేశ స్వాతంత్రాన్ని పొందడం కోసం ప్రయత్నం చేశారని పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి అన్నారు.ఈ కార్యక్రమంలో కృష్ణవేణి త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు పాఠశాల సి ఆర్ ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న, ముస్తఫా, క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్, సందీప్ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మంత్రి తుమ్మల సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లో పలు కుటుంబాలు చేరిక..



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జనవరి 23 (అక్షరం న్యూస్)

ఖమ్మం కార్పొరేషన్: కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పాలనకు,ఖమ్మం నియోజకవర్గం లో మంత్రి తుమ్మల చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షతులై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు సమక్షంలో క్యాంపు కార్యాలయంలో 33వ డివిజన్ కార్పొరేటర్ తోట వీరభద్రం ఆధ్వర్యంలో నుండి 60 కుటుంబాలు బి.ఆర్.యస్ నుండి కాంగ్రెస్ పార్టీ లో జాయిన్ అవ్వడం జరిగింది,ఈ సందర్భంగా మంత్రి పార్టీ లోకి సాధారంగా ఆహ్వానించారు, మంత్రి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు సమన్వయం పనిచేయాలని కోరారు,రానున్న రోజుల్లో ఖమ్మం నియోజకవర్గాన్ని అభివృద్ధి లో అగ్రగామిగా నిలుపుతానని పిలుపునిచ్చారు,రాబోయే కార్పోరేషన్ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని కోరారు,ఈ కార్యక్రమంలో పాల్గొన్న నగర మేయర్ పునుకొల్లు నీరజ,నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగండ్ల దీపక్ చౌదరి,ఖమ్మం మార్కెట్ కమిటీ డైరెక్టర్ షేక్ లతీఫ్,దొంగరి చంద్రమౌళి,దాస్ మౌళి పులిపాటి సంపత్ కుమార్, నల్లబెల్లి గౌతం, అల్లం శ్రీను,శెట్టి రమేష్,వడ్డబోయిన కృష్ణ,తదితరులు పాల్గొన్నారు.



## నూతన భవనాల నిర్మాణానికి భూమి

# పూజ చేసిన ఎమ్మెల్యే రాందాస్ నాయక్..

ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జనవరి 23 /వైరా (అక్షరం న్యూస్)

వైరా లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలకు ఎమ్మెల్యే రాందాస్ నాయక్ చొరవతో సుమారు మూడు కోట్ల రూపాయల నిధులను డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మంజూరు చేయడంతో నూతన భవనాల నిర్మాణానికి ఎమ్మెల్యే రాందాస్ నాయక్ భూమి పూజ చేశారు. జూనియర్ కళాశాల లో 18 నూతన తరగతి గదుల నిర్మాణానికి ఎమ్మెల్యే రామదాసు నాయక్ భూమి పూజ చేశారు. అనంతరం కళాశాల ప్రిన్సిపల్ అధ్యక్షతన నిర్వహించిన సభలో ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ కళాశాల





అధ్యాపకులు గతంలో ఉన్న సమస్యలను తన దృష్టికి తీసుకురావడంతో ఇదే కళాశాలలో చదువుకున్న స్థానికుడైన డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కను ఒప్పించి అదనపు తరగతి నిర్మాణానికి మూడు కోట్ల రూపాయలు మంజూరు చేయించానని ఈరోజు భూమి పూజ చేయడం సంతోషంగా ఉందని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో విద్యాభివృద్ధి కోసం ప్రభుత్వం కట్టుబడిందని విద్యార్థినీ విద్యార్థులకు ఎటువంటి లోటుపాట్లు . ఈ ప్రభుత్వం కృషి చేస్తుందని ఆయన అన్నారు. ప్రజా పాలనలో విద్యాభివృద్ధి కోసం తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉందని విద్యార్థిని విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించడంలో ఈ ప్రభుత్వం కృత నిశ్చయంతో పనిచేస్తుందని గతంలో లేనివిధంగా హాస్టల్లో చదువుకుంటున్న విద్యార్థిని విద్యార్థులకు మేస్చార్జీలు కాస్మటిక్ చార్జీలు పెంచిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని ఆయన అన్నారు. అధికారులను ఆదేశించారు. అదేవిధంగా కళాశాలలో మెగా పేరెంట్స్ టీచర్స్ సమావేశం నిర్వహించడం సంతోషంగా ఉందని గతంలో ప్రాథమిక పాఠశాల స్థాయిలో మాత్రమే పేరెంట్స్ కమిటీలు ఉండేవని సమావేశాలు జరిగేయమని అందుకు భిన్నంగా ఈ ప్రభుత్వంలో జూనియర్ కళాశాల చదువుతున్న విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులతో ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించడం ఆనందంగా ఉందని దీనివల్ల విద్యార్థిని విద్యార్థులకు ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు ఒక చక్కటి మార్గం ఏర్పడుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు



ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే వారు గతంలో అనేక ఇబ్బందులు పడ్డారని తాను కూడా కటిక నేలపై పడుకుని చదువుకున్న రోజులను గుర్తు చేసుకున్నారు. అందుకు భిన్నంగా ఇప్పుడున్న ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు అనేక రకాల సౌకర్యాలు కల్పిస్తుందని కార్పొరేట్ కళాశాలల స్థాయికి ధీటుగా వైరాలో




200 కోట్ల రూపాయల ఖర్చుతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాల ప్రారంభం కాబోతుందని అది వైరాగే తలమానికంగా ఉంటుందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా గతంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుకొని జీవితంలో స్థిరపడిన పలువురు విద్యార్థిని విద్యార్థులకు ఎమ్మెల్యే రాందాస్ నాయక్ సన్మానించారు.

ఇదే కళాశాలలో చదువుకుని డాక్టర్ గా. సివిల్ ఇంజనీర్లుగా. సాఫ్ట్వేర్ రంగాలలో స్థిరపడిన పలువురు విద్యార్థిని విద్యార్థులను ఎమ్మెల్యే రాందాస్ నాయక్ అభినందించారు. ఈ కార్యక్రమంలో పిసిసి కార్యదర్శి కట్ల రంగారావు,మార్కెట్ కమిటీ చైర్మన్ బోళ్ళ గంగారావు మున్సిపల్ మాజీ చైర్మన్ సూతకాని జైపాల్. మండల పార్టీ అధ్యక్షుడు శీలం వెంకట నర్సిరెడ్డి. పట్టణ అధ్యక్షుడు ఏదునూరి సీతారాములు. విద్యా కమిటీ చైర్మన్ బుడిగి సునీత. పాలేటి నరసింహారావు . ధర్నా రాజశేఖర్ .పమ్మి అశోక్. ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ జిల్లా విద్యాశాఖ అధికారి. డి ఈ తదితర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వాహనదారులు హెల్మెట్ ధరించాలని...

# ప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలి..

- వైరా ఎమ్మెల్యే మాలోతూ రాందాస్ నాయక్
- ప్రమాదాలు జరగకుండాజాగ్రత్తలు తీసుకోవాలని కోరుతూ..
- వాహనదారులకు గులాబి పూలు అందించిన..
- ఎమ్మెల్యే .. మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ వరప్రసాద్.. ఎస్సై పుష్పాల రామారావు



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జనవరి 23 /వైరా (అక్షరం న్యూస్)

ఖమ్మం జిల్లా వైరా నియోజకవర్గ కేంద్రంలో రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా ప్రమాదాలు నివారణ పై రింగ్ రోడ్డు సెంటర్లో మానవహారం చేపట్టారు. ఎమ్మెల్యే మాలోత్



రాందాసు నాయక్ మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్ వరప్రసాద్ రోడ్డు భద్రతపై ప్రతిజ్ఞ చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ మాట్లాడుతూ వాహనదారులు హెల్మెట్ ధరించాలని ప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలని కోరారు. వాహనాలు నడిపేటప్పుడు సెల్ఫోన్ వినియోగించవద్దని కోరారు. ఈ సందర్భంగా పోలీస్ సిబ్బందికి హెల్మెట్లను అందజేశారు. వాహనదారులకు గులాబి పూలు అందించి ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. అనంతరం వైరా రింగ్ రోడ్డు సెంటర్ లో మానవహారం చేపట్టారు తల్లాడ మండల కేంద్రంలో పోలీస్ ఆధ్వర్యంలో రోడ్డు భద్రతపై ర్యాలీ మానవహారం చేపట్టారు ఈ కార్యక్రమంలో ఏసిపి వసుంధర యాదవ్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఎ. వరప్రసాద్, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్కె. స్పార్టకస్, పీసీసీ ప్రధాన కార్యదర్శి కట్ల రంగారావు, మార్కెట్ చైర్మన్ బోళ్ల గంగారావు, మాజీ మున్సిపల్ చైర్మన్ జయపాల్ శీలం వెంకట నర్సిరెడ్డి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ మూళ్ళపాటి సీతారాములు, టౌన్ అధ్యక్షులు, ఏదునూరు సీతారాములు, కొణిజర్ల మండలం అధ్యక్షులు సూరంపల్లి రామారావు, కట్ల




సంతోష్, పమ్మి అశోక్, కట్ల నాగరాజు, మిట్టపల్లి నాగి, ధర్నా రాజశేఖర్, సీఐ వెంకటప్రసాద్, లిటిల్ ఫ్లవర్ స్కూల్ కరస్పాండెంట్ పోతునేని భూమేష్, ఎస్సై పి. రామారావు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్‌కు సిట్ నోటీసులు రాజకీయ కుట్రలో భాగమే

- **ముస్తాబాద్ బీ ఆర్ ఎస్ నాయకులు**

రాజన్న సిరిసిల్ల /ముస్తా బాద్ /జనవరి -23(అక్షరం న్యూస్ )

కేటీఆర్‌కు సిట్ నోటీసులు రాజకీయ కుట్రలో భాగమే..అని ముస్తాబాద్ మండల బీ ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు సురేందర్ రావు, సెస్ డైరెక్టర్ సంధుపట్ల అంజి రెడ్డి లు అన్నారు.బీఆరస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సిట్ నోటీసులు ఇవ్వడాన్ని తీవ్రంగా ఖండించారుకేటీఆర్ సిట్ నోటీసులు కేవలం రాజకీయ కుట్ర,డైవర్షన్ పాలిటిక్స్?లో భాగమేనని, మొన్న హరీష్ రావు కు నోటీసులు, నేడు కేటీఆర్ నోటీసులని రోజుకో కొత్త డ్రామాకు తెరలేపుతున్న కాంగ్రెస్ ప్రభుత్వమని విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను గాలికొదిలేసి, తమ అక్రమాలను కుంభకోణాలను బయటపెడుతున్న ప్రతిపక్ష నాయకులపై అక్రమ కేసులు పెడుతున్నారన్నారు.

ఇలాంటి ఎన్ని కేసులు, ఎన్ని నోటీసులు పంపినా కేసీఆర్ సైనికుల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీయలేరని, రెట్టింపు ఉత్సాహంతో మీ స్కాములను బయటపెడుతూనే ఉంటామని, ఆరు గ్యారెంటీలు అమలు చేసేదాకా ప్రశ్నిస్తూనే ఉంటామని స్పష్టం



చేశారు.ఈ సమావేశం లో మాజీ మండల అధ్యక్షులు కొమ్ము బాలయ్య ముస్తాబాద్ పట్టణ పార్టీ ఎద్దండి నరసింహారెడ్డి మాజీ ఏ ఎం సి వైస్ చైర్మన్ కొమ్మెట రాజమల్లు బీ ఆర్ ఎస్ పార్టీ నాయకులు ఆంజనేయులు, మాజీ ఉప సర్పంచ్ మెంగని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# తల్లాడ తాసిల్దార్ ఎంపీడీవోను సన్మానించిన సర్పంచులు

ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జనవరి 23 /తల్లాడ (అక్షరం న్యూస్)

తల్లాడ తాసిల్దార్ ఎంపీడీవోనుఘనంగా సన్మానించిన సర్పంచులు..శుక్రవారం తల్లాడ మండల పరిధిలోని వెంగన్నపేట గ్రామ సర్పంచ్ బోడ మౌనిక బాలకృష్ణ , కొత్త





వెంకటగిరి గ్రామ సర్పంచ్ దివెల వెంకటేశ్వరరావు, రామచంద్రపురం గ్రామ సర్పంచ్ తోట రామారావు, బిల్లుపాడు గ్రామ సర్పంచ్ ఎన్నిక కృష్ణవేణి , పాత మిట్టపల్లి గ్రామ సర్పంచ్ పొట్రు స్వప్న శరత్ గ్రామాల సర్పంచ్ లు నూతనంగా ఎన్నికైన సందర్భంగా తల్లాడ తాసిల్దార్ టి. కర్ణాకర్, ఎంపీడీవో ఏనుగు సురేష్ బాబు ల ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి, శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా



అధికారులు మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన సర్పంచులకు శుభాకాంక్షలు అభినందనలు తెలియజేశారు. అదేవిధంగా:మిమ్మలను గెలిపించిన ప్రజలకు సేవ చేసి వారి మనలను పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు జక్కంపూడి కిషోర్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పొట్రు శరత్, ఆ



గ్రామాల ఉపసర్పంచులు, ముఖ్య నాయకులు కార్యకర్తలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు విస్తరణ పనులకు ప్రజలు సహకరించాలి..

- రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర రావు
- ఖమ్మం 53వ డివిజన్ లో సీసీ రోడ్డు, డ్రైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల..





ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ జనవరి 23 (అక్షరం న్యూస్)

నగరంలో రోడ్డు విస్తరణ పనులు చేపట్టేందుకు ప్రజలు సహకరించాలని రాష్ట్ర వ్యవసాయ, చేనేత, జౌళి, సహకార, మార్కెటింగ్ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కోరారు. మంత్రి వర్యులు, శుక్రవారం ఖమ్మం 53వ డివిజన్ లో 3 కోట్ల 98 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు, సీసీ డ్రైన్ నిర్మాణ పనులకు అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డితో కలిసి శంకుస్థాపన చేశారు. దివ్యాంగుల సహకార సంస్థ ఆధ్వర్యంలో ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో 33 మంది దివ్యాంగులకు మూడు చక్రాల వాహనాలను మంత్రి చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా లిమంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూలి రాబోయే తరాలకు ఉపయోగపడే విధంగా నగరంలో రహదారుల విస్తరణ పనులు ప్రజలు ఒప్పుకుంటే చేపడతామని అన్నారు. ప్రస్తుతం చేస్తున్న అభివృద్ధి పనులు పది కాలాల పాటు ప్రజలకు ఉపయోగపడేలా నాణ్యతతో నిర్మించాలని అన్నారు. నగరంలో ప్రజలు ప్లాస్టిక్ వాడటం తగ్గించాలని అన్నారు. మురికి కాల్వలో చెత్త వేయడం ద్వారా నీటి ప్రవాహానికి అడ్డంకిగా మారి దోమలు పెరిగి ప్రజలు రోగాల బారిన పడుతున్నారని మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. నగరం పరిశుభ్రంగా ఉంటే మన ఆరోగ్యాలు బాగుంటాయని, మన సంపద పెరుగుతుందని అన్నారు.దేశ రాజధాని ఢిల్లీలో నేడు గాలి సరిగాలేక ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని, ఆ పరిస్థితి మనకు రావద్దని మంత్రి తెలిపారు. ఖమ్మం జిల్లాకు అవసరమైన విద్య, వైద్యం, జాతీయ రహదారులు, నీటి పారుదల ప్రాజెక్టులకు సంబంధించిన అభివృద్ధి పనులను తమ ప్రభుత్వం పూర్తి చేస్తుందని మంత్రి అన్నారు. నగరంలోని డివిజన్ లలో ప్రజలకు అవసరమైన మౌళిక సదుపాయాల కల్పన పనులు నిర్మించడంతో పాటు వాటిని సరిగ్గా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. దివ్యాంగుల సంక్షేమం కోసం అవసరమైన కార్యక్రమాలను జిల్లాలో కట్టుదిట్టంగా అమలు చేయాలని మంత్రి సంబంధిత అధికారులను ఆదేశించారు.ఖమ్మం మేయర్ పూనుకొల్లు నీరజ మాట్లాడుత 2 కోట్ల 43 లక్షలతో నిర్మించిన అర్బన్ హెల్త్ సెంటర్ ను నేడు ఉదయం మంత్రివర్యులు ప్రారంభించారని, దీని వల్ల 7 డివిజన్ల వరకు ప్రజలకు వైద్య సేవలు అందుతాయని అన్నారు. మనం చేస్తున్న అభివృద్ధి పనులకు విస్తృత ప్రచారం కల్పించాలని అన్నారు. రోడ్డు విస్తరణ, లింక్ రోడ్ల నిర్మాణ పనులపై మంత్రివర్యులు ప్రత్యేక దృష్టి సారించారని అన్నారు. గాంధీ చౌక్ వద్ద మరో హెల్త్ సెంటర్ నిర్మాణం పూర్తి చేశామని, దీనిని త్వరలో ప్రారంభించేలా చర్యలు



తీసుకుంటామని అన్నారు. క్లీన్ అండ్ గ్రీన్ గా ఖమ్మం నగరం అభివృద్ధి చేసేలా చర్యలు చేపట్టామని అన్నారు. 155 కోట్లతో మార్కెట్ యార్డు అభివృద్ధి చేస్తున్నామని, నగరంలో తీగల వంతెన, ఖమ్మం ఖిల్లాకు రోప్ వే నిర్మాణం వంటి పనులు చేపట్టినట్లు తెలిపారు.అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూలి శరవేగంగా అభివృద్ధి చెందుతున్న ఖమ్మం నగరానికి అవసరమైన అభివృద్ధి పనులను ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ మంత్రివర్యులు మంజూరు చేస్తున్నారని అన్నారు. ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ నుంచి అధికారులు విశేష కృషితో అభివృద్ధి పనులను ప్రణాళికా ప్రకారంగా పూర్తి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డిడబ్ల్యుఓ విజేత, ఆర్డీఓ నరసింహా రావు, మునిసిపల్ ఇఇ కృష్ణలాల్, కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వసంత పంచమి వేడుకలు



జగిత్యాల /మెట్పల్లి/జనవరి 23/అక్షరం న్యూస్:

వసంత పంచమిని పురస్కరించుకొని మెట్?పల్లి పట్టణంలో శుక్రవారం ఆవోపా ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని చైతన్య నగర్?లో గల సరస్వతి మాత విగ్రహానికి ఆవోపా మెట్?పల్లి పట్టణ అధ్యక్షుడు బండారి సదాశివకుమార్ పూలమాల వేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో ఆవోపా జిల్లా అధ్యక్షుడు మైలారపు లింబాద్రి, పట్టణ అధ్యక్షుడు మైలారపు రాంబాబు పాల్గొని సరస్వతి మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వసంత పంచమి ప్రాముఖ్యతను ఈ సందర్భంగా వారు వివరించారు.

ఈ వేడుకల్లో ఆవోపా కార్యదర్శి పాంపట్టి అనిల్, ఎల్మీ రవి, దొంతుల లక్ష్మీనారాయణ, కోట కిరణ్ కుమార్, చాడ సురేష్, చకినం కేదార్నాథ్, చింత లవ కుమార్, చిట్టిమల్ల శ్రీనివాస్, సాయిరాం, చిలమంతుల శివ, పాంపట్టి అరుణ్, మహాజన్ రాము, గుండ శివ తదితరులు పాల్గొన్నారు.

## బ్రహ్మోత్సవాల కరపత్రాల ఆవిష్కరణ.



జగిత్యాల /కోరుట్ల/ జనవరి 23/అక్షరం న్యూస్:

శ్రీ వెంకటేశ్వర బ్రహ్మోత్సవాల కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను శుక్రవారం కోరుట్ల పట్టణంలో బీజేపీ రాష్ట్ర నాయకులు డాక్టర్ రఘు ఆవిష్కరించారు. కోరుట్ల నియోజకవర్గంలోని మల్లాపూర్ మండలం వెంకట్రావుపేట గ్రామంలో ఈ నెల 30న జరగనున్న శ్రీ లక్ష్మీ నృసింహస్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఈ కరపత్రాలను విడుదల చేశారు.ఈ నెల 30 నుంచి వచ్చే నెల 1వ తేదీ వరకు ఆలయంలో బ్రహ్మోత్సవాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ పవిత్ర కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో వెంకట్రావుపేట గ్రామ అభివృద్ధి కమిటీ, ఆలయ కమిటీ సభ్యులు బైన ప్రశాంత్, పెనుకుల అశోక్, నాయకులు రుద్ర శ్రీనివాస్, చెట్లపల్లి సుఖేందర్ గౌడ్, ఏలేటి నరేందర్ రెడ్డి, పెండెం గణేష్, ధనుంజయ్, మాడలేని నరేష్?తో పాటు పార్టీ ముఖ్య నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తక్షణమే న్యాయవాదుల రక్షణ చట్టం తేవాలి

- న్యాయవాదిపై జరిగిన దాడిని ఖండించాలి.
- ఐ.ఎల్.పీ.ఏ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ యెర్రా కామేష్.




భద్రాద్రి కొత్తగూడెం/ కొత్తగూడెం / జనవరి 23 / అక్షరం లీగల్ న్యూస్ –: సిద్దిపేటలో గురువారం న్యాయవాది అశోక్ పై జరిగిన దాడిని ఖండిస్తున్నట్లు, తక్షణమే న్యాయవాదుల రక్షణ చట్టం అమలు చేయాలని ఇండియన్ లీగల్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ యెర్రా కామేష్ డిమాండ్ చేశారు. శుక్రవారం జిల్లా కోర్టు లైబ్రరీ హాల్ నందు జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ న్యాయవాదుల రక్షణచట్టం లేకపోవడం మూలంగా న్యాయవాదులపై నిరంతరం దాడులు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తంచేశారు. ఇంకా ఎంతమంది న్యాయవాదులపై దాడులు జరిగిన తర్వాత న్యాయవాదుల రక్షణ చట్టాన్ని చేస్తారని ప్రశ్నించారు??.రాష్ట్ర వ్యాప్తంగా బార్ కౌన్సిల్ ఎన్నికల ప్రచారం జరుగుతున్న కీలక సమయంలో న్యాయవాదిపై కోర్టులో దాడి జరగడం హేయమన్నారు. న్యాయవాదిపై జరిగిన దాడి ప్రజాస్వామ్యంపై జరిగిన దాడిగా అభివర్ణించారు. న్యాయవాదుల రక్షణ విషయంలో తెలంగాణ బార్ ఫెడరేషన్ వారు రేపటి నుండి చేపట్టనున్న నిరహార దీక్షలకు మద్దతు ఇస్తున్నామని, ఈదీక్షలు న్యాయవాదుల రక్షణ చట్టం అమలు అయ్యేవరకు కొనసాగించాలన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే స్పందించి న్యాయవాదుల రక్షణ చట్టం అమలు చేయాలని డిమాండ్ చేశారు.

ఈకార్యక్రమంలో న్యాయవాదులు అంబటి రమేష్, ఎర్రపాటి కృష్ణ, ఎన్.నరసింహ చారి, వద్దకొండ హరిప్రసాద్, గంగిరెడ్డి కరుణాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జెండా అరుగు వద్ద స్టీల్ రైలింగ్ ఏర్పాటుకు కృషిచేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు పణితీ సైదులు

- పీర్ల సావిడి వద్ద ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్న పణితి సైదులు, ముఖ్యులు ...



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జనవరి 23/ వైరా (అక్షరం న్యూస్)

వైరా మున్సిపాలిటీ పరిధిలోని ఏడవ వార్డులోని పీర్ల సావిడి వద్ద ముస్లిం పెద్దలు నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో కాంగ్రెస్ పార్టీ పట్టణ నాయకులు పణితీ సైదులు తోపాటు.. తెలుగు దేశం పార్టీ జిల్లా నాయకులు చెరుకూరి చలపతిరావు

వార్డుకు చెందిన పలువురు నాయకులు

పోటు మధు, పైడిపల్లి నాగేశ్వరరావు, సరిపూడి కోటేశ్వరరావు, ధారా వెంకన్న,చెరుకూరి శ్రీను, పనితి వెంకటేశ్వర్లు,పనితి నాగార్జున, దారా అభిషేక్, జ్యోతి బస్,పనితి బాబు శంకర్, మరియు ముస్లిం పెద్దలు షేక్ మౌలాలి, మస్తాన్, హిమాం, మదార్, యాకూబలి, పలువురు ముస్లిం పెద్దలు పాల్గొన్నారు.పేర్ల సావిడి జెండాల అరుగు వద్ద..చుట్టూ స్టీల్ రైలింగ్ ను పనితీ సైదులు తన సొంత ఖర్చులతో నిర్మాణం చేయించారు.. స్టీల్ రైలింగ్ ను శు క్రవారం ముస్లిం పెద్దల ఆధ్వర్యంలో.. పనితి సైదులు తో పాటు వార్డుకు చెందిన ముఖ్యులు ప్రారంభించారు..

## ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా వసంత పంచమి వేడుకలు


- పాల్గొన్న గ్రామ పెద్దలు, ప్రజా ప్రతినిధుల.




జగిత్యాల/మెట్ పల్లి/జనవరి 23/ అక్షరం న్యూస్:

ఇబ్రహీంపట్నం మండలంలోని వర్షకొండ గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో వసంత పంచమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా చిన్నారులకు అక్షరాభ్యాస కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా గ్రామ ఉపసర్పంచ్ జయ సామిల్, వార్డు మెంబర్లు రాకేష్, చంద్రయ్య, వీడీసీ సభ్యులు బాయిలింగి రెడ్డి, ప్రధానోపాధ్యాయులు అచ్చ విజయభాస్కర్, ఉపాధ్యాయులు రజిత పిల్లలకు అక్షరాభ్యాసం చేయించారు. విద్యకు సంబంధించిన ప్రాధాన్యతను వివరించి, చిన్ననాటి నుంచే విద్యాభ్యాసం పట్ల ఆసక్తి పెంపొందించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించారు. వసంత పంచమి సందర్భంగా పాఠశాలలో ఉత్సాహభరిత వాతావరణం నెలకొంది.

## మార్చికి మారిన స్వయంభు మూవీ




కార్తీకేయ2తో పాన్ ఇండియా హీరోగా మారిపోయాడు నిఖిల్. కానీ ఆ తర్వాత వేసిన రాంగ్ స్టంప్స్ వల్ల ఇమేజ్ డ్యామేజ్ చేశాయి. 18 పేజెస్ పాజిటివ్ టాక్ తెచ్చుకున్నా పైసల్ రాలేదు. ఇక స్పై, అప్పుడో ఎప్పుడో ఇప్పుడో భారీ డిజాస్టర్స్‌గా నిలవడంతో స్లో అండ్ స్టడీగా మూవీస్ చేస్తున్నాడు. నెక్ట్స్ పీరియాడిక్ వార్ డ్రామా స్వయంభుతో గట్టిగా కొట్టాలని ప్రయత్నిస్తున్నాడు. ఈ సినిమా కోసం గెటప్స్ ఛేంజ్ చేయడమే కాదు దాదాపు రెండేళ్లు ఈ సినిమాకే కమిటయాడు. స్వయంభు 170 రోజుల భారీ షెడ్యూల్ షూట్ కంప్లీట్ చేసుకుని ఈ మధ్యే గుమ్మడికాయ కొట్టేసింది టీం. ఈఏడాది ఫిబ్రవరి13న థియేటర్లలోకి తీసుకురాబోతున్నట్లు ఎనౌన్స్ చేశారు. సంయుక్త మీనన్, నభా నటేష్ హీరోయిన్స్. అయితే ఈ సినిమా రిలీజ్ కావడానికి సమయం దగ్గర పడుతున్నా టీం ప్రమోషన్స్ స్టార్ట్ చేయలేదు. జస్ట్ షూట్ కంప్లీటైన వీడియో తప్ప మరో అప్డేట్ లేదు. సంక్రాంతికి పోస్టర్స్ వేసినప్పటికీ.. రిలీజ్ డేట్ మాయం అయ్యింది. స్వయంభును అత్యంత భారీ బ్జడెట్ చిత్రంగా నిర్మిస్తున్నారు ప్రొడ్యూసర్. ఫిబ్రవరిలో స్వయంభు పోస్ట్ పోన్ అవడం పక్క. అయితే నెక్ట్స్ ఏ డేట్ కు వస్తాడనే దానిపై రాకరకలా ఊహాగానాలు వినిపిస్తున్నాయి. అందుతున్న సమాచారం ప్రకారం మార్చి 23 లేదా ఏప్రిల్ 30న రిలీజ్ చేసే ఛాన్సు ఉందని సమాచారం. అటు నిఖిల్ కూడా ఈ సినిమాపై ఎంతో నమ్మకంపెట్టుకున్నాడు. స్వయంభు కోసం చాలా కష్టపడి గుర్రపు స్వారీలు, కత్తి యుద్దలు వంటివి నేర్చుకున్నాడు. మరి నిఖిల్ కు స్వయంభు మరొక పాన్ ఇండియా హిట్ ఇస్తుందో లేదో చూడాలి.

## 37 ఏళ్ల తరవాత రజనీ హిందీ మూవీ విడుదల

### ఎఐ సాయంతో కొత్త హంగులతో విడుదలకు సిద్ధం

సాధారణంగా ఒక సినిమా ఆలస్యం అయితే కొన్ని నెలలు లేదా గరిష్ఠంగా రెండు మూడు సంవత్సరాల వరకే ఉంటుంది. కానీ తాజాగా ఓ సినిమా ఏకంగా 37 ఏళ్ల తర్వాత విడుదలకు సిద్ధమవుతుండటం సినీ వర్గాల్లో సంచలనం సృష్టిస్తోంది. ఆ సినిమా మరేదో కాదు.. సూపర్ స్టార్ రజనీకాంత్, బాలీవుడ్ దిగ్గజ నటుడు శత్రుఘ్న సిన్హా హీరోలుగా నటించిన హిందీ చిత్రం 'హమ్ మే షాహెన్ షా కౌన్'. 1989లో తెరకెక్కిన ఈ చిత్రంలో హేమా మాలిని కీలక పాత్రలో నటించారు. అప్పట్లో ఈ సినిమా షూటింగ్ పూర్తయిందని, త్వరలోనే విడుదల చేస్తామని నిర్మాతలు అధికారికంగా ప్రకటించడంతో భారీ అంచనాలు ఏర్పడ్డాయి. ఇద్దరు పెద్ద స్టార్స్ కలిసి నటించిన సినిమా కావడంతో, తమిళంలో డబ్బింగ్ చేసి విడుదల చేయాలన్న ఆలోచన కూడా మేకర్స్‌లో ఉన్నట్లు సమాచారం. అయితే నిర్మాణానంతర పనులు చివరి దశలో ఉన్న సమయంలో అనూహ్యంగా ఈ ప్రాజెక్ట్ నిలిచిపోయింది. కారణాలు మాత్రం అధికారికంగా వెల్లడించలేదు. ఆ తర్వాత ఈ సినిమాను మళ్లీ విడుదల చేసే ప్రయత్నాలు పలు సార్లు జరిగినా, అవన్నీ విఫలమయ్యాయి. కాలక్రమేణా దర్శకుడు, నిర్మాతలు మృతి చెందడం, ఆర్థిక సమస్యలు, లీగల్ ఇష్యూలు వంటి కారణాలతో ఈ సినిమా ÷ళ్లకే పరిమితమైంది. దాంతో ఈ సినిమా ఎప్పటికైనా విడుదల అవుతుందన్న ఆశలు పూర్తిగా ఆరిపోయాయి. కాలం గడిచేకొద్దీ ఈ సినిమా గురించి పని చేసిన చాలామంది ఈ లోకాన్ని విడిచిపెట్టారు. మరికొందరు ఉన్నప్పటికీ, అలాంటి సినిమా ఉందన్న విషయాన్నే మరిచిపోయే పరిస్థితి ఏర్పడింది. ఇలాంటి తరుణంలో అనూహ్యంగా ఈ సినిమా విడుదలపై వార్తలు రావడం ఇప్పుడు బాలీవుడ్‌తో పాటు దక్షిణాది సినీ పరిశ్రమలోనూ చర్చనీయాంశంగా మారింది. తాజా సమాచారం ప్రకారం, ఈ సినిమాను ఆధునిక సాం కేతిక పరిజ్ఞానం సహాయంతో ప్రేక్షకుల ముందుకు తీసుకురావడానికి నిర్మాతలు సన్నాహాలు చేస్తున్నారు. రీల్ ఫార్మాట్‌లో ఉన్న సినిమాను ఇప్పటికే డిజిటల్ ఫార్మాట్‌గా మార్చారని తెలుస్తోంది. అంతేకాదు, సౌండ్ క్వాలిటీ, విజువల్స్ మెరుగుపరచడంతో పాటు, హీరోల పాత్రలను మరింత ఆకర్షణీయంగా చూపించేందుకు ఏఐ టెక్నాలజీని వినియోగిస్తున్నట్లు సమాచారం. ఈ ప్రాజెక్ట్‌ను ముందుకు తీసుకువచ్చే బాధ్యతను గతంలో అసోసియేట్ ప్రొడ్యూసర్లుగా పనిచేసిన షబానా, అస్లాం మిర్జా తీసుకున్నట్లు తెలుస్తోంది. అప్పటితో పోల్చితే ఇప్పుడు ఎక్కువ బ్జడెట్ కేటాయించి సినిమాను విడుదల చేయాలనే ఆలోచనలో ఉన్నారట. మరోవైపు రజనీకాంత్, శత్రుఘ్న సిన్హా, హేమా మాలిని నుంచి అవసరమైన అనుమతులు, అలాగే మ్యూజిక్ కాపీరైట్‌కు సంబంధించిన అంశాలపై కూడా లీగల్ చర్చలు జరుగుతున్నట్లు బాలీవుడ్ వర్గాలు చెబుతున్నాయి. 37 ఏళ్ల క్రితం షూటింగ్ పూర్తయిన ఈ సినిమా చివరకు 2026 ఏప్రిల్‌లో విడుదల అవుతుందని నిర్మాతలు ధీమాగా చెబుతున్నారు.

# పోటాపోటీగా మళయాళం హీరోల దూకుడు




- పాదయాత్ర మూవీని ప్రారంభించిన ముమ్ముట్టి
- ఎల్ 366 వర్కింగ్ టైటిల్ మూవీలో మోహన్ లాల్

మలయాళ హీరోలు మమ్ముట్టి, మోహన్‌లాల్ వయసుకు తగ్గ పాత్రల్లో వైవిధ్యం ప్రదర్శిస్తూ.. అవకాశాల విషయంలో తగ్గేదే లే అనిపిస్తున్నారు. గత డిసెంబరు ఆఖరిలో వేర్వేరు సినిమాలతో ప్రేక్షకుల ముందుకొచ్చిన వీరు.. అప్పుడే కొత్త సినిమాలు షురూ చేశారు. ఈ అగ్ర నటుల చిత్రాల షూటింగ్స్ శుక్రవారం ప్రారంభమవడం, పైగా అవి క్రేజీ కాంబినేషన్లతో రూపొందుతుండటం విశేషం.మమ్ముట్టి ప్రధాన పాత్రలో 'పాదయాత్ర' సినిమా పూజా కార్యక్రమాలతో లాంఛనంగా మొదలైంది. సీనియర్ డైరెక్టర్ అదూర్ గోపాలకృష్ణన్ ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. ఇదే కాంబినేషన్‌లో గతంలో వచ్చిన 'అనంతరం', 'మథిలుకళ్', 'విధేయన్' సినిమాలు మలయాళ ప్రేక్షకులను ఆకట్టుకోవడమే కాదు అవార్డులు అందుకున్నాయి. బెస్ట్ డైరెక్టర్, బెస్ట్ యాక్టర్, బెస్ట్ ఆడియోగ్రఫీ, బెస్ట్ రీజనల్ ఫిల్మ్ (మలయాళం) విభాగంలో 'మథిలుకళ్'కు జాతీయ పురస్కారాలు దక్కాయి. బెస్ట్ ఫీచర్ ఫిల్మ్ ఇన్ మలయాళం, బెస్ట్ యాక్టర్ కేటగిరీల్లో 'విధేయన్'ను నేషనల్ అవార్డులు వరించాయి. మూడు దశాబ్దాల తర్వాత మళ్లీ ఈ కాంబో రిపీట్ కావడంతో ఆసక్తి నెలకొంది. ఇప్పటికే తెలుగులో 'యాత్ర', 'యాత్ర 2'లో మమ్ముట్టి నటించిన సంగతి తెలిసిందే. మరి, పాదయాత్రకు వాటితో సంబంధం ఉందా? కొత్త కథాంశమా?.. తెలియాలంటే కొన్ని రోజులు వేచి చూడాల్సిందే. గతేడాది..'డామినిక్ అండ్ ది లేడీస్ పర్స్', 'బజూక', 'కలాంకావల్' తో మమ్ముట్టి ప్రేక్షకులను పలకరించారు. డిసెంబరు 5న థియేటర్లలో విడుదలైన 'కలాంకావల్' ప్రస్తుతం ఓటీటీ 'సోనీలివ్' వేదికగా ఆడియన్స్‌ను థ్రిల్ చేస్తోంది. మోహన్‌లాల్–తరుణ్‌మూర్తి కాంబినేషన్‌లో గతేడాది వచ్చిన 'తుడరుమ్' బి÷–గగెస్ట్ హిట్‌గా నిలిచిన సంగతి తెలిసిందే. అత్యధిక వసూలు చేసిన మూడో మలయాళ సినిమాగా రికార్డు నెలకొల్పింది. ఇదే కాంబినేషన్‌లో రూపొందుతున్న లేటెస్ట్ మూవీ వర్కింగ్ టైటిల్: ఎల్366 షూటింగ్‌లో మోహన్‌లాల్ పాల్గొన్నారు. సంబంధిత ఫొటోలను




మోహన్‌లాల్ షేర్ చేశారు (ఒ366). 2025లో 'తుడరుమ్'తోపాటు 'ఎల్2: ఎంపురాన్', 'కన్నప్ప' (అతిథి పాత్ర), 'హృదయపూర్వం', 'వృషభ'లో కనిపించిన మోహన్‌లాల్.. 'దృశ్యం 3', 'పేట్రియాట్'లో నటిస్తున్నారు.



# ఓ క్రైమ్ థ్రిల్లర్ మూవీ చీకటిలో..




థియేటర్‌లో వరుస సినిమాలు అలరిస్తున్నా.. కొన్ని చిత్రాలు ఇప్పటికీ నేరుగా ఓటీటీ వేదికల్లో విడుదలవుతూ ఆసక్తిని పెంచుతున్నాయి. శోభిత ధూళిపాళ్ల కీలక పాత్రలో రూపొందిన తాజా చిత్రం 'చీకటిలో..'. అమెజాన్ ప్రైమ్ వీడియో వేదికగా నేరుగా విడుదలైంది. నెల్లూరు సంధ్య (శోభిత ధూళిపాళ్ల) ఓ వార్తా ఛానల్‌లో యాంకర్. క్రైమ్ కథనాలను ప్రేక్షకులకు ప్రజెంట్ చేస్తూ ఉంటుంది. టీఆర్పీల కోసం కాకుండా వాస్తవాలను వెల్లడించాలన్నది ఆమె అభిమతం. అందుకు విరుద్ధంగా ఛానల్ వ్యవహరిస్తుండటంతో స్నేహితురాలు బాబీతో(అదితి) కలిసి సొంతంగా పాడ్‌కాస్ట్ ఛానల్ పెట్టాలని నిర్ణయించుకుంటుంది. అదే సమయంలో అమర్‌తో (విశ్వదేవ్ రాచకొండ) ప్రేమలో ఉంటుంది. ఇరు కుటుంబాలు పెళ్లి అంగీకరించిన ఆనందంలో ఉండగా.. బాబీ, అతని బాయ్ ఫ్రెండ్ దారుణంగా హత్యకు గురవుతారు. బాబీని అత్యాచారం చేసి చంపేస్తారు.

ఆ హత్య చేసింది వాచ్‌మెన్ అని సంధ్య గుర్తించడంతో కేసు క్లోజ్ అయిపోతుంది. అప్పుడే సంధ్యకు గుర్తు తెలియని వ్యక్తి నుంచి ఫోన్ వస్తుంది. తనని పట్టుకోలేక, ఓ అమాయకుడిని బలి పశువును చేశారంటూ అసలు హంతకుడు సంధ్యకు చెబుతాడు. దీంతో పోలీస్ ఆఫీసర్ రాజీవ్ (చైతన్య)తో కలిసి సంధ్య ఇన్వెస్టిగేషన్ మొదలు పెడుతుంది. అలా మొదలైన ఆమె ఇన్వెస్టిగేషన్ ప్రయాణం ఎన్ని మలుపులు తీసుకుంది? పాతికేళ్ల కిందట గోదావరి జిల్లాల్లో జరిగిన హత్యలతో ఈ హత్యకు ఉన్న సంబంధం ఏంటి? వీటి వెనుక ఎవరు ఉన్నారన్నది అసలు కథ. క్రైమ్ మిస్టరీ థ్రిల్లర్లు తెలుగు ప్రేక్షకులకు కొత్తేమీ కాదు. వాటిని ఎంత ఆసక్తికరంగా, ఉత్కంఠతో చూపించామన్న దానిపైనే సినిమా విజయం ఆధారపడి ఉంటుంది. 'చీకటిలో' మూవీ కోసం దర్శకుడు శరణ్ కొప్పిశెట్టి ఎంచుకున్న కథా వస్తువుకు పాడ్ కాస్ట్ అనే పాయింట్ జోడించి చెప్పడం కొత్తగా ఉంది. అలాగే చివరి వరకూ హంతకుడు ఎవరో తెలియకుండా సన్నివేశాలను రాసుకున్న తీరూ అలరిస్తుంది. అయితే, కథలో ఉన్న కీలక పాయింట్‌ను బలంగా ప్రజెంట్ చేయలేకపోయారు. పాతికేళ్ల కిందటి హత్యాచార ఘటనతో కథను మొదలు పెట్టిన దర్శకుడు.. ఓ క్రైమ్ థ్రిల్లర్‌ను ప్రేక్షకుడు చూడబోతున్నాడనే హింట్ ఇచ్చేశాడు. టీవీ యాంకర్ నెల్లూరు సంధ్య నేపథ్యం, కుటుంబం, అమర్‌తో ప్రేమ ఇలా ఆమె ప్రపంచాన్ని పరిచయం చేస్తూ కాస్త నెమ్మదిగా కథలోకి తీసుకెళ్లే ప్రయత్నం చేశాడు. ఎప్పుడైతే సంధ్య స్నేహితురాలు బాబీ హత్య జరుగుతుందో.. అప్పుడే అసలు కథ మొదలవుతుంది. ఈ క్రమంలో పోలీస్ ఆఫీసర్ రాజీవ్‌తో కలిసి సంధ్య సాగించే ఇన్వెస్టిగేషన్ నెమ్మదిగా సాగుతుంది. ఇదే తరహాలో మరో జంట హత్యకు గురవడంతో కథ, కథనాలు ఆసక్తికరంగా మారతాయి. స్పెషల్ ఆఫీసర్ ఆనందిని (ఇషా చావ్లా) రంగ ప్రవేశంతో కథలో వేగం పెరుగుతుందని అనుకుంటే.. కొత్తదనమేమీ ఉండదు. సంధ్య ఇన్వెస్టిగేషన్ చేస్తుంటే, ఉన్నతాధికారులు సైతం ఆమెను ఫాలో అవ్వడం ఏమంత ఆసక్తికరంగా అనిపించదు. పైగా పోలీసులు పెట్టిన హెల్ప్‌లైన్ నంబర్‌కు ఫోన్ చేసి 'మరో హత్య చేసే లోపు నన్ను పట్టుకోండి' అంటూ హంతకుడే సవాల్ విసరడం కాస్త హాస్యాస్పదంగా ఉంటుంది. ఆ హత్యల వెనుక కారణం అంత బలమైనదిగా అనిపించదు. నెల్లూరు సంధ్య పాత్రలో శోభిత ధూళిపాళ్ల న్యాయం చేశారు. చైతన్య, ఇషా చావ్లా, సురేశ్, రవీంద్ర విజయ్, శ్రీనివాస్ వడ్లమాని తమ పాత్రల్లో ఒదిగిపోయారు. సాంకేతికంగా సినిమా బాగుంది. నిడివి కూడా తక్కువే. కథనం నెమ్మదిగా సాగినా.. కథను చివరి వరకూ ఆసక్తికరంగా చూపించడంలో శరణ్ కొప్పిశెట్టి విజయంసాధించారు.

# ప్రశాంత్ వీర్‌కు తీవ్ర గాయం!

పీఎల్ 2026 సీజన్ ప్రారంభానికి ముందే చెన్నై సూపర్ కింగ్స్‌కు బిగ్ షాక్ తగిలింది. ఐపీఎల్ 2026 మినీ వేలంలో రూ.14.20 కోట్ల భారీ ధర పెట్టి సీఎస్‌కే కొనుగోలు చేసిన అనామక ప్లేయర్ ప్రశాంత్ వీర్‌కు తీవ్ర గాయమైంది. ప్రతిష్టాత్మక రంజీ ట్రోఫీ 2025–26లో ఉత్తరప్రదేశ్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రశాంత్ వీర్.. శుక్రవారం జార్ఖండ్‌తో ప్రారంభమైన మ్యాచ్‌లో ఫీల్డింగ్ చేస్తూ గాయపడ్డాడు. బౌండరీ వెళ్లకుండా బంతిని ఆపేందుకు ప్రశాంత్ వీర్ డైవ్ చేయగా..అతని కుడి భుజానికి తీవ్ర గాయమైంది. నొప్పితో విలవిలలాడిన ప్రశాంత్ వీర్‌ను ఫిజియోలు మైదానం బయటకు తీసుకెళ్లారు. గాయం తీవ్రత ఎక్కువగా ఉండటంతో అతను కొన్నివారాల పాటు ఆటకు దూరమయ్యే అవకాశం ఉంది.



అతని భుజంలో గ్రేడ్–2 చీలిక ఉంటే మూడు వారాల పాటు విశ్రాంతి తీసుకోవాల్సి ఉంటుంది. ఐపీఎల్ 2026 సీజన్ ప్రారంభమయ్యే సమయానికి అతను కోలుకునే ఛాన్స్ ఉంది. అయితే గాయం తర్వాత అతను మునపటిలా సత్తా చాటగలుగుతాడా? లేదా? అనేది సీఎస్‌కే ఫ్యాన్స్‌కు ఆందోళనగా మారింది. ఐపీఎల్ 2026 మార్చి చివరి వారంలో ప్రారంభం కానుంది. అతి త్వరలోనే ఈ టోర్నీకి సంబంధించిన షెడ్యూల్‌ను బీసీసీఐ అధికారికంగా ప్రకటించనుంది.

ఎడమచేతి వాటం స్పిన్ బౌలింగ్, కుడిచేతి వాటం బ్యాటింగ్ చేసే ప్రశాంత్ వీర్ కోసం ఐపీఎల్ 2026 మినీ వేలంలో ఫ్రాంఛైజీలు ఎగబడ్డాయి. రాజస్థాన్ రాయల్స్, సీఎస్‌కే, సన్‌రైజర్స్ హైదరాబాద్ పోటాపోటీగా బిడ్ వేసాయి. చివరకు సీఎస్‌కే రూ.14.20 కోట్ల భారీ ధరకు దక్కించుకుంది. ప్రశాంత్ వీర్ పూర్తి పేరు ప్రశాంత్ రామేంద్ర వీర్. ఉత్తరప్రదేశ్‌లోని అమేథీలో 2005, నవంబర్ 24న జన్మించాడు. ప్రశాంత్ వీర్‌ది దిగువ మధ్యతరగతి కుటుంబం. అతని తండ్రి 'శిక్షా మిత్ర'(గ్రామీణ ప్రాంతాల్లో టీచర్)గా పని చేస్తున్నారు. తల్లి గృహిణి. ఎడమచేతి వాటం స్పిన్ బౌలింగ్, కుడిచేతి వాటం బ్యాటింగ్ చేసే ఆల్‌రౌండర్ అతను. తన ఆట తీరు టీమిండియా స్టార్ ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజాను పోలి ఉండటంతో ప్రశాంత్ వీర్‌ను జడేజా 2.నీ అని పిలుస్తారు. జడేజా స్థానాన్ని భర్తీ చేసేందుకే ప్రశాంత్ వీర్‌పై సీఎస్‌కే కోట్లు కుమ్మరించింది.యూపీ తరఫున దేశవాళీ క్రికెట్ ఆడుతున్న ప్రశాంత్ వీర్.. సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీతో పాటు యూపీ టీ20 లీగ్‌లో సత్తా చాటాడు. ఈ సీజన్ రంజీ ట్రోఫీతోనే ప్రశాంత్ వీర్ ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లోకి అరంగేట్రం చేశాడు. గతేడాది డిసెంబర్‌లో లిస్ట్–ఏ క్రికెట్‌లోకి అరంగేట్రం చేసిన ప్రశాంత్ వీర్.. 8 మ్యాచ్‌ల్లో 10 వికెట్లు తీయడంతో పాటు 133 పరుగులు చేశాడు. 2023లో టీ20 క్రికెట్ మొదలు పెట్టిన ప్రశాంత్.. 9 మ్యాచ్‌ల్లో 12 వికెట్లతో పాటు 112 పరుగులు చేశాడు. చివర్లో బ్యాటింగ్‌కు దిగి భారీ సిక్స్‌లు బాదడం ప్రశాంత్ వీర్ ప్రత్యేకత. ఈ సామర్థ్యాన్ని గ్రహించే ఈ కుర్రాడి కోసం ఫ్రాంఛైజీలు ఎగబడ్డాయి.

## శశిరేఖ ఫుల్ వీడియో సాంగ్ విడుదల




సంక్రాంతికి విడుదలై, ప్రేక్షకులకు వినోదం పంచిన చిత్రాల్లో 'మన శంకరవరప్రసాద్ గారు' ఒకటి. చిరంజీవి హీరోగా అనిల్ రావిపూడి తెరకెక్కించిన ఈ మూవీ ఇప్పటికే రూ.300 కోట్ల క్లబ్‌లో చేరింది. ఈ విజయోత్సాహంలో భాగంగా చిత్ర బృందం.. 'శశిరేఖ' ఫుల్ వీడియో సాంగ్ ను శుక్రవారం విడుదల చేసింది. అనంత శ్రీరామ్ రాసిన ఈ పాటకు భీమ్స్ సంగీతం అందించారు. మధుప్రియతో కలిసి పాట కూడా పాడారు.

## మందు డైలాగ్‌లతో రీల్స్ తగవన్న అనిల్ రావిపూడి



మన శంకర వర ప్రసాద్ గారు' సినిమాలోని మధుపానం.. ధనాధన్' డైలాగ్ ఎంతటి సంచలనం సృష్టించిందో మనందరికీ తెలిసిందే, అయితే ఈ క్రేజ్‌ను చూసి మురిసిపోవాలా లేక ఆందోళన చెందాలా అన్న సందిగ్ధంలో ఉన్నామని అనిల్ రావిపూడి తన మనసులోని మాటను బయటపెట్టారు. చిరంజీవి ఆ డైలాగ్ చెప్పిన తీరుకు అభిమానులు ఫిదా అయ్యారు, అయితే ఆ క్రేజ్‌ను కొందరు నెటిజన్లు, చిన్నారులతో కూడా అలాంటి రీల్స్ చేయించడం ఇబ్బందికరంగా మారింది. దీనిపై అనిల్ రావిపూడి స్పందిస్తూ మన శంకర్ వర ప్రసాద్ గారు (చిరంజీవి) ఎప్పుడూ క్రమశిక్షణకు మారుపేరని, ఆయన సినిమాలోని డైలాగులను తప్పుడు మార్గంలో ప్రచారం చేయవద్దని కోరారు. సినిమా డైలాగులు పేలడం, అవి సోషల్ మీడియాలో ట్రెండ్ అవ్వడం సహజం. కానీ, ఒక మద్యపానానికి సంబంధించిన డైలాగ్ చిన్న పిల్లల నోట రావడం, వారు ఆ బాటిళ్లతో రీల్స్ చేయడం అనేది కాస్త ఆలోచించాల్సిన విషయమని అనిల్ రావిపూడి అభిప్రాయపడ్డారు. ఒక డైలాగ్ హిట్ అయినప్పుడు దాన్ని ఎంజాయ్ చేయడంలో తప్పులేదు. కానీ, అది సమాజానికి, ముఖ్యంగా చిన్నారులకు తప్పుడు సంకేతాలు ఇవ్వకూడదు, 'మందు బాటిళ్లతోనే రీల్స్ చేయాలా? టీ గ్లాసులతో చేయండి, కాఫీతో చేయండి.. తప్పులేదు. కానీ ఆల్కహాల్ జోలికి వెళ్లకండి' అని ఆయన సూచించారు. పిల్లలు ఏం చేస్తున్నారు, ఏ రకమైన వీడియోలు చూసి ప్రభావితం అవుతున్నారు అనేది గమనించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. కేవలం సినిమా ప్రమోషన్ల కోసమే కాకుండా, సామాజిక బాధ్యతతో అనిల్ రావిపూడి చేసిన ఈ వ్యాఖ్యలు ఇప్పుడు అందరినీ ఆలోచింపజేస్తున్నాయి.

## బంగ్లాదేశ్ విషయంలో జై షా సంప్రదింపులు

2026 పురుషుల టీ20 ప్రపంచ కప్ కోసం బంగ్లాదేశ్ జట్టు భారత్‌లో పర్యటించకుంటే అంతర్జాతీయ క్రికెట్ మండలి చైర్మన్ జై షా కఠిన చర్యలు తీసుకునే ఆలోచనలో ఉన్నారని ఐసీసీ వర్గాలు తెలిపాయి. ఈ అంశంపై తుది నిర్ణయం తీసుకునే విషయంపై ఐసీసీ చైర్మన్ దుబాయ్ వేదికగా సంప్రదింపులు జరుపుతున్నట్లు వివరించాయి. బంగ్లాలో హిందువులపై నేరాలు పెరిగిన వేళ బీసీసీఐ సూచనతో ఇటీవల బంగ్లా పేసర్ ముస్తాఫిజుర్ రెహమాన్?ను ఐపీఎల్ 2026 జట్టు నుంచి కేకేఆర్ తొలగించింది. అప్పటినుంచి భారత్?పై బీసీబీ అక్కసు పెంచుకుంది. తమ ఆటగాళ్లకు భద్రతాపరమైన సమస్యలు ఉన్నాయనీ టీ20 ప్రపంచకప్ మ్యాచ్?లను భారత్ వెలుపల శ్రీలంకలో నిర్వహించాలని కోరగా ఐసీసీ ఆ అభ్యర్థనను తిరస్కరించింది. భారత్?లో బంగ్లా జట్టు, మ్యాచ్ వేదికలకు బీసీబీ చెప్పినట్లు ఎలాంటి ముప్పు గుర్తించలేదని ఐసీసీ పేర్కొంది. ఐసిసి విజ్ఞప్తిని తిరస్కరించిన తర్వాత స్పందించిన బీసిబీ చీఫ్ అమినుల్ ఇస్లాం భారత్?లో ఆడలేమని మరోసారి తేల్చిచెప్పారు. ఈ నేపథ్యంలో ఐసీసీ చీఫ్ జైషా నిర్ణయం ఏ నిర్ణయం తీసుకుంటారోన్న ఆసక్తి సర్వత్రా నెలకొంది.

## సునీతా విలియమ్స్‌ను కలిసిన ప్రకాశ్ రాజ్



కేరళలోని కోజికోడ్‌లో జరుగుతున్న సాహిత్య ఉత్సవం (ఒక అపురూప ఘట్టానికి వేదికైంది. భారత సంతతికి చెందిన ప్రముఖ వ్యోమగామి సునీతా విలియమ్స్‌ను దిగ్గజ నటుడు ప్రకాశ్ రాజ్ ఈ కార్యక్రమంలో ప్రత్యేకంగా కలుసుకున్నాడు. ప్రస్తుతం కేరళలో లిటరేచర్ ఫెస్టివల్ జరుగుతుండగా.. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా వచ్చింది సునీత విలియమ్స్. అయితే ఇటీవలే నాసా నుంచి పదవీ విరమణ పొంది భారత పర్యటనకు వచ్చిన సునీతా విలియమ్స్‌తో గడిపిన క్షణాలను ప్రకాశ్ రాజ్ తన సామాజిక మాధ్యమాల ద్వారా అభిమానులతో పంచుకున్నారు. ఈ జనరేషన్ అత్యంత ధైర్యవంతురాలైన మహిళను కలవడం తనకు దక్కిన గొప్ప గౌరవమని, ఈ జ్ఞాపకాలు ఎప్పటికీ నిలిచిపోతాయని ప్రకాశ్‌రాజ్ ఈ సందర్భంగా ఎక్స్ వేదికగా రాసుకొచ్చాడు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన ఫొటోలు వైరల్‌గా మారాయి.

# యూపీపై గుజరాత్ ఘన విజయం



మహిళల ప్రిమియర్ లీగ్ (డబ్ల్యూపీఎల్)లో భాగంగా యూపీ వారియర్స్‌తో జరిగిన మ్యాచ్‌లో గుజరాత్ జెయింట్స్ 45 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. 154 పరుగుల లక్ష్యంతో ఛేదనకు దిగిన యూపీ 17.3 ఓవర్లలో 108 పరుగులకు ఆలౌట్ అయింది. లిచ్‌ఫీల్డ్ (32 పరుగులు), ట్రయాన్ (30? పరుగులు) రన్స్ చేశారు. గుజరాత్ బౌలర్లలో రాజేశ్వరీ గైక్వాడ్ 3 వికెట్లు, రేణుకా సింగ్, సోఫీ డివైన్ చెరో 2 వికెట్లు పడగొట్టారు. కష్వీ గౌతమ్, ఆష్లీ గార్డ్‌నర్ చెరో వికెట్ తీశారు. దీంతో ఈ సీజన్?లో గుజరాత్ మూడో విజయం నమోదు చేసింది.154 పరుగుల ఓ మోస్తారు లక్ష్యంతోనే యూపీ వారియర్స్ ఛేదనకు దిగింది. మెగ్?లానింగ్, కిరణ్ నవ్‌గిరె, హర్లీన్, లిఛ్?ఫీల్డ్? ఉండడంతో ఈ లక్ష్యం యూపీకి కష్టమేమీ కాదని అనుకున్నారంతా. కానీ గుజరాత్ బౌలర్లు బంతితో అదరగొట్టారు. ఛేజింగ్?లో యూపీ జట్టు తడబడింది. ఆరంభంలోనే వికెట్లు కోల్పోయింది. దీంతో ఒత్తిడికి గురైంది. తొలి ఓవర్లోనే కిరణ్ నవ్‌గిరె (0) డకౌట్ అయ్యింది. తర్వాత భారీ అంచనాలున్న కెప్టెన్ మెగ్ లానింగ్ (14 పరుగులు) స్వల్ప స్కోర్?కే వెనుదిరిగింది. లానింగ్‌ను కష్వీ ఔట్ చేసింది. దీంతో 5 ఓవర్లకు యూపీ స్కోర్ 39/2. లిచ్‌ఫీల్డ్ అప్పుడప్పుడు బౌండరీలు కొట్టి సాధించాల్సిన రన్‌రేట్ మరీ పెరగకుండా చూసింది. కానీ లిచ్‌ఫీల్డ్‌ను ఆష్లీ గార్డ్‌నర్ ఎనిమిదో ఓవర్లో ఔట్ చేసి ప్రత్యర్థిని గట్టి దెబ్బ తీసింది. ఆ తర్వాత హర్లీన్ డియోల్ (3 పరుగులు), దీప్తి శర్మ (4 పరుగులు) సైతం వెనుదిరగడంతో యూపీ పీకల్లోతు కష్టాల్లో కూరుకుపోయింది. ఆ జట్టు 11 ఓవర్లకు 68–5తో ఓటమి దిశగా సాగింది. చివర్లో ట్రయాన్ కొన్ని షాట్లు ఆడినా మరోవైపు ఆమెకు సహకారం లేదు. ఇక 48 బంతుల్లో 75 పరుగులు కావాల్సిన దశలో ట్రయాన్ పోరాటం పరుగుల అంతరాన్ని మాత్రమే తగ్గించగలిగింది. అంతకుంముందు బ్యాటింగ్ చేసిన గుజరాత్ 20 ఓవర్లకు 153 పరుగులు చేసింది. అయితే గుజరాత్?కు దక్కిన ఆరంభం చూస్తే, జట్టు తక్కువ స్కోర్ చేసినట్లే! గుజరాత్ 2 ఓవర్లకు 20, 5 ఓవర్లకు 43- 2 ఆరంభంలో గుజరాత్ ఇన్నింగ్స్ సాగిన తీరిది. తొలుత దూకుడుగా ఆడిన ఆ జట్టు, తర్వాత వికెట్లు కోల్పోయింది. దీంతో ఓ మోస్తరు స్కోరుకే పరిమితమైంది. బెత్ మూనీ (38 పరుగులు) ఆకట్టుకోగా, సోఫీ డివైన్ (50 పరుగులు) హాఫ్ సెంచరీతో రాణించింది. మిగిలిన బ్యాటర్లు డానీ వ్యాట్ (14 పరుగులు), అనుష్క శర్మ (14 పరుగులు), ఆష్లీ గార్డ్‌నర్ (5 పరుగులు), భార్తి (5 పరుగులు), కనిక అహూజా (6 పరుగులు), రేణుకా సింగ్ ఠాకూర్ (1 పరుగులు) విఫలమయ్యారు. చివర్లో కాశ్వీ గౌతమ్ (11 పరుగులు, 6 బంతుల్లో) ఫర్వాలేదనిపించింది. అయితే యూపీ బౌలర్లకు ఎదుర్కొని సోఫీ క్రీజులో నిలబడడంతో గుజరాత్ స్కోర్ 150 దాటింది. యూపీ బౌలర్లలో క్రాంతి గౌడ్, సోఫీ ఎక్సల్ స్టోన్ చెరో 2, దీప్తి శర్మ, చోలో ట్రయాన్ తలో 1 వికెట్ దక్కించుకున్నారు. కాగా, హ్యాట్రిక్ పరాజయాల తర్వాత గుజరాత్‌కు ఇదే తొలి విజయం కావడం విశేషం. యూపీకి రెండు విజయాల తర్వాత ఇదే తొలి ఓటమి. ఈ విజయంతో గుజరాత్ పాయింట్ల పట్టికలో రెండో స్థానానికి (6 పాయింట్లు) దూసుకెళ్లింది.

## రంజీ ట్రోఫీలో సర్ఫరాజ్ ఖాన్ ఐదో డబుల్ సెంచరీ !



ముంబై స్టార్ బ్యాట్స్‌మన్ సర్ఫరాజ్ ఖాన్ మరోసారి భారత దేశీయ క్రికెట్‌లో అద్భుతమైన బ్యాటింగ్‌తో అదరగొట్టాడు. స్థిరమైన బ్యాటింగ్‌తో నమ్ముకున్న జట్టు విశ్వాసాన్ని నిలబెట్టాడు. 2025–26 రంజీ ట్రోఫీ ఆరో రౌండ్‌లో హైదరాబాద్‌పై జరిగిన మ్యాచ్‌లో డబుల్ సెంబచరీతో దుమ్మురేపాడు. తన ఆట తీరుతో ముంబైని పటిష్ట స్థితిలో ఉంచాడు. రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ స్టేడియంలో జరుగుతున్న ఈ మ్యాచ్‌లో ముంబై జట్టు పేలవమైన ఆరంభాన్ని పొందింది. జట్టు 82 పరుగులకే మూడు వికెట్లు కోల్పోయింది, ఒత్తిడి స్పష్టంగా ఉంది. ఆ సమయంలో, సర్ఫరాజ్ ఖాన్ బ్యాటింగ్‌కు వచ్చాడు. అతను మొదట తనను తాను సంయమనంతో ఉంచుకున్నాడు, తరువాత తన సహజ దూకుడు ఆటతో పరుగులు సాధించడం ప్రారంభించాడు.మొదటి రోజు ఆట ముగిసే సమయానికి సర్ఫరాజ్ 142 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. రెండో రోజు కూడా అతని బ్యాటింగ్ అదే ఆత్మవిశ్వాసాన్ని ప్రదర్శించింది. అతను కేవలం 206 బంతుల్లోనే తన డబుల్ సెంచరీని చేరుకున్నాడు. చివరికి అవుట్ అయ్యే ముందు, సర్ఫరాజ్ 219 బంతుల్లో 19 ఫోర్లు, 9 సిక్సర్లతో సహా 227 పరుగుల అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడాడు.సర్ఫరాజ్ ఔటైన తర్వాతే హైదరాబాద్ బౌలర్లకు కొంత ఊరట లభించింది. ఈ ఇన్నింగ్స్‌తో ముంబై జట్టు 560 పరుగులు చేసింది. హైదరాబాద్ జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించిన భారత ఫాస్ట్ బౌలర్ మహ్మద్ సిరాజ్‌కు ఈ మ్యాచ్ అంతగా మంచిది కాదు. ఈ మ్యాచ్‌లో అతను కేవలం ఒక వికెట్ మాత్రమే తీసుకున్నాడు.దీనితో, సర్ఫరాజ్ ఖాన్ ఫస్ట్-క్లాస్ క్రికెట్‌లో ఐదు డబుల్ సెంచరీలు సాధించాడు. ఈ గణాంకాలు దేశీయ క్రికెట్‌లో అతని స్టామినాను ప్రతిబింబిస్తాయి. ప్రస్తుత రంజీ సీజన్‌లో కూడా అతను అద్భుతంగా రాణించాడు. అతను ఎనిమిది ఇన్నింగ్స్‌లలో 400 కంటే ఎక్కువ పరుగులు చేశాడు, ఈ కాలంలో సగటున 55 కంటే ఎక్కువ. ఇది మాత్రమే కాదు, ఈ ఇన్నింగ్స్‌లో, సర్ఫరాజ్ ఖాన్ ఫస్ట్-క్లాస్ క్రికెట్‌లో 5,000 పరుగులు కూడా పూర్తి చేశాడు. 28 ఏళ్ల ఈ ఆటగాడు ఇప్పుడు 61 మ్యాచ్‌ల్లో 91 ఇన్నింగ్స్‌ల్లో 64 కంటే ఎక్కువ సగటుతో 5,090 పరుగులు చేశాడు. అతని పేరు మీద 17 సెంచరీలు, 16 హాఫ్ సెంచరీలు ఉన్నాయి.సర్ఫరాజ్ ఖాన్ చివరిసారిగా 2024 నవంబర్‌లో భారత జట్టు తరఫున టెస్ట్ మ్యాచ్ ఆడాడు. అప్పటి నుంచి అతను భారత జట్టులో చోటు దక్కించుకోలేదు. అయితే, విజయ్ హజారే ట్రోఫీ, సయ్యద్ ముష్తాక్ అలీ ట్రోఫీ, ఇప్పుడు రంజీ ట్రోఫీలో అతను స్థిరంగా పరుగులు సాధించడం మరోసారి సెలెక్టర్లకు బలమైన వాదనగా మారింది.

## బుమ్రా గాయంపై ఊహాగానాలు!?



భారత్, న్యూజిలాండ్ మధ్య జరుగుతున్న టీ20 సిరీస్‌లోని రెండో మ్యాచ్ రాయ్‌పూర్‌లోని షహీద్ వీర్ నారాయణ్ సింగ్ అంతర్జాతీయ స్టేడియంలో జరుగుతోంది. ఈ మ్యాచ్ కోసం భారత ప్లేయింగ్ ఎలెవన్‌లో జస్ప్రీత్ బుమ్రాను తొలగించారు. అతని స్థానంలో హర్షిత్ రాణాకు అవకాశం ఇచ్చారు. బుమ్రాను తప్పించడంతో, 2026 టీ20 ప్రపంచ కప్‌కు ముందు భారత దిగ్గజ ఫాస్ట్ బౌలర్ గాయపడ్డాడా అని అభిమానులు ఆందోళన చెందుతున్నారు. గత బుధవారం నాగ్‌పూర్‌లో జరిగిన సిరీస్‌లోని మొదటి టీ20 లో బుమ్రా భారత ప్లేయింగ్ చీఎలో భాగమవడం గమనించదగ్గ విషయం. అయితే, ఆ మ్యాచ్‌లో అతనికి వికెట్ దక్కలేదు. అతను తన పూర్తి నాలుగు ఓవర్లు కూడా బౌలింగ్ చేయలేదు. అతను మూడు ఓవర్లు మాత్రమే బౌలింగ్ చేశాడు, ఇది అతని గాయం గురించి ప్రశ్నలను లేవనెత్తింది. రాయ్‌పూర్‌లో టాస్ తర్వాత, భారత కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ బుమ్రాకు విశ్రాంతి ఇచ్చామని, ప్లేయింగ్ 11లో లేడని ప్రకటించాడు. ఐదు మ్యాచ్‌ల సిరీస్‌ను పరిగణనలోకి తీసుకుంటే, బుమ్రాకు విశ్రాంతి ఇచ్చారు. అతను టీ20 ప్రపంచ కప్‌లో భారతదేశానికి కీలక ఆటగాడిగా ఉంటాడు. హర్షిత్ రాణాతోపాటు, స్పిన్నర్ కుల్దీప్ యాదవ్ కూడా ప్లేయింగ్ ఎలెవన్ లోకి తిరిగి వచ్చాడు. మొదటి టీ20లో గాయపడి మైదానం నుంచి నిష్క్రమించిన అక్షర్ పటేల్ స్థానంలో కుల్దీప్ వచ్చాడు. ఈ సిరీస్‌లోని మొదటి మ్యాచ్‌లో టీం ఇండియా 48 పరుగుల తేడాతో ఘన విజయం సాధించడం గమనించదగ్గ విషయం. మొదట బ్యాటింగ్ చేసిన టీం ఇండియా 20 ఓవర్లలో 7 వికెట్లకు 238 పరుగులు చేసింది. ఇది టీ20ల్లో న్యూజిలాండ్‌పై భారత్ సాధించిన అత్యధిక స్కోరు. దీనికి ప్రతిస్పందనగా, కివీస్ 20 ఓవర్లలో 7 వికెట్లకు 190 పరుగులు మాత్రమే చేయగలిగింది. తద్వారా, మెన్ ఇన్ బ్లూ జట్టు తొలి టీ20ని గెలుచుకుని సిరీస్‌లో 1–0 ఆధిక్యంలో నిలిచింది.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609